

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 343 పేజీలు : 10+4 వెల : 6.50




గురువారం సిఎం రేవంత్‌తో భేటీ అయిన గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట

## రేవంత్‌తో గూగుల్ వైస్ ప్రెసిడెంట్ భేటీ

ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ

2లో






# ధరణిలో 119 లోపాలు!

## గత ప్రభుత్వం ఆదరాబాదరాగా తీసుకొచ్చింది..

### రైతుల మెడకు అన్నీ సమస్యలే

### కమిటీ తొలి సమావేశంలో విస్తృతంగా చర్చ

### గత లోపాలు పునరావృతం కానివ్వం

### సిసిఎల్‌ఎలో కమిటీ కార్యాలయం

### పరిష్కారాలపై రేవంత్ సర్కార్ ఫోకస్


గురువారం హైదరాబాద్‌లో సమావేశమైన 'ధరణి' కమిటీ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ధరణిలో సమస్యల పరిష్కారంపై రేవంత్‌రెడ్డి సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. పోర్టల్ ప్రక్షాళనపై కమిటీ సభ్యులు చర్చించారు. ధరణీలో భూముల సమస్యలు చాలా ఉన్నాయని కమిటీ గుర్తించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ఆదరాబాదరాగా తీసుకొచ్చిందనీ, దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ధరణి పోర్టల్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటి సభ్యుడు ఎం.కోదండరెడ్డి అన్నారు. గతంలో జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా చూస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవరణలు, పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం గురువారం జరిగింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన భేటీలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, దరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూధన్, సీఎంఆర్‌వో ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం కోదండరెడ్డి సచివాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ 2003లోనే భూముల డిజిటలైజేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ధరణి సమస్యలను వేగంగా పరిష్కారం కోసమే కమిటీ వేశారనీ, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సమీక్షా సమావేశం నిర్వహించి ధరణిపై మార్పులు చేర్పులు చేస్తామని గతంలోనే స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఆన్‌లైన్‌లో చాలా భూములు రికార్డులలో నమోదు కాలేదనీ, ప్రభుత్వ సహాయమూ అందలేదన్నారు. దీంతో సన్నకారు, చిన్నకారు రైతులు గుంట భూమి అమ్మడానికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, లక్షలాది మంది రైతుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడ్డారని వెల్లడించారు. ధరణి పోర్టల్‌పైనే ప్రధానంగా చర్చించామనీ దీనిపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. త్వరలో కమిటీకి పూర్తి స్థాయి సిబ్బందిని నియమించుకుంటామని వెల్లడించారు. అలాగే, హైదరాబాద్‌లోని సిసిఎల్ఏలో ధరణి కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సమస్యలపై అధ్యయనం కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించాలని కమిటీ నిర్ణయించిందని చెప్పారు. ధరణి పోర్టల్‌లో తప్పుల కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వాటన్నింటిపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు

≫2


గురువారం న్యూఢిల్లీలో జిహెచ్ఎంసికి జాతీయ క్లీన్‌సిటీ అవార్డును కమిషనర్ రొనాల్డ్‌కు అందజేస్తున్న కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి

# 'క్లీన్‌సిటీ' హైదరాబాద్

## స్వచ్ఛ్ సర్వేక్షణ్-2023లో జిహెచ్ఎంసికి జాతీయ అవార్డు

### హైదరాబాద్ నగరానికి మొత్తం ఐదు పురస్కారాలు

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** లక్ష జనాభాపైబడిన నగరాల్లో ఆల్ ఇండియా క్లీన్ సిటీ 9వ ర్యాంకు సాధించిన గ్రేటర్‌హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ్ సర్వేక్షణ్-2023కు గానూ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డు జిహెచ్ఎంసి అందుకుంది. ఢిల్లీలో భారత మండపం వేదికగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హర్దీప్‌సింగ్ పూరి చేతుల మీదుగా అవార్డును జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, శానిటేషన్‌అదనపు కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజరు సోమభరత్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజులలు అవార్డు అందుకున్నారు. కాగా స్వచ్ఛ్ సర్వేక్షణ్-2023 కింద హైదరాబాద్ నగరానికి ఐదు అవార్డులు లభించాయి. భారతదేశంలో 9వ క్లీన్ సిటీ, 5 స్టార్ రేటింగ్ పొందిన చెత్త రహిత నగరం, తెలంగాణలో స్వచ్ఛనగరం, మొదటి5 స్టార్ రేటింగ్ పొందిననగరం,వాటర్+సిటీగా మళ్లీ ధృవీకరించబడింది. జిహెచ్ఎంసి స్వచ్ఛ్ సర్వేక్షణ్ కింద 2015 నుంచి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాకింగ్ సాధించింది. జాతీయ స్థాయిలో గ్రేటర్‌కు అవార్డు దక్కడంలో విశేష కృషి చేసిన ప్రతి ఒక్కరికి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి అందరికి దన్యవాదాలు తెలిపారు.

## ఉత్తరాది రాష్ట్రాలను

# కుదిపిన భూకంపం

### తీవ్రత 6.1గా నమోదు.. అఫ్ఘాన్, పాక్, ఇరాన్, నేపాల్‌లోనూ ప్రభావం

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఉత్తరభారతంలోని ఢిల్లీ, దేశరాజధానిప్రాంతంలో స్వల్పభూప్రకంపనలు సంభవించాయి. గురువారం ఆఫ్ఘనిస్థాన్‌లో మధ్యాహ్నం 2.50గంటలకు సంభవించిన తీవ్రస్థాయి భూకంపప్రభావం భారత్‌లోను కనిపించింది. ఈ భూకంపం ఆదేశంలో రిక్టర్‌స్కేలుపై 6.1 తీవ్రతతో నమోదయినట్లు సీస్మాలజీ అధికారులు వెల్లడించారు. 220 కిలోమీటర్ల లోతున ఈ భూప్రకంపనలు సంభవించాయి. ఆఫ్ఘన్‌భూకంప ప్రభావం భారత్‌లోని ఢిల్లీ, పాకిస్థాన్‌ప్రాంతాల్లోను,జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్ ప్రాంతంలోకూడా కనిపించాయి. అయితే ఎలాంటి ప్రాణ ఆస్థినష్టాలు సంభవించలేదని తేలింది. అంతేకాకుండాపొరుగునే ఉన్న నేపాల్, ఇరాన్‌లలోనూ ఈ ప్రకంపనలు సంభవించినట్లు భూగర్భ సర్వేశాఖ అధికారులు వెల్లడించారు. భారత్‌లోని పంజాబ్, చండీఘడ్ జమ్ముకాశ్మీర్‌లతోపాటు ఢిల్లీ దేశరాజధాని ప్రాంతంలోకూడా 30 సెకన్లపాటు భూమి కంపించింది. దీనితో వణికిపోయిన ప్రజలు నివాసితులు ఇళ్లనుంచి

≫2

## టిఎస్‌పిఎస్సి చైర్మన్‌గా

# రిటైర్డ్ ఐఎఎస్ మురళి?

### యూపిఎస్సి స్థాయిలో తీర్చిదిద్దే చర్యలు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** వివాదాలకు నిలయంగా మారిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సి)ని గాడిలో పెట్టేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ప్రారంభించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపిఎస్సి) తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు జాతీయ స్థాయిలో పేరు తేవాలన్న లక్ష్యంతో ఇప్పటికే అడుగులు వేశారు. ఈ నెలాఖరులోగా బోర్డు చైర్మన్ ఇతర సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇటివల తన ఢిల్లీ పర్యటనలలో భాగంగా యూపిఎస్సి చైర్మన్ మనోజ్ సోనీ, కార్యదర్శి శశి రంజన్ కుమార్ ను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సిఎస్ శాంతికుమారితో తో కలిసి సలహాలు, సూచనలు తీసుకున్నారు. అంతేగాక రాష్ట్ర కమిషన్ అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాలని కూడా నిర్ణయించారు. పబ్లిక్ కమిషన్‌కు అంటిన ప్రశ్న పత్రాల లీకేజీ, అవినీతి

≫2


కాళేశ్వరం ప్రాజెక్టుపై తనిఖీలు జరిపిన అధికారులు

# బండెడు ఫైళ్లు

## 'కాళేశ్వరం' తనిఖీల్లో సీజ్‌చేసిన అధికారులు

### 46 అంశాలపై నిఘా

**హైదారబాద్, జనవరి 11,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు సోదాలుచేసి కీలకమైన 46 అంశాలకు సంబంధించిన సమాచారం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి గురువారం మధ్యాహ్నం వరకు జలసౌధలోని కాళేశ్వరం కార్పొరేషన్ ఆఫీసుతోపాటు కన్నెపల్లి, మేడిగడ్డ కార్యలయాల వరకు సుమారు కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలో ఉన్న 12 కార్యాలయాలో సోదాలు జరిపారు.మేడిగడ్డ బరాజ్, కన్నెపల్లి పంప్‌హౌజ్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

≫2

# రెండు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌కే!

### చిన్నారెడ్డి, అద్దంకి దయాకర్‌లకు ఎమ్మెల్యే కోటాలో చాన్స్!

### గవర్నర్ కోటాలో కోదండరామ్, జాఫర్ జావేదర్‌లకు అవకాశం?

### 6గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక కసరత్తులో ముఖ్యమంత్రి రేవంత్

### ఉప ఎన్నికల నోటిఫికేషన్ జారీతో కాంగ్రెస్‌లో కోలాహలం షురూ...




**హైదరాబాద్,జనవరి11,ప్రభాతవార్త:** శాసన మండలి ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులు భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. శాసనమండలిలో ఖాళీఅయిన రెండు ఎమ్మెల్సీలతో పాటు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల కోట, గ్రాడ్యుయేట్ కోటా,గవర్నర్ నామినేటెడ్ చేసే రెండు ఎమ్మెల్సీలు భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి పూనుకోవడంతో ఔత్సాహికుల్లో ఉత్కంఠత నెలకొంది. శాసన మండలి ఎమ్మెల్యే కోటాకు చెందిన రెండు ఎమ్మెల్సీ పదవులకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల కావడంతో కాంగ్రెస్‌లో కోల హాలం షూరువైంది. శాసనమండలి ఉప ఎన్నికలు రెండుస్థానాలకు విడివిడిగా ఎన్నికలు జరుగనుండటంతో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నందున ఆ రెండు స్థానాలు కాంగ్రెస్‌కు మాత్రమే దక్కుతాయి.నవంబర్ 30న జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ కడియంశ్రీహరి స్టేషన్‌ఘనపురం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయడంతో శాసనమండిలో రెండుఎమ్మెల్యే కోటాఎమ్మెల్సీలుఖాళీ అయినాయి.

≫2


గుజరాత్‌లోని వడోదర నుంచి అయోధ్యకు తరలివచ్చిన 108 అడుగుల అగర్‌బత్తి వాహనం

## అయోధ్య రామునికి అరుదైన కానుకలు

2100 కిలోల గంటలు.. 108 అడుగుల అగర్‌బత్తి

5లో

## పులుల మరణాలపై

# వీడిన మిస్టరీ

### పశు కాపరులే హతమార్చినట్లు అటవీ అధికారుల దర్యాప్తులో వెల్లడి

### వాంకిడి మండలంలో నలుగురి అరెస్టు

### విషపూరితమైన ఆవును తిన్న మూడు పులులు

### రెండు మృతి, జాడ తెలియని మూడోపులి



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త నెట్‌వర్క్:** పులుల వరుస మరణాలపై మిస్టరీ వీడింది. తమపై పులులు దాడులు చేస్తున్నాయని, పశువులను చంపేస్తున్నాయన్న కోపంతో కొందరు కాపరులు పులులను హాతమార్చాలని నిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అటవీ శాఖ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో శనివారం, సోమవారం రెండు పులులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వాంకిడి మండలం చింతారెడ్డి, షెర్మపల్లి గ్రామాలకు చెందిన నలుగురిని అరెస్ట్ చేసి ఆసీఫాబాద్ కోర్టులో ప్రవేశపెట్టగా వారికి కోర్టు రిమాండ్ విధించింది. అంతకుముందు ఈ ఘటనతో సంబంధం ఉందని భావించిన ఆరుగురిని అదుపులో తీసుకుని అటవీ శాఖ అధికారులు విచారించారు. పులిని మట్టుబెట్టేందుకు విష ప్రయోగం చేసినట్లు వారు అంగీకరించినట్లు సమాచారం. పులి దాడిలో మృతి చెందిన పశువుపై గడ్డి మందును చల్లారని, వేటాడిన పశువును తినేందుకు పులి వస్తుందని వారు అక్కడే కాపుకాసి ఉన్నట్లు తెలిసింది. ఈ పశువును తినడానికి మూడు పులులు రావడంతో తమ సెల్‌ఫోన్‌లో వీడియోను చిత్రీకరించారు. ఈ వీడియోను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ వీడియో

≫2

# 31 నుంచి బడ్జెట్ పార్లమెంటు

### ఫిబ్రవరి 1న ఓటాన్ అకౌంట్



**న్యూఢిల్లీ, జనవరి 11:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాలు ఈనెల 31వ తేదీనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఫిబ్రవరి 9వ తేదీవరకూ ఈ సమావేశాలు కొనసాగుతాయి. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి ఒకటవ తేదీనే ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల వెనువెంటనే పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుందన్న ఊహాగానాల నేపథ్యంలో సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌లో పెద్దగా చెప్పుకోదగిన అంశాలు ఉండకపోవచ్చు. మహిళా రైతులకు పిఎం కిసాన్‌నిధికింద 12వేలు, పిఎం కిసాన్‌నిధి పెంపు వంటి ప్రచారాల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్‌లో ప్రత్యేకాంశాలపై ఇప్పటికే కార్పొరేట్, పారిశ్రామిక రంగం రైతాంగాల్లో తీవ్రచర్చ జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న క్రమంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ప్రవేశపెట్టేందుకు వీలులేదు. కొత్తప్రభుత్వం ఎన్నికై పాలనపగ్గాలుచేపట్టిన తర్వాత కొత్తగా సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈలోపు తక్షణ కేటాయింపులకోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం పార్లమెంటరీ చరిత్రలో ఆనవాయితీగా వస్తోంది.



గురువారం లండన్‌లో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# రెండు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌కే!

≫ రాజీనామా చేసిన ఇద్దరిలో ఒకరు ఓసికాగా, మరొకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఈ సామాజిక వర్గాలవారినే తిరిగి నిలబెడుతుందా అనే ఆసక్తి కూడా సర్వత్రా నెలకొంది. అలా చేస్తే డాక్టర్ చిన్నారెడ్డి, అద్దంకి దయాకర్‌లకు అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల భోగట్టా. ఈరెండు ఉప ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్సీలు 30 నవంబర్ 2027 వరకు ఎమ్మెల్సీ పదవుల్లో కొనసాగుతారు. కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయడంతో రెండింటికి విడివిడిగా ఉప ఎన్నికలు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఉప ఎన్నికల ద్వారా ఎలాగైనా శాసనమండలిలో పాగా వేయాలని కాంగ్రెస్ నుంచి అనేక మంది ఆశతో ఎదురు చూస్తున్నారు. సూర్యాపేట టికెట్ త్యాగం చేసిన పటేల్ రమేశ్‌రెడ్డి, 2018లోనే ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని అధిష్ఠానం నుంచి హామీ పొందిన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావులు ఈ అవకాశం తమకే లభిస్తుందని ఆశతోతో ఉన్నారు. ఎ శాసనసభ ఎన్నికలలో గెలుపు ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని ఉదయ్‌పూర్ డిక్లరేషన్ పక్కన బెట్టి బిసిలకు అన్యాయం చేశారని ఇప్పుడైనా ఈ ఎమ్మెల్సీ స్థానాలలో అవకాశం కల్పించాలని వెనుకబడిన తరగతుల సామాజిక వర్గం కార్యకర్తలు అంటున్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వవిప్ ఈరవత్రి అనిల్‌కుమార్, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు నేరెళ్ళశారద కూడా ఉప ఎన్నికల్లో హైకమాండ్ అవకాశం కల్పిస్తుందని ఆశిస్తున్నది. ఏఐసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి ఫయూమ్ ఖురేషీ కూడా అవకాశం కోసం ఎదురు చూసేవారి జాబితాలో వున్నారు. ఓడిపోయిన నేతలకు ఎమ్మెలీ ఉప ఎన్నికలల్లో రాజకీయ పునరావాసం కల్పించాలను కుంటే మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్‌లు ఆశావాహుల వరుసలో నిలుచోవడానికి వస్తారు. లోకల్‌బాడీ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎమ్మెల్సీలు రెండింటికి అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా అనేక పేర్లు తెరపైకి వచ్చాయి. ఒకవేళ ఎమ్మెల్యే కోటాలో అవకాశం రాకపోతే స్థానిక సంస్థల కోటాలో చిన్నారెడ్డి, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి తీన్మార్ మల్లన్న బరిలో నిలుచుంటారని ప్రాథమికంగా ప్రచారం జరుగుతోంది. వీరికంటే బలమైన అభ్యర్థులు పోటీకి చొరవ చూపితే అభ్యర్థులు మారిపోయే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. మరోవైపు సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఆలోచన చేస్తున్నారు. శాసనసభలో టికెట్లు త్యాగం చేసినవారికి, పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి కష్టపడిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తానని స్వయంగా సిఎం ప్రకటించారు. బూత్‌లెవల్ కార్యకర్తకు కూడా గుర్తింపు పొందేలా నామినేటెడ్ పదవుల పందేరం వుండబోతున్నది. సిఎం రేవంత్‌రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబు అధికారులు ఈనెల 14 దావోస్‌కు పెట్టుబడులను ఆకర్షించేందుకు వెళ్ళుతున్న నేపథ్యంలో ఈలోగానే నామినేటెడ్ పోస్టుల జాబితాను తయారు చేయాలనే వేగంతో రేవంత్‌రెడ్డి ఉన్నారని పార్టీవర్గాలు చర్చించు కుంటున్నాయి. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో గత ప్రభుత్వం చేసిన పొరపాటు చేయకుండా ముఖ్యమంత్రి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గవర్నర్ కోటాలో నియమితులయ్యేవారు సామాజిక సేవ, కళలు విద్య తదితర రంగాలలో వుంటూ సమాజంను ప్రభావితం చేస్తున్నవారై వుండాలి. గవర్నర్‌కోటాలో రెండు సీట్లకుగాను ఒకటి ప్రొఫెసర్‌గా విద్యాసేవలు అందించిన కోదండరామ్‌కు అవకాశం ఇచ్చే అవకాశం వుంది. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను పోషించారు. తెలంగాణ జనసమితి అధ్యక్షుడిగా ఆయన కొనసాగుతున్నారు. విద్యాసంస్థల అధినేత జాఫర్ జావిద్, మస్కతిడెయిరీ యజమాని మస్కతి ఈ కోటాలో శాసనమండలిలోకి వెళ్ళడానికి ఎదురుచూస్తున్నారు.

## రేవంత్‌తో గూగుల్ వైస్ ప్రెసిడెంట్ భేటీ

### ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి11:** గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం సిఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులపై గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట సిఎంతో చర్చించారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుందని సిఎంకు ఆయన వివరించారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలతో తెలంగాణ కోసం డిజిటలైజేషన్ ఎజెండాను అభివృద్ధి చేయడంలో భాగస్వాములు కావడంతో పాటు తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలను అందించడానికి విస్తృత సాంకేతికత, నైపుణ్యం తమతో ఉందని చంద్రశేఖర్ సిఎంకు వివరించారు.

గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫారంలను ఉపయోగించి సాధ్యమయ్యే రహదారి భద్రతపై కూడా ముఖ్యమంత్రి చర్చించారు. గూగుల్ వైస్ ప్రెసిడెంట్‌తో పాటు వింగ్స్ ఆఫ్ ఫైర్ పుస్తకం రచయిత అరుణ్ తివారి, ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి కూడా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రులు డి.శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:11/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 285408
2nd Prize Rs.7000/- 10108
3rd Prize Rs.3500/-
02550 10735 12982 14377 43390
49499 66980 86450 93777 98592
4th Prize Rs.200/-
0171 1250 2064 4789 6995 7163 7255
7720 8096 9449
5th Prize Rs.100/-
0935 1174 1313 2320 3420 4134 6201
7041 8474 9776
6th Prize Rs.50/-
0369 1939 3367 4688 6227 7490 9153
0404 2272 3632 4914 6340 7619 9182
0455 2377 3641 4950 6422 7637 9203
0576 2507 3682 4987 6487 7649 9282
0925 2532 3733 5146 6672 7743 9354
1236 2584 3825 5149 6703 7811 9407
1252 2624 3979 5416 6729 8021 9614
1257 2641 3981 5429 6786 8372 9642
1294 2930 4149 5547 6791 8435 9802
1405 2950 4222 5722 6861 8536 9900
1439 3108 4253 5786 7028 8580
1642 3128 4325 5993 7077 8816
1747 3228 4482 6030 7192 9000
1893 3311 4596 6090 7317 9075
1916 3341 4665 6137 7402 9145

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 532255
2nd Prize Rs.7000/- 85865
3rd Prize Rs.3500/-
06790 08117 14916 17336 31579
55042 72312 72937 75157 75949
4th Prize Rs.200/-
2286 2331 2748 3825 4306 5728 7853
8160 8696 9715
5th Prize Rs.100/-
0024 1630 2411 2423 3231 6787 6886
7587 7616 8166
6th Prize Rs.50/-
0057 0977 2599 3757 5261 6761 8807
0084 1082 2603 3778 5330 6799 8845
0090 1098 2689 3790 5359 6945 9024
0124 1170 2698 3827 5400 7083 9100
0136 1184 2757 3860 5657 7303 9135
0159 1242 2862 3888 5684 7350 9210
0211 1297 2872 3964 5770 7611 9352
0228 1308 2968 4049 5789 7970 9359
0233 1402 3006 4182 5857 7989 9577
0326 1618 3123 4245 6164 8071 9880
0424 1689 3152 4314 6264 8085
0643 1862 3239 4372 6393 8216
0816 1934 3250 4447 6531 8241
0857 2363 3319 4518 6553 8354
0906 2377 3711 4702 6607 8515

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:11/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 697938
2nd Prize Rs.7000/- 17864
3rd Prize Rs.3500/-
01830 03701 29672 37716 49770
52528 56988 67739 84457 99999
4th Prize Rs.200/-
0613 1167 4515 5107 5167 7014 7910
8885 9470 9860
5th Prize Rs.100/-
0214 0876 2531 4006 6043 6285 6492
6509 6980 7903
6th Prize Rs.50/-
0021 1608 2834 3673 5351 7212 9176
0356 1628 2976 3914 5454 7509 9209
0466 1662 3070 4234 5599 7580 9281
0648 1714 3078 4299 6039 7589 9393
0808 1791 3136 4333 6045 7627 9563
0921 1982 3198 4416 6080 7780 9571
0924 1988 3287 4525 6211 8082 9590
0998 2077 3430 4621 6239 8179 9700
1014 2181 3445 4784 6313 8727 9753
1040 2285 3474 4878 6355 8823 9965
1419 2408 3478 4949 6391 8923
1513 2550 3571 4969 6430 8948
1517 2757 3585 5050 6556 8968
1564 2771 3600 5090 6783 9115
1587 2811 3649 5295 6927 9146

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 757773
2nd Prize Rs.7000/- 91848
3rd Prize Rs.3500/-
12981 14955 22571 27569 31388
50289 50729 60867 71610 77458
4th Prize Rs.200/-
0993 1853 2554 5350 5522 5718 5829
5870 9014 9070
5th Prize Rs.100/-
0560 2474 4111 4731 4938 5800 7361
7547 8159 8992
6th Prize Rs.50/-
0170 1094 2441 4220 5805 7713 8979
0217 1107 2442 4277 5956 7775 9028
0309 1165 2678 4431 6640 7858 9199
0333 1273 2871 4447 6814 7892 9320
0489 1336 2984 4601 6838 7928 9345
0492 1360 3072 4624 6927 7961 9530
0526 1372 3156 4800 7024 8022 9593
0651 1397 3189 4834 7123 8219 9703
0722 1401 3355 4879 7128 8229 9915
0838 1578 3542 5205 7173 8275 9944
0917 1713 3639 5571 7248 8643
0918 1789 3755 5629 7401 8661
0985 1855 3835 5642 7446 8721
1005 2333 3980 5659 7684 8756
1056 2377 4159 5782 7698 8875

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:11/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 111232
2nd Prize Rs.7000/- 72200
3rd Prize Rs.3500/-
10302 51180 56689 58373 60943
61830 63373 68805 82437 89440
4th Prize Rs.200/-
2288 2473 2847 3313 3899 4466 5203
5820 6404 8490
5th Prize Rs.100/-
2117 2785 3685 5309 5981 6171 7750
8559 8765 9335
6th Prize Rs.50/-
0163 1605 2728 4377 5831 7367 9141
0167 1673 2824 4600 6160 7378 9157
0448 1696 2851 4743 6200 7609 9420
0526 1776 2870 4746 6213 7944 9429
0563 1854 2882 4800 6271 8044 9582
0651 1977 2970 4973 6387 8402 9648
0806 2033 3130 5002 6414 8468 9694
0887 2121 3180 5029 6515 8570 9739
0938 2283 3367 5040 6652 8714 9951
0942 2471 3606 5105 6770 8757 9970
0998 2483 3850 5129 6960 8783
1105 2596 3897 5374 7011 8876
1159 2628 3982 5485 7149 8924
1317 2648 4201 5730 7353 8939
1362 2668 4326 5787 7354 8982

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 843951
2nd Prize Rs.7000/- 50909
3rd Prize Rs.3500/-
10526 21648 31877 39322 53587
55493 71136 75917 77502 89476
4th Prize Rs.200/-
0013 0132 0687 2018 3261 6796 7020
7036 7523 9712
5th Prize Rs.100/-
0492 0967 0980 2955 3576 3831 7948
9153 9548 9838
6th Prize Rs.50/-
0004 1351 2742 4329 5973 7206 9113
0020 1386 2881 4555 6152 7301 9237
0076 1516 2898 4619 6187 7386 9390
0149 1624 3022 4657 6194 7470 9500
0257 1642 3030 4732 6223 7725 9617
0272 1664 3127 4917 6444 8012 9735
0403 1760 3286 4960 6457 8045 9815
0436 1785 3471 5025 6515 8114 9892
0801 1883 3526 5052 6754 8338 9896
0921 2289 3554 5180 6762 8345 9991
0923 2448 3663 5294 6769 8444
0961 2452 3733 5438 6801 8445
1178 2459 3743 5728 6810 8519
1286 2474 4075 5779 7156 8869
1334 2736 4288 5881 7192 9073

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:11/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 367302
2nd Prize Rs.7000/- 92449
3rd Prize Rs.3500/-
25979 35757 57558 68776 75584
79568 80122 85696 87547 99899
4th Prize Rs.200/-
0382 0662 1525 2331 4427 4575 4879
7469 7789 7987
5th Prize Rs.100/-
0855 2144 3935 5934 6094 7011 8663
9266 9538 9667
6th Prize Rs.50/-
0248 1557 3264 4412 5455 6868 8706
0299 1753 3312 4601 5519 6974 8960
0315 1894 3314 4619 5559 7123 9057
0398 1972 3325 4666 5620 7226 9468
0422 2076 3366 4857 5636 7393 9541
0573 2214 3586 4884 5651 7425 9663
0659 2397 3611 4894 5740 7814 9854
0661 2466 3693 4953 5744 8162 9888
0755 2473 3718 4995 6135 8254 9893
0872 2767 3788 5032 6210 8276 9938
0975 2891 3805 5109 6245 8399
1198 2945 3842 5207 6530 8460
1227 2952 3860 5299 6622 8473
1268 3128 4083 5362 6804 8497
1374 3136 4127 5438 6866 8675

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 913528
2nd Prize Rs.7000/- 71078
3rd Prize Rs.3500/-
28632 36990 44405 45575 52776
55688 64215 73003 87647 90284
4th Prize Rs.200/-
0997 1728 2240 3640 5423 5921 7913
8008 8249 9374
5th Prize Rs.100/-
0194 0685 1618 2704 5998 7161 7496
7859 9430 9798
6th Prize Rs.50/-
0063 1448 2665 3542 5385 6844 8529
0130 1467 2677 3819 5526 7008 8821
0161 1544 2721 3842 5553 7073 8969
0278 1573 2738 3893 5982 7115 9054
0325 1602 2746 4011 6105 7187 9104
0407 1656 2779 4221 6130 7775 9177
0462 1857 2853 4361 6185 7783 9329
0469 1909 2862 4396 6189 7818 9376
0669 1940 2996 4671 6210 7826 9905
0682 1962 3015 4752 6319 7947 9962
0934 1985 3030 4816 6321 8154
1118 2073 3108 4823 6345 8362
1263 2292 3179 5164 6435 8376
1368 2373 3283 5174 6510 8391
1389 2391 3446 5203 6816 8455

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:11/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 423746
2nd Prize Rs.7000/- 65478
3rd Prize Rs.3500/-
01937 04508 13954 16570 34290
44991 57861 67900 73657 80193
4th Prize Rs.200/-
2304 2567 3945 4037 4987 5380 6472
7190 8234 9473
5th Prize Rs.100/-
2390 2919 2942 3016 3694 4022 5579
5836 8519 8806
6th Prize Rs.50/-
0055 1441 2811 4112 5339 6949 8752
0207 1627 2852 4230 5605 7049 8763
0481 1680 3018 4316 5629 7441 8992
0703 1763 3147 4328 5852 7489 9216
0736 1771 3186 4405 5870 7520 9279
1146 1776 3280 4428 5882 7985 9381
1164 1850 3330 4546 5974 8044 9401
1169 2085 3476 4574 6066 8166 9724
1237 2169 3513 4598 6122 8170 9774
1331 2258 3573 4641 6360 8319 9778
1335 2274 3665 4806 6619 8448
1346 2557 3802 4856 6689 8557
1354 2643 3889 4908 6701 8559
1430 2725 3916 4983 6776 8706
1434 2795 4092 5072 6908 8734

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 937774
2nd Prize Rs.7000/- 56945
3rd Prize Rs.3500/-
10871 25562 43988 46017 48130
59234 60168 76403 81353 84275
4th Prize Rs.200/-
0692 1197 2062 2210 3410 3589 4216
4813 6103 8667
5th Prize Rs.100/-
1812 2041 2506 2671 5826 7105 7872
8321 8508 9874
6th Prize Rs.50/-
0028 1914 3510 5058 6212 8233 9187
0046 2042 3529 5361 6365 8247 9226
0324 2043 3698 5387 6557 8250 9233
0442 2046 4080 5524 6618 8324 9342
0610 2174 4162 5588 6690 8420 9462
0635 2235 4306 5631 6824 8431 9686
0696 2282 4428 5764 7020 8492 9690
0755 2520 4497 5853 7053 8544 9870
0814 2702 4532 5885 7061 8669 9912
0858 2760 4631 5897 7107 8673 9928
1155 2838 4686 5968 7198 8896
1338 2893 4711 5985 7503 8949
1529 3301 4795 6113 7574 9014
1734 3420 4983 6143 7846 9086
1784 3462 5034 6199 7883 9095

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:11/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 735164
2nd Prize Rs.7000/- 46703
3rd Prize Rs.3500/-
13473 24590 35776 46219 57388
68518 79462 81523 92261 92650
4th Prize Rs.200/-
0389 1167 4483 4911 4931 6298 7310
8331 9151 9360
5th Prize Rs.100/-
0561 0841 0940 2568 3365 4286 5355
6556 7622 9562
6th Prize Rs.50/-
0167 1362 3159 4550 5672 7676 8667
0264 1432 3616 4664 5773 7763 8790
0303 1497 3627 4728 5890 7792 8864
0419 1507 3754 4748 5975 7963 8947
0598 1509 3971 4760 6113 7978 9119
0608 1650 3983 4872 6362 7986 9354
0787 1858 4077 4888 6574 8019 9438
0879 2127 4084 5001 6649 8101 9450
0933 2220 4116 5014 6659 8132 9461
0956 2278 4189 5030 6715 8206 9801
1076 2363 4240 5158 6913 8275
1145 2379 4292 5220 7355 8377
1148 2519 4309 5237 7381 8493
1172 2778 4506 5341 7415 8593
1246 2951 4546 5478 7514 8625

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 523961
2nd Prize Rs.7000/- 91148
3rd Prize Rs.3500/-
12629 23318 34108 45205 56209
67501 78634 89768 91726 91975
4th Prize Rs.200/-
0594 2215 3261 3701 5614 6112 7238
7596 8965 9624
5th Prize Rs.100/-
2892 3678 4641 4660 4719 4869 6588
8729 9208 9698
6th Prize Rs.50/-
0043 1535 2777 4098 5293 7424 8560
0165 1555 2830 4278 5410 7493 8653
0199 1597 2852 4365 5584 7524 9040
0281 1701 2878 4460 5732 7597 9677
0560 1719 2919 4479 6194 7741 9690
0778 2057 3000 4521 6480 7799 9775
0885 2082 3094 4533 6501 7811 9814
0910 2205 3303 4544 6558 7901 9846
1112 2312 3412 4547 6600 8009 9852
1155 2334 3445 4598 6655 8055 9864
1204 2408 3516 4842 7137 8062
1288 2421 3605 4849 7159 8231
1299 2428 3659 4987 7339 8452
1417 2691 3669 5000 7363 8520
1450 2716 3799 5077 7376 8522

# పులుల మరణాలపై వీడిన మిస్టరీ

≫ రికార్డును పరిశీలించిన అధికారులు రెండు పులులు మృతి చెందగా మూడవ పులి పరిస్థితి ఏమిటన్న అంశంపై దృష్టి సారించారు. సాధారణంగా పులి విషాహారం తిన్నవెంటనే ఎక్కువ మొత్తంలో నీరు తాగేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సమీపంలోని జలవనరులు ఎక్కడ ఉన్నాయో అక్కడికి వడివడిగా చేరుకుంటుంది. దీనితో పులులు మృతి చెందిన ప్రదేశానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న జలవనరుల వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అటవీ శాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ అధికారులు, పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 72 బృందాల్లో 380 మందికి పైగా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. మృతి చెందిన పశువు యజమాని జంగును కూడా అధికారులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. అయితే దర్యాప్తు సమయంలో స్థానికులు అధికారులను అడ్డుకుంటున్నారు. ఒకదశలో ఆసీఫాబాద్ డివిజన్ అటవీ కార్యాలయంలో నిందితులను విచారిస్తుండగా పెద్ద సంఖ్యలో స్థానికులు అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారు. దీనితో వారిని వేరొక చోటికి తరలించి విచారణ కొనసాగించారు. దరిగాం, షెర్కపల్లి తదితర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు ఇక్కడి అడవుల్లో పశువులను మేపుతుంటారు. 2015 నుంచి పులుల కదలికలు గణనీయంగా పెరిగాయి. దరిగాం, షెర్కపల్లి ప్రాంతం కాగజ్‌నగర్, ఆసీఫాబాద్ అటవీ డివిజన్‌లకు సరిహద్దుగా ఉంది. మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడికి వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 35 పులి పిల్లలు జన్మించినట్లు అటవీ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ నుంచి తాడోబా, ఇంద్రావతి అభయారణ్యాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. బెజ్జూరు, పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్, సిర్పూర్ తదితర మండలాల్లోని అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా ఏర్పడిన జలవనరులు ఉన్నాయి. అదేవిధంగా గుహలు కూడా ఉన్నాయి. ఇక్కడ అనేక జంతువులు జీవనం సాగిస్తున్నాయి. దీనితో పులులకు ఆవాసం, ఆహారం, నీరు లభించడంతో ఇక్కడకు రావడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఎక్కువగా సంతానోత్పత్తికి పులులు ఇక్కడకు వస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. పులులు కదలికలు పెరుగుతూ ఉండటంతో వాటిని సంరక్షించేందుకు అటవీ శాఖకు చెందిన సిబ్బంది సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దీనితో స్థానికులకు సమస్యలు ఏర్పడుతున్నాయి. పశువులను పులులు చంపేస్తుంటే అటవీ శాఖ అధికారులు తమకు రక్షణ కల్పించకపోగా పులులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పులుల సంఖ్య పెరిగే కొద్దీ తమకు స్థానికంగా రక్షణ కోల్పోతున్నామన్న భావన వారిలో పెరుగుతోంది. దీనితో పులులను హతమారిస్తే తాము ప్రశాంతంగా జీవనం సాగించే అవకాశం ఉంటుందని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిందితులు అధికారులకు చెప్పినట్లు సమాచారం. కాగా ఈ ఘటనలో మరికొందరి ప్రమేయం ఉందని, వారిని కూడా పట్టుకుని కోర్టులో ప్రవేశపెట్టడానికి అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం పులుల ఆచూకీ తెలుసుకోవడానికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అటవీ శాఖ చీఫ్ డోబ్రియాల్ పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# ఉత్తరాది రాష్ట్రాలను కుదిపిన భూకంపం

≫ కార్యాలయాలనుంచి బయటకు పరుగులుతీసారు. భూప్రకంపనల ధాటికి ఇండ్లతోపాటు కార్యాలయాల్లోని ఫానయన్లు, ఇతర వస్తువులు ఊగిపోయినట్లు జనం తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లా, దక్షిణ పీర్‌పంజాల్‌ప్రాంతాల్లోకూడా ఈప్రభావం ఉంది. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు కూడా విరిగిపడ్డాయి. ఆఫ్ఘన్‌లో 6.1 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి పాకిస్థాన్‌లో కూడా భూమి కంపించింది. లాహోర్, ఇస్లామాబాద్, ఖైబర్ ఫక్తూక్వా సహా పలు ప్రావిన్స్‌లలో భూప్రకంపనలు నమోదయ్యాయి. ముందురోజు కూడా ఆఫ్ఘనిస్తాన్‌లో 4.1 తీవ్రతతో భూమి కంపించింది. ఆసియాఖండంలో భూకంపాలు అధికంగా వస్తున్నాయి. హిమాలయ పర్వతప్రాంతాలయిన భారత్‌లోని జమ్ముకాశ్మీర్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, తజకిస్తాన్, హింద్‌కుష్ హిమాలయన్‌జోన్‌కనఉ చుట్టుపక్కల వీటి కేంద్రాల ఉంటాయి. ప్రపంచంలోని అత్యధిక భూకంపాలు నమోదయ్యేజోన్ల జాబితాలో ఇది కూడా ఒకటి. భారత ఉపఖండ భూపలకం యూరేసియా ఫలంకంతో ఢీకొనడమే ఇందుకు ప్రధాన కారణమని భూకంప అధ్యయనకేంద్రం శాస్త్రవేత్తలు చెపుతున్నారు.



అహ్మదాబాద్ నుంచి అయోధ్యకు విమాన సర్వీసులను గురువారం న్యూఢిల్లీలో వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించిన విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

# టిఎస్‌పిఎస్సి చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్ మురళి?

≫ మకిలీని తొలగించి పూర్తి పారదర్శకంగా నిర్వహించే పూర్తి స్థాయి బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా సమర్థులైన ఐఎఎస్ అధికారులు, పదవీ విరమణ చేసిన ఐఎఎస్‌లు, ప్రొఫెసర్లు ఇతర నిష్ణాతులను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించి కసరత్తును వేగవంతం చేశారు. అధికారులు, పార్టీ నేతలు అందించిన సమాచారం ప్రకారం టిఎస్‌పిఎస్సి చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి పేరు ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. ఆయనైతేనే బోర్డు నిర్వహణకు సరైన అధికారి అని అనుకుంటున్నట్లు తెలిసింది. రాష్ట్ర విద్యావ్యవస్థ ఉజ్వలంగా మార్చాలన్న తపనతో పాటు, ప్రగతిశీల భావాలున్న మురళి అయితేనే కమిషన్‌ను చక్కదిద్దుతారని సిఎం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన అధికారి మురళీ అన్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏకంగా సర్వీస్ ఉండగానే తన పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టిఇంచారు. అదే సందర్భంగా ఆయనలోని ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మురళిని విద్యాశాఖ సలహాదారుగా తీసుకుంది. అక్కడ ఏడాది కాలం పాటు పనిచేసి ఎపి విద్యారంగంలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన అధికారిగా పేరు గడించారు. ఆ తర్వాత తన స్వరాష్ట్రంలోనే ఉండి, సేవలు అందించాలని తిరిగి వచ్చారు. శాసనసభ ఎన్నికలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. బిఆర్‌ఎస్ సర్కార్‌ను ఓడించాలని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం తర్వాత ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీమేరకు టిఎస్‌పిఎస్సిని సమూలంగా ప్రక్షాళన చేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు ప్రక్రియను వేగవంతం చేశారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగానే ఈ నెలాఖరులోగా బోర్డును ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని సిఎం బోర్డులో మొత్తం చైర్మన్‌తో పాటు 11 మంది సభ్యులు ఉంటారు. గత ప్రభుత్వ హాయాంలో చైర్మన్‌గా ఉన్న బి జనార్ధనరెడ్డితో పాటు ఆర్ సత్యనారాయణ, కారం రవీందర్, బండి లింగా రెడ్డి రాజీనామాలు చేశారు. గవర్నర్ తమిళిసై వారి రాజీనామాలు ఆమోదించారు. మిగతా ఇద్దరు సభ్యులు సుమిత్రా అనంద్ తనోబా, కోట్ల అరుణ కుమారి తప్ప మిగతా వారు రాజీనామా చేశారు. వారు కూడా రాజీనామా చేస్తే సరి లేకపోతే చైర్మన్‌తో పాటు 8 మంది సభ్యులను నియమించే ప్రక్రియకు కసరత్తు జరుగుతోంది. సంక్రాంతి పండుగ తర్వాత వారి నియయక ప్రక్రియ జరిగే అవకాశముందని సమాచారం.

# మళ్లీ టిఆర్‌ఎస్‌గా మార్పు?

## ఒత్తిడి తెస్తున్న పార్టీ శ్రేణులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి11:** భారత్ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్)ని తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్‌ఎస్)గా మార్చాలని ఆ పార్టీ శ్రేణులు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. వరుసగా నిర్వహిస్తున్న లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో జిల్లాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు ప్రధానంగా ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి విశ్లేషణలను కొనసాగిస్తూనే, మరోవైపు ఎక్కువ మంది పార్టీ నాయకులు బిఆర్‌ఎస్‌ను టిఆర్‌ఎస్‌గా తిరిగి ప్రజల్లోకి తీసుకెళ్లాలని విన్నవిస్తున్నట్లు తెలిసింది. తాజాగా కడియం శ్రీహరి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలోనే దీనికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ పార్టీగా ప్రజల్లో మనకు బలమైన గుర్తింపు ఉందని, పార్టీ పేరులో తెలంగాణను తొలగించి, భారత్ చేర్చడం వల్ల తెలంగాణ సెంటిమెంట్‌పై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ తమదికాదనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని, కనీసం 1-2% ప్రజల్లో ఆ భావన ఏర్పడినా, మన పార్టీకి ఆ మేరకు ఓట్లు దూరమయ్యాయనే అభిప్రాయం కార్యకర్తల్లో నెలకొందని, బిఆర్‌ఎస్‌గా మారిన తర్వాత అంతగా కలిసి రాలేదని భావన కూడా పార్టీ శ్రేణుల్లో ఉందన్నారు. నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు ఎక్కువ మంది కార్యకర్తలు, ప్రజలు ఇదే విషయాన్ని మాతో ప్రస్తావిస్తున్నారన్నారు. పార్టీకి వరమైన తెలంగాణ సెంటిమెంట్‌ను దూరం చేసుకోవద్దని, తిరిగి టిఆర్‌ఎస్‌గా మారిస్తే బాగుంటుందన్నారు. ఇది మెజారిటీ కార్యకర్తలు, ప్రజల అభిప్రాయమని, ఒకవేళ జాతీయ స్థాయి రాజకీయాల్లో బిఆర్‌ఎస్ ఉండాలనుకుంటే దాన్ని అలాగే ఉంచి రాష్ట్ర రాజకీయాలకు టిఆర్‌ఎస్‌ను తెర మీదకు తీసుకొచ్చే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. ఇందులో న్యాయపరమైన అంశాలేమైనా ఉంటే మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వంటివారు ఈ విషయంలో సంబంధిత నిపుణులతో చర్చిస్తే బాగుంటుందని, అధినేత కెసిఆర్ దృష్టికి కూడా అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకెళ్లాలని సీనియర్ నేత కడియం శ్రీహరి ప్రతిపాదించినట్లు సమాచారం. టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చినా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో, లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ మీదనే పోవాలని బిఆర్‌ఎస్ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. బిఆర్‌ఎసన పేరు మార్చాకే పార్టీకి కష్టాలు వచ్చాయంటున్నారు. పార్టీలో ఎప్పుడైతే తెలంగాణ పేరు తీసేశారో, అప్పటి నుంచే ప్రజల్లో గుర్తింపు కోల్పోయామని ఆవేదన చెందుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి మ.2.24, ఉత్తరాషాఢ మ.3.18
వ.సా.6.53-8.19, దు.ఉ.9.02-9.47
దు.మ.12.45-1.30, (శ్రావణ కార్తె
శుభసమయం - ఉ.6.00- 6.45
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మిథునం:** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు

**కర్కాటకం:** సోదరుల నుండి ధనవస్తు లాభాలు పొందుతారు. నూతన అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** టెంపరరీగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**కన్య:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**తుల:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. జీవిత భాగస్వామి నుండి సహాయం అందుతుంది.

**వృశ్చికం:** వృత్తివ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి. ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లాభదాయకం.

**మకరం:** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. దైవదర్శనం.

**కుంభం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. నూతన వస్తు కొనుగోలు

**మీనం:** సంతానం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# బండెడు ఫైళ్లు

≫ లారీ లోడ్ సరిపడ ఫైళ్ళు కంప్యూటర్ హార్డ్ డిస్కులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ అధికారులు సీజ్ చేసినారు. విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి మేడిగడ్డ అతిథిగృహంలోనే బసచేసి తిరిగి గురువారం ఉదయమే మహదేవపూర్ నీటిపారుదలశాఖ కార్యలయంలో తనిఖీలు చేశారు. చిట్టచివర జరిపిన తనిఖీలో సుమారు పది మంది అధికారుల బృందం పాల్గొంది. ముఖ్యంగా 46 అంశాలపై వారు దృష్టిని కేంద్రీకరించారు. డిపిఆర్ రిపోర్టు, సిడబ్ల్యుసి క్లియరెన్స్, సిడబ్ల్యుసి ఇచ్చిన పంప్‌హౌజ్, బ్యారేజిల పునాది తవ్వకాల వివరాలు, సిఇ సిడిఓ అప్రూవల్ డిజైన్ అండ్ డ్రాయింగ్, ఎస్టిమేట్ అండ్ అప్రూవల్ వివరాలు అగ్రిమెంట్ కాపి, బ్యాంకు గ్యారెంటీలు, అనుబంధ ఒప్పంద పత్రాలు, మేడిగడ్డపై జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ నివేదిక, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌజ్ నిర్మాణాలు నిర్థేశిత ఎత్తుకంటే తక్కువ ఎత్తులో కట్టడం వెనుక కారణాలు సామర్థ్యం, నీటి త్వరణ వేగం నియంత్రణ వంటి సాంకేతిక అంశాలపై సాయంత్రం వరకు తనిఖీలు చేసి సమాచారం సేకరించారు.

# ధరణిలో 119 లోపాలు!

≫ సూచిస్తామన్నారు. ఈ పోర్టల్‌ను సమగ్రంగా రూపొందించని కారణంగానే గతంలో తహసీల్దార్‌ను సజీవ దహనం చేసిన ఘటనలు జరిగాయని చెప్పారు. దరణి కమిటీ సభ్యుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ తుది నివేదికకు ఎంత సమయమైనా దశలవారీగా సమస్యల పరిష్కారానికి మధ్యంతర నివేదికలు ఇస్తామన్నారు. ధరణిలో ఇప్పటి వరకు 119 లోపాలను గుర్తించామనీ, పటిష్టమైన ధరణి సాఫ్ట్‌వేర్ అవసరమని అభిప్రాయపడ్డారు. మరో సభ్యుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆర్వోయాక్ట్ ఉన్నప్పటికీ స్పష్టమైన గైడ్‌లైన్స్ లేని కారణంగా సమస్యలు వస్తున్నాయని గుర్తించామన్నారు. రెవెన్యూలో అధికార వికేంద్రీకరణ లేని కారణంగా సమస్య ఉత్పన్నం అయినప్పుడు కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు. మండల స్థాయిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు డివిజన్ స్థాయిలో జిల్లా రాష్ట్ర స్థాయిలో మార్గదర్శకాలు విడుదల చేస్తామనీ, కమిటీ రెండో సమావేశం ఈనెల 17న జరుగుతుందని మరో సభ్యుడు లచ్చిరెడ్డి వెల్లడించారు.

# విద్యుత్‌కు 'సమయానుకూల ధర'!

## పీక్ టైమ్‌లో ఒక రేటు, సాధారణ సమయాల్లో మరో రేటు

## ఏప్రిల్ 1 నుండి వాణిజ్య, పారిశ్రామికవర్గాలకు అమలు

## గృహ వినియోగదారులకు 2025 ఏప్రిల్ 1 నుండి

## టారిఫ్ వ్యవస్థలో మార్పులు చేస్తున్న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఇప్పటి వరకూ అన్ని రోజులు, సమయాల్లో యూనిట్‌కు ఒకే రేటుతో వినియోగదారుల నుండి కరెంట్ వాడకం నిమిత్తం చార్జీలు వసూలు చేసేవారు. అయితే త్వరలో టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఒడి) అమల్లోకి రానుంది. దీని ప్రకారం సమయాన్ని బట్టి యూనిట్ కరెంటు వాడకానికి రేట్లు మారనున్నాయి. అన్ని రోజుల్లో అన్ని సమయాల్లో ఒకే రేటుతో విద్యుత్ కోసం చార్జి విధించే బదులు, సమయాన్ని బట్టి ధర మారుతుంది. ఈ మేరకు టారిఫ్ విధానంలో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్పులు తీసుకొస్తోంది. మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ఈ టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానంలో రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ మండలి పేర్కొన్న రోజులో ఎనిమిది గంటలు ఉండే సౌర గంటలలో, చార్జీలు సాధారణం కంటే 10 నుండి 20 శాతం తక్కువగా ఉంటుంది. అయితే పీక్ అవర్స్‌లో (విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్న రద్దీ సమయాల్లో) సాధారణ టారిఫ్ కంటే 10 నుండి 20 శాతం ఎక్కువగా ఉంటుంది. డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ (డిఎస్ఎం) ప్రామాణికంగా వినియోగదారులను వారి లోడ్‌లలో కొంత భాగాన్ని పీక్ టైమ్‌ల నుండి ఆఫ్ పీక్ టైమ్‌లకు మార్చడానికి ప్రోత్సహించే సాధనంగా ఉపయోగించబడుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ భావిస్తోంది. తద్వారా పీక్ సమయంలో సిస్టమ్‌పై డిమాండ్‌ను తగ్గించడం ద్వారా లోడ్ ఫ్యాక్టర్‌ను మెరుగుపరుస్తుందని స్పష్టం చేస్తోంది. తొలుత టిఒడి టారిఫ్ గరిష్టంగా 10 కిలోవాట్, అంతకంటే ఎక్కువ డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి రానుంది. వ్యవసాయదారులకు మినహాయించి మిగిలిన వినియోగదరులందరికీ 2025 ఏప్రిల్ 1వ తేదీ నుండి వర్తించనుంది. ఈ విధానం వల్ల వినియోగదరులు తమ విద్యుత్ బిల్లులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా సౌర విద్యుత్ చౌక ఉంటుంది కాబట్టి, సోలార్ గంటలలో సుంకం తక్కువగా ఉంటుందని, తద్వారా వినియోగదారులకు ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేస్తున్నాయి. సౌర శక్తి లేని సమయాల్లో థర్మల్ మరియు హైడ్రోపవర్ అలాగే గ్యాస్ ఆధారిత సామర్థ్యం ఉపయో గించబడుతుందని, వాటి ఖర్చులు సౌర శక్తి కంటే ఎక్కువగా ఉంటాయని ఇది టిఒడి టారిఫ్‌లో ప్రతిబింబిస్తుందని అధికారులు వెల్లడించారు. వేగవంతమైన పరివర్తనలో సహాయపడే పునరుత్పాదక ఇంధన వనరుల మెరుగైన గ్రిడ్ ఏకీకరణను టైమ్ ఆఫ్ డే యంత్రాంగం నిర్ధారిస్తుందని అన్నారు. టిఒడి టారిఫ్ పునరుత్పాదక ఉత్పత్తి హెచ్చుతగ్గుల నిర్వహణను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. దేశంలోని పెద్ద వాణిజ్య, పారిశ్రామిక వర్గాల వినియోగదారుల కోసం చాలా రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ మండళ్లు ఇప్పటికే టైమ్ ఆఫ్ ది డే టారిఫ్ విధానాన్ని అమలు చేశాయని అంటున్నారు. కాగా ఈ విధానం వల్ల 2030 నాటికి నాన్ ఫాసిల్ ఇంధన సామర్థ్యంలో 65 శాతం, 2070 నాటికి నికర సున్నా సుద్గారాలను సాధించాలనే లక్ష్యంతో దీన్ని అమలు చేయాలని తలపెట్టినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## కులగణనపై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టా లని కొద్దిరోజుల క్రితం సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ నేడు విచారణ జరగనున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

కులగణన, బిసిరిజర్వేషన్ల పెంపుపై కానిస్టిట్యూషనల్ బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కోర్టు పిటిషన్ దాఖలుచేశామన్నారు. కులగణనపై తమతోపాటు కర్నాటక, తమిళనాడు,ఏపీ రాష్ట్రాలనుంచి సుమారు 200పిటిషన్లు దాఖలయ్యాయ న్నారు. తమ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయ వాదులు నింజన్‌రెడ్డి, ఎం.ఎన్ రావు వాదించనున్నట్లు పేర్కొన్నారు.

## 'వ్యూహం' చిత్రం వివాదంపై నేడు హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** 'వ్యూహం' చిత్రం విడుదలపై తెలంగాణ హైకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించనుంది. ఎపిలో ఎన్నికలు ఉన్నాయనుకుంటే తెలంగాణలోనైనా ప్రదర్శిం చుకునేందుకు అనుమతిం చాలని చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ తరపు న్యాయవాది వాదించారు. ఎపి, తెలంగాణలో ఎక్కడ కూడా విడుదల కాకుండా సెన్సార్ సర్టిఫికెట్ ను రద్దు చేయాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తరపు న్యాయవాది వాదించారు. గురువారం ఇరు పక్షాల వాదనలు పూర్తయ్యాయి. ఈ నెల 12 న తీర్పును ప్రకటించనున్నట్లు కోర్టు ప్రకటించింది.

గతంలో జరిగిన వాదనలు ఇలా ఉన్నాయి....ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నిర్మించిన వ్యూహం చిత్రాన్ని నిలిపివేయాలని అభ్యర్థిస్తూ నారా లోకేష్ లోకేష్ తరపు న్యాయవాది వాదించారు. సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మ జగన్ అభిమాని అనీ, ఈ విషయం వర్మ పలుమార్లు స్వయంగా ప్రకటించారని, రాజకీయంగా చంద్రబాబును దెబ్బతీసేందుకు రూపొందించిన ఈ చిత్రాన్ని నిలుపుదల చేయాలని వాదనలు వినిపించారు.

చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ తరపు న్యాయవాది వాదనలు ఇవి... సినిమా విడుదలకు అనుమతించాలి... చిత్రం విడుదలను నిలిపివేయడం వల్ల రూ. కోట్లు నష్టం వచ్చిందని. అంతేగాక సంబంధం లేని వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారని నివేదించారు.

## దూసుకొచ్చిన మృత్యువు..

### హైవే సిబ్బందిపై దూసుకెళ్లిన పాల ట్యాంకర్

### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త:** కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ కుటుంబాలను పాల ట్యాంకర్ రూపంలో మృత్యువు కబళించింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి పై టోల్‌గేట్ సమీపంలో రోడ్డు పై పనిచేస్తున్న హైవే సిబ్బందిపై గురువారం పాల ట్యాంకర్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో ఉండవల్లి మండల కేంద్రానికి చెందిన రమేశ్, పుల్లూరు గ్రామానికి చెందిన రాముడు దవాఖానలో మృతి చెందారు. మరో ఇద్దరు కూలీలు గాయాలతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారంతా రోజువారీ కూలీగా పనుల్లో భాగంగా రోడ్డుపై హెచ్చరిక బోర్డులు పెడు తుండగా పాల వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వాహనం నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పాల వ్యాన్ హైదరాబాద్ నుండి కర్నూల్ వైపు వెళ్తుండగా టోల్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపై ఘటన చోటుచేసుకుంది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## సగానికి తగ్గిన పత్తి దిగుబడి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పత్తి పంట దిగుబడి పడిపోవంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారు. పత్తి చేలు పూత, కాత సమయంలో వర్షాలు కురవకపోవడంతో ఆశించిన స్థాయిలో మొక్కల్లో ఎదుగుదల లేకుండా పోయిందని ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఎకరానికి దాదాపు 10 నండి 15 క్వింటాళ్ల మేర పత్తి దిగుబడి వచ్చింది. కానీ ఈ ఏడాది దాదాపు సగానికి పడిపోయింది. ప్రస్తుతం ఎకరానికి 5 నుండి 6 క్వింటాళ్లు మాత్రమే పత్తి దిగుబడి అవుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. మరోవైపు కూలీలకు కిలో పత్తి ఏరడానికి 10 నుండి 15 రూపాయల వరకూ చెల్లించాల్సి వస్తోంది. రోజు వారి కూలికి కట్టియాలంటే 300 రూపాయల నుండి 500 రూపాయల వరకూ ఇవ్వాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఇక సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు 7,020 రూపాయలు చొప్పున మద్దతు ధర ఉండగా, అందుకు అనుగుణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పత్తికి ప్రమాణాలు ఉండటం లేదని వాపోతున్నారు. ప్రైవేటు వ్యాపారులు అయితే క్వింటాలు 5,800 రూపాయల నుండి 6,200 రూపా యల వరకూ కొనుగోలు చేస్తుండటంతో భారీగా నష్టం వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ప్రాజెక్టు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు
### 3 పంప్‌హౌస్‌ల నిర్మాణాలు పూర్తి
### ఇప్పటివరకు రూ. 7,500 కోట్లు ప్రాజెక్టుపై వెచ్చించాం
### ఉపముఖ్యమంత్రి భట్టితో ఫోన్ ద్వారా రూ.70 కోట్లు విడుదల చేయించిన తుమ్మల

**సత్తుపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని వ్యవసాయ, సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ గోదావరి జలాలతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అధికంగా ఉన్న గిరిజనులకు ఈ నీటి ద్వారా పంటలు సాగు చేసుకునే సౌకర్యం కలుగుతుందని తుమ్మల అన్నారు.

సత్తుపల్లి మండలం, యాతాలకుంట సమీపంలోని సీతారామ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ పనులను సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డా. మట్టా రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణతో ప్రాజెక్టు ఎస్.ఇ కె. శ్రీనివాసరెడ్డి వారి సిబ్బందితో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నిర్మాణ పనులను పరిశీలించారు.

అనంతరం మంత్రి తుమ్మల హెచ్.ఇ.ఎస్ కంపెనీ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఇప్పటి వరకు రూ 7500 కోట్లు వెచ్చించి బూర్గంపాడు దగ్గర బిజి కొత్తూరు, ములకలపల్లి మండలంలోని పూసిగూడెం, కమలాపురం వద్ద మూడు పంప్ హౌస్‌లు నిర్మాణాలు పూర్తయ్యాయని, నాల్గవ పంప్ హౌస్ గండుగులపల్లి వద్ద నిర్మాణాలు జరుగుతున్నాయని తుమ్మల అన్నారు. సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్‌కు టెండర్లు పిలవాలని ఈ మెయిన్ కెనాల్ ఎన్ఎస్‌పి ద్వారా వైరా ప్రాజెక్టుకు నీళ్ల నీళ్ల ఇచ్చే అవకాశం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పో యిన భూ నిర్వాసిత రైతులైన దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి మండలాలకు చెందినటువంటి రైతాంగానికి పెండింగ్‌లో ఉన్న రూ. 70 కోట్లను వెంటనే విడుదల చేయాలని, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణి ద్వారా మాట్లాడి విడుదల చేయించారు.

సమావేశంలో సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డా. రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణ, సీతారామ ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాస్‌రెడ్డి, ఇ.ఇ.లు కె. సురేష్ కుమార్, కె. శ్రీనివాసచారి, డి.ఇ.లు చంద్రశేఖర్, మోతీలాల్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి తదతరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పార్లమెంట్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీల ఫోకస్

### వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జిగా మంత్రి కొండా సురేఖ
### పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో తీన్‌మార్ మల్లన్న?
### వరంగల్, మహబూబాబాద్ హస్తగతం కోసం
### అటు పొంగులేటి.. ఇటు కొండా వ్యూహం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** ఫిబ్రవరి మూడో వారంలో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదనే ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పార్లమెంట్‌లో గెలుపు గుర్రాల కోసం కసరత్తు మొదలుపెట్టాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీని దక్కించుకోవడం కోసం పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. గత పట్టభద్రుల ఎన్నికల్లో తీన్‌మార్ మల్లన్న, పల్లా




రాజేశ్వర్‌రెడ్డిల మధ్య నువ్వా నేనా అనే విధంగా తీవ్రంగా పోటీబడ్డ విషయం తెలిసిందే. కాగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఇటీవలనే జరిగిన శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీకి పల్లా రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ తీన్‌మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ పక్షాన భరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాల సన్నాహక సమావేశాలకు తీన్‌మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ సీట్లపై కన్నేసిన ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎలాగైనా సత్తా చాటాలని ప్రణాళికలు రచిస్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 12 లోక్ సభ స్థానాలకు పైగా గెలువాలని యోచిస్తుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సైతం పది స్థానాలపై ఫోకస్ పెట్టి విజయం సాధించాలనే సమాలోచన చేస్తుంది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సైతం పది స్థానాలనైనా గెలువాలని పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌లో జోష్ నింపుతుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా గతంలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఒక నియోజకవర్గం స్టేషన్‌ఘన్‌పూర్‌లో బిఆర్ఎస్ గెలుపొందింది. అదేవిధంగా మహబూబాబాద్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో సైతం ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా భద్రాచలం అసెంబ్లీ స్థానం బిఆర్ఎస్ ఖాతాలో చేరింది. ఈ సారి జరిగే లోక్ సభ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకొనుటకు హస్తం పార్టీ వ్యూహాలు రచిస్తుంది. వరంగల్ లోక్ సభ నియోజకవర్గానికి ఎన్నికల ఇంచార్జిగా మంత్రి కొండా సురేఖను నియమించగా మహబూబాబాద్ పార్లమెంట్ లోక్‌సభ స్థానంతో పాటు ఖమ్మం లోక్‌సభ స్థానానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఇంచార్జిగా సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. కాగా ఇటు వరంగల్ పార్లమెంట్ పట్టు సాధించడం కోసం కొండా దంపతులు దృష్టి సారించారు.

అటు మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రంగంలోకి దిగారు. రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన హస్తం పార్టీకి లోక్‌సభ ఎన్నికలు అగ్నిపరీక్షే అని చెప్పవచ్చు. నిర్మాణాతమ్మకమైన ఓటు బ్యాంకు ఉన్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి హస్తం పార్టీ ఢీకొట్టి ఎక్కువ సీట్లను తమ ఖాతాలో వేసుకొన శ్రీమతి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి టీం ముమ్మర కసరత్తు చేస్తున్నట్లు తెస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో నెల రోజులు పూర్తి చేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన నెల రోజులు పూర్తవ్వగా నెల రోజుల్లోనే ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అభయహస్తం అమలు కోసం ప్రజాపాలన ద్వారా గ్రామాల్లో, గ్రామ సభలు నిర్వహించి ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన విషయం విధితమే ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికి అమలవుతుండగా మరో నాలుగు గ్యారంటీల అమలు కోసం మరో 60 రోజుల్లో పూర్తి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై హారోసా వచ్చినట్లు చర్చ జరుగుతుంది. అటు పరిపాలనలో ఇటు మానిఫేస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో పరిపాలన ప్రజాస్వామిక పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ వస్తుండటం విశేషం. కాగా కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపడానికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి నామినేటెడ్ పదవులను సైతం భర్తీ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా అతి తక్కువ ఓటింగ్ శాతంతో అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ సైతం లోక్ సభ స్థానాలను గెలుచుకోవాలని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటిఆర్, హారీష్‌రావు, గులాభి అధినేత సీఎం కేసిఆర్ సూచనలతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో లోక్ సభ నియోజకవర్గాల వారిగా సమీక్షలు నిర్వహిస్తుండటం ఇటీవల వరంగల్ లోక్‌సభ పరిధిలోని గులాభి శ్రేణులతో పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. అదేతరహాలో బిజెపి సైతం పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టి దూకుడు పెంచింది.

## రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ

### 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 29న పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 11:** తెలంగాణ శాసనమండలిలోని రెండు ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కార్యాలయం వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. జనవరి 18 వరకు నామినేషన్ల స్వీకరణ జనవరి 19న నామినేషన్ల పరిశీలన, 22వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. జనవరి 29న పోలింగ్... అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు.

ఉప ఎన్నికలు వేరుగా ఉండటంతో ఇద్దరు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌కు చేరుకున్నారు. కానీ,కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఎమ్మెల్సీ పదవుల రేసులో చాలా మంది ఉన్నారు. కాగా,అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో వారు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు.

ఈనేపథ్యంలో రెండు స్థానాలకు ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది. సాధారణంగా ఎమ్మెల్సీ పదవి కాలం ఆరేళ్లు. మధ్యలో ఏదైనా సీటు ఖాళీ అయితే ఉప ఎన్నిక నిర్వహిస్తారు. ఇలా చాలా సార్లు జరిగింది. అయితే ఈసారి రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీలు స్థానాలు ఒకేసారి ఖాళీగా ఉన్నాయి. శాసనమండలి సభ్యులుగా ఉన్న కడియం శ్రీహరి,పాడి కౌశిక్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఇద్దరూ డిసెంబర్ 9న తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. వారి పదవీకాలం 30 నవంబర్ 2027 వరకు ఉంది. కానీ వారు ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తర్వాత వీటికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

కానీ ఈసారి వేర్వేరు బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి ఎన్నికలు నిర్వహించడంతో లెక్కలు మారిపో యాయి. ప్రత్యేక బ్యాలెట్ల ద్వారా ఎన్నికలు జరిగితే ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఆధారంగా కాంగ్రెస్‌కు ఈ సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇది బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బే. అందుకే ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. కానీ ఒకటి కంటే ఎక్కువ స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండు వేర్వేరు బ్యాలెట్ పేపర్లు తప్పనిసరి అని కేంద్ర ఎన్నికల సంఘం తేల్చి చెప్పింది.

## ఎంపి అభ్యర్థిగా భిక్షపతినాయక్‌కు ఛాన్స్?

### మహబూబాబాద్ లోక్‌సభ స్థానంపై బిఆర్ఎస్ అధిష్ఠానం సూత్రప్రాయ నిర్ణయం!

**ప్రభాతవార్త, వరంగల్ :** అసెంబ్లీ ఎన్నకల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. సిటింగ్ మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేం దుకు పకడ్బందీగా ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు తెలంగాణ ఉద్యమనాయకుడు బిక్షపతి నాయక్‌ని ఎంపీ అభ్యర్థిగా నిలిపేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక సమీకరణలు, అందరితో సత్సం బంధాలు ఉండడం కలిసి వచ్చే అంశంగా భాస్తున్నారు. ఈ మేరకు గురువారం మానుకోట ముఖ్య నేతలతో తెలంగాణ భవన్‌లో రివ్యూ నిర్వహించారు.

## 9 మంది ఉపాధ్యాయుల సస్పెండ్

### అనుమతి లేకుండా టూర్‌కు వెళ్లారని వనపర్తి కలెక్టర్ ఆగ్రహం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతి లేకుండా విద్యార్థులను ఎడ్యుకేషన్ ట్రిప్‌కు వెళ్లడంతో 9మంది ఉపాధ్యాయులను కలెక్టర్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని బలిజపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు చెందిన 9మంది ఉపాధ్యా యులు పాఠశాలలో లేకపోవడంతో ప్రధానోపాధ్యాయురాలు మంజు లతను ఆరా తీశారు. ఎడ్యుకేషన్ ట్రిప్‌కు వెళ్లడం జరిగిందని వివరణ ఇచ్చారు.


**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad.

**O.A. No. 377 of 2023**

Between:
M/s. YES Bank Ltd ...Applicant
And
Jarupalavath Ramesh ....Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Mr. Jarupalavath Ramesh**, Plot No. 60, NTR Nagar, Gopanapally, Ranga Reddy, Hyderabad-500046.
**PERMANENT ADDRESS:**
**Mr. Jarupalavath Ramesh**, H. No. 3-90, Chandru Thanda, Jadcharla Chinna Adiryal, Mahabubnagar, Telangana - 509408.
**CO-APPLICANT: Mr. Orugu Subrahmanyam, S/o. Mr. Orugu Krishna Reddy**, 17-35/A11, Flat No. 301, Sri Nagar Colony, Saroornagar, Hyderabad-500060. ..... Defendants

Please take the summons in the above **O.A No 377 of 2023** filed by the Applicant for Recovery of Money **Rs.23,80,594.84/- (Rupees Twenty Three Lakhs Eighty Thousand Five Hundred Ninety Four and Eighty Four Paisa Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Paper Publication in **VARTHA**, Telugu daily newspaper and posted matter to **19/02/24**.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendant are directed as under: (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted. (ii) To disclose particulars of 'properties or assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the original application. (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties. (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course or the business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal. (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are hereby required to show cause on **19/02/2024 at 10:30 AM** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default of application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **03rd of January 2024.**

(By order of the Court)
Sd/- Registrar,
Debts Recovery Tribunal-II, Hyderabad

వార్త


పొరపాట్లకు పరిష్కారం
వాటిని మరిచిపోవడమే.

- సైరన్

# కాలుష్య కోరల్లో నగరాలు

ఊదురుగొట్టడం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టడం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు తీసుకువస్తూ ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్య కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్య కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. జీవించే హక్కు కల్పించాల్సింది దిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తీసుకువచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా ఊహించని రీతిలో విస్తరించిపోతున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగానికిపైగా నగరాల్లో నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల్లో మరింత పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు,మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అవి ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారత దేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28కోట్లు ఉండగా, ఇప్పుడది 45 కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణనవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్ యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేక పోతున్నాయి.భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఢిల్లీ,చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఒక ప్రైవేట్ సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణ గాలి నాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పు, చెత్త నిర్వహణ ప్రాతిపదికపై ఈ సర్వే చేశారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపు తున్నవి. ముఖ్యంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరులకు ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందని హెచ్చ రించింది. చెన్నై, కోల్‌కతా, ముంబయిల్లో వాహన కాలు ష్యం తీవ్రంగాఉంది. తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో చేరినట్లు ఆ సర్వేలో బయటపడింది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంలో హైదరాబాద్ అగ్ర స్థానంలో ఉంది. నిర్మాణ రంగంవల్ల పీల్చేగాలిలో అధిక శాతం దుమ్ము ధూళి చేరుతుండడం వల్ల ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగామారింది. హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యంతోపాటు నీటి కాలుష్యం కూడా తోడుకావడం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగర శివార్లలోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూ అదుపు లేకుండాపోతున్నది. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతమంతా కాలుష్య కాసారంలో కొట్టుకమిట్టాడుతున్నది. కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత జటిలం అవుతున్నది. కాలుష్య కాసారాలుగా మారిన చిన్ననీటి వనరుల్లో చేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందుజలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవజీవనం కూడా ప్రశ్నార్థకం గా మారుతున్నది.హైదరాబాద్‌లోనేకాదు అటు విజయ వాడ, విశాఖపట్నం, గుంటూరు, తదితర ఆంధ్ర ప్రదేశ్ లోని పట్టణాల్లోని పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకు లను వాయు, నీటికాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్న మైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచు కొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో 39 నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు ప్రక్రియల్లో అర్థవం తంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథం లో పయనించడం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజాగా వెల్లడించిన అభిప్రాయాలను పాలకులు అర్థం చేసుకోవాల్సిన తరుణమిది.

> పనిచేసే తత్త్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.



హెన్రీఫోర్డ్

> పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరుక్కురళ్

## ప్రజావాక్కు



### ఎన్నికల కోసమే

కాశ్మీర్‌లో పౌరుల కాల్చివేతలు ఇంకాకొనసాగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో ఎన్నో ఘోర ఘటనలు జరిగాయి. వాటిని తలుచుకుంటే ఇప్పటికి హృదయం ద్రవించిపోతుంది. మహిళలపై అత్యాచారాలు, దాడులు, నేరాలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా జరుగుతున్నాయి అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఉత్తరప్రదేశ్. దేశ రాజధానిలో ఎమ్‌పిలకి మంత్రులకే రక్షణ లేదు. గతంలో ఎన్నడూలేనివిధంగా రూపాయి విలువపతనమయింది. అప్పులు పెరిగాయి. ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికంవంటి సమస్యలను పరిష్కరించలేని నేతలవల్ల దేశానికి అపఖ్యాతికలుగుతోంది.కార్పొరేట్ శక్తులు దేశాన్ని శాసిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న దేశానికి వికసితభారత్ అని ఎలాఅంటున్నారు.వికసిత భారత్ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారు. మోడీ హ్యాట్రిక్ కొట్టాలనే కదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నైతిక విలువల పతనం

నేడుసమాజంలో నైతికవిలువలు చాలావరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు,ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్ట మొచ్చినట్లు వాళ్లు ఉంటున్నారు.ఒక ఇంట్లో ఉండేవారు సెల్‌ఫోన్లతో మాట్లాడుకోవాల్సిన పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరా మామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.వీరప్రసాద్, విశాఖపట్నం

### ప్రధానిని గౌరవించాలి

రాజకీయ కురవృద్ధుడు, శరత్‌పవార్ మాల్దీవ్స్ విషయంలో అత్యంత కీలకవ్యాఖ్యలుచేస్తూ భారత ప్రధాన మంత్రి మోడీపై ఇతర దేశాల వారు ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా దేశ ప్రజలు అంగీకరించరని, దేశ ప్రధానిని గౌరవిస్తామని చెప్పటంవారి అత్యంత హుందాతనం తెలుపుతుంది. దేశంలో రాజకీయ పరంగా మోడీని విమర్శించినా అది దేశ నాయకులకు పరిమితం. అంతేకానీ ఇతర దేశస్తులుప్రధానమంత్రిని విమర్శించడం దేశ వాసులు సహించరు.ఎంతో రాజకీయ అనుభవంఉన్న శరద్‌పవార్ నుండి ఇతర నాయకులు నేర్చుకోవలసినది చాలా ఉంది. ప్రతి పౌరుడు ప్రధానిని గౌరవించాలి.

- డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రత్యామ్నాయాలు వాడాలి

మనదేశంలో యేటా సుమారు 3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి.ప్లాస్టిక్ భూమిలోకలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అన్నదాతల ఆవేదన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18జిల్లాల్లో 9లక్షల ఎకరాల్లో ఈసారి రైతులు మిర్చి పంటను సాగు చేశారు. గత సంవత్సరంలో మిర్చి పంటకు మంచి ధర ఉండడంతో ఈ యేడాది అన్నదాతలు ఎక్కువ ఆసక్తి కనబరచి సాగు చేశారు. అయితే ఈ పంటకు గత కొంతకాలం నుంచి నల్లతామర, ఆకుముడత, వేరు తెగుళ్ల ఉధృతి వల్ల పూత దెబ్బతిని కాయలు రాలిపోతున్నాయి. వీటి నివారణకు మార్కెట్లో దొరుకుతున్న మందులను వాడినా ఫలితం లేకుండా పోతోంది. వీటికి సంబంధించి నిర్దిష్ట పురుగు మందులు లేకపోవడంతో ఇతర పంటలకు వాడుతున్న వాటినే రైతులు వినియోగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీలు లాభాల కోసం నాసిరకం ఎరువులు, మందులు బాగా పనిచేస్తాయంటూ కర్షకులకు అంటగడుతున్నారు. కావునా నాణ్యమైన ఎరువులను అందించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వండి

తెలంగాణ రాష్ట్రంలో రెండో మల్టీజోన్‌లో జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 750 గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉండటం శోచనీయం. మార్చి నెలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నా ఈ పోస్టుల భర్తీ కీలకం. అదీగాక అనేక మంది ఉపాధ్యాయులు సర్వీస్ కాలంలో ఎలాంటి పదోన్నతి పొందకుండానే మార్చి నెల నుండి రిటైర్ అవ్వబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక విద్యాశాఖలోనే ఇలాంటి పరిస్థితి ఉంది. కొత్త ముఖ్యమంత్రి హెడ్‌మాస్టర్‌ల పదోన్నతులు ఇచ్చి విద్యావ్యవస్థను కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటర్నెట్ వైపరీత్యాలకు రాబోయే తరం బలి!

**టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరింపులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్సహించాలి.**

తరిగొప్పుల విఎల్లెన్ మూర్తి

సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవి ప్రయోజకులు కావాలని కోరుకుంటారు. పిల్లలు బాగా చదవాలంటే పిల్లల ముందు భార్యాభర్తలు ఎప్పుడూ తగువులాడకోకూడదు. పక్కింటి, బంధువుల పిల్లలు చదివేస్తున్నారని పిల్లల్ని నిందించడం ముందుగా మానుకోవాలి. పిల్లల్ని కంట్రోల్ చేయలేకపోతున్నామనేది తల్లిదండ్రుల ఫిర్యాదు. నిజమే వాళ్ల సందేహాలు, సమస్యలూ, అవసరాలూ, అల్లర్లూ, ముద్దుముచ్చట్లూ ఒకటా రెండా. తీర్చేకొద్దీ ఇంకా పుట్టుకొస్తుంటాయి. ఆట వస్తువులతో ఆడుకునే వయసు దాటిన తర్వాత పిల్లలకు తమ చుట్టూ ఉన్న ఇతర వస్తువుల మీదకి దృష్టిపోతుంటుంది.పెద్దవాళ్లు వద్దన్న కొద్దీ ఆ వస్తువులను ఆపరేట్ చేయాలన్న ఆసక్తి పెరుగుతుంటుంది. ఇంట్లో ఉండే టీవీ, డివిడి ప్లేయర్లు, వాల్‌క్లాక్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఇంకా ఇతర ఖరీదైన వాటి మీదకి పిల్లల దృష్టి మరలుతుంటుంది. పెద్దవాళ్లకి తెలియకుండా ఆ వస్తువుల్ని కదలించి అటూ ఇటూ తిప్పి ఆపరేట్ చేసి ఆనందించాలనుకుంటారు. ఈ పరిస్థితుల్లో పిల్లల మీద కోప్పడి ప్రయోజనం లేదు. అలాచేస్తే పేరెంట్స్ ఇంట్లో లేనప్పుడు పిల్లలు ఆ పనే చేస్తారు. కాబట్టి వారి ఆసక్తిని గమనించి పనికిరాని, పాడైపోయి, పక్కన పడేసిన కొన్ని వస్తువుల్ని వారి ముందు ఉంచి ఆ భాగాలను సరిగా అమర్చే పనిని పిల్లలకు అప్పగించాలి. పిల్లల్ని స్కూళ్లో చేర్పించి బుక్స్ కొనిచ్చి, ఫీజులు కట్టేయడంతో పేరెంట్స్ పని అయిపోయినట్లు కాదు. పిల్లలు ఎలా చదువుతున్నారో కూడా తెలుసుకుంటూ ఉండాలి. రోజూ ఓ గంటసేపైనా పిల్లల్ని దగ్గర కూర్చోపెట్టుకుని చదివించడం అవసరం. చిన్నారుల చదువును తల్లి, పెద్ద పిల్లల చదువును తండ్రి ఎప్పుడూ పర్యవేక్షిస్తుండాలి.ఆటల వల్ల పిల్లల్లో పరిచయాలు పెరుగుతాయి. ప్రవర్తనలో సర్దుబాటుతత్వం అలవడుతుంది. జయాపజయాలు అలవడుతాయి. అప్పుడప్పుడూ పెద్దలు కూడా పిల్లలతో కలిసి ఆడటం వల్ల పిల్లలకు, పెద్దలు మరింత దగ్గరవుతారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న శక్తిని ఆటల ద్వారా చైతన్యవంతం చేస్తే వారు క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. పిల్లల చేతికి స్మార్ట్‌ఫోన్ ఇస్తే డ్రగ్స్ ఇచ్చినట్టే అంటున్నారు నిపుణులు. స్మార్ట్‌ఫోన్‌లు తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారింది. పిల్లలని మొబైల్ నుంచి దూరంగా ఉంచడానికి నానాయాతనలు పడుతున్నారు. పేరెంట్స్, శారీరక, మానసిక ఎదుగుదలకు మొబైల్‌ఫోన్లు అడ్డంకిగా మారుతున్నాయి. చాలా మంది పిల్లల్లో చాక్లెట్ వ్యసనం కంటే స్మార్ట్‌ఫోన్‌ల వ్యసనమే ఎక్కువగా ఉంది. ఇంటర్‌నెట్‌లోని అశ్లీల సాహిత్యం, అశ్లీల చిత్రాలు, వీడియోలను పరస్పరం స్మార్ట్‌ఫోన్ల ద్వారా షేర్ చేసుకోవడం ప్రైమరీ స్కూల్ పిల్లల్లో కూడా పెరుగుతోంది.ఈ విషయమై ఎంతో మంది ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్లల్లో ఆన్‌లైన్ ఉపద్రవాల గురించి సరైన అవగాహన కలిగించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంటున్నారు. ఇంటర్నెట్ సోషల్ మీడియాలు అందిస్తున్న సౌకర్యాలను పిల్లలు తమ విద్యాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలి.



అదే సమయంలో ఇంటర్నెట్‌లో గల పలు ఆకర్షణలు,వాటి వలన కలిగే దుష్పరిణామాల గురించి కూడా పిల్లలు అవగాహన కలిగి ఉండాలి. పెరుగుతోన్న టెక్నాలజీ ఆధారంగా చదువుకోవడానికి సరికొత్త పద్ధతిలో ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఇంటర్నెట్ సౌలభ్యం ఉందంటే కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రపంచాన్ని చూడ్డం, చుట్టేయడమే. పిల్లలు ఇంటర్నెట్‌లో సెర్ఫింగ్ బాగా ఇష్టపడతారు. దీన్నే అలుసుగా తీసుకుని, కౌమారదశలో ఉన్న పిల్లలు చెడు మార్గాల వైపు వెతుకులాట మొదలుపెడుతున్నారు. ఇంటర్నెట్‌లో విభిన్న సైట్స్‌ను చూడ్డంవల్ల ఒక్కోసారి వారికి తెలియకుండానే కొత్త కొత్త వెబ్‌సైట్స్ వచ్చేస్తుంటాయి. కొన్ని ప్రకటనల వల్ల పిల్లలు వారికి తెలియకుండానే రహస్యమైన ప్రపంచానికి ఆకర్షితులవుతున్నారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగితేలడం, ఆన్‌లైన్ పోర్నోగ్రఫీ వంటి ఇంటర్నెట్‌లో గల అభ్యంతరకర విషయాలు పిల్లల దృష్టి మళ్లించి వారిలో తమ పట్ల ఇతరుల పట్ల అవాంఛనీయ ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. తరగతి గదుల్లో పిల్లలు నడిపే సెక్స్టింగ్ వ్యవహారం టీచర్లకు పెద్ద తలనొప్పి అయిందని 'ది నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఉమెన్ టీచర్స్' అనే టీచింగ్ యూనియన్ అంటోంది. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు తమని కూడా వేధిస్తున్నారని కొందరు టీచర్లు ఫిర్యాదు చేస్తున్నారు కూడా. తాము చేసిన సగంపైగా ఫిర్యాదులపై ఇప్పటిదాకా ఎలాంటి స్పందన రాలేదని ఆ టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్లూవేల్ ఛాలెంజ్, పోకెమాన్ గో, పబ్‌జీ ఇవన్నీ పేరుకు ఆన్‌లైన్ గేమ్స్.కానీ మనుషుల ప్రాణాలు తీస్తున్న గేమ్స్ అని గ్రహించలేకపోతున్నారు. ఆటలో గెలవలేదని ఒత్తిడికి గురవుతున్నారు. అనుబంధాలను విస్మరిస్తున్నారు. హత్యలు కూడా జరుగుతున్నాయంటే ఆటలు ఏవిధంగా అడిక్ట్ చేస్తున్నాయో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల క్రీడల్లో 60 శాతం యువత నిత్యం గేమ్స్‌లలో మునిగిపోతున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన సంకేతమని నిపుణులు భావిస్తున్నారు. మనకు అవసరం లేని సైట్స్‌ను బ్లాక్ చేయడానికి మార్కెట్లోకి కొన్ని సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ సాఫ్ట్‌వేర్‌లు యాంటీ వైరస్‌లా పనిచేస్తాయి. అలాంటి సాఫ్ట్‌వేర్‌లను పోర్న్ సైట్స్‌ను బ్లాక్ చేసేందుకు ఉపయోగిస్తారు. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసారన్న విషయం తెలియకుండా చేస్తుంది ఈ సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ కేవలం సైట్‌ను బ్లాక్ చేయడమే కాదు, ఇంటర్నెట్‌లో ఏం చూశారు, ఏం చేశారు అన్న విషయాలన్నింటినీ సేవ్ చేసి పెడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఎవరెవరితో ఏమేం చాట్ చేశామో చూపిస్తుందట. ఎంతసేపు కంప్యూటర్‌ను ఉపయోగించామనే విషయాలను కనిపెట్టడమే కాకుండా వాటన్నింటిని సేవ్ చేస్తుంది. టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరింపులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్సహించాలి. ♦

# భారత్ -మాల్దీవుల వివాదానికి కారణాలు..

జాజుల దినేష్

మాల్దీవుల్లోని 'మాల్' అనే పదం మలయాళ పదం 'మాల' నుంచి వచ్చింది. మాల్దీవులలో 'మాల్' అంటే దండ.దీవ్ అంటే ద్వీపం.1965లో బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఇక్కడ మొదట్లో రాచరికం ఉంది. అయితే 1968 నవంబర్‌లో రిపబ్లిక్‌గా మారింది. మాల్దీవులు భారతదేశానికి నైరుతిలో ఉంది.కొచ్చి నగరం మాల్దీవులకు దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం. మాల్దీవులు మాల్దీవుల వైశాల్యం 300 చదరపు కిలోమీటర్లు. అంటే పరిమాణంలో ఢిల్లీకంటే దాదాపు ఐదు రెట్లు చిన్నది. మాల్దీవుల జనాభా దాదాపు ఐదు లక్షలు. మాల్దీవులలో దివేహి, ఇంగ్లీష్ మాట్లాడుతారు. ఈ దేశ ఆర్థికవ్యవస్థ టూరిజంపై ఆధారపడి ఉంది. ఇక్కడి దీవుల ఆర్థికవ్యవస్థ కూడా పర్యాటకంపై ఆధారపడి ఉంటుంది. జనవరి 5న ప్రధాని నరేంద్ర మోడీ ఒక అందమైన బీచ్‌లో తన చిత్రంతోపాటు 'తమలోని సాహిసికుడిని ఆలింగనం చేసుకోవాలనుకునే వారికి, లక్షద్వీప్ మీ జాబితాలో ఉండాలి' అనే క్యాప్షన్‌తో కూడిన పోస్ట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షద్వీప్‌లోని మంత్రముగ్ధులను చేసే బీచ్‌ను ప్రదర్శించే అందమైన పోస్ట్ ఇంటర్నెట్‌ను తుఫానుకు గురిచేసింది. అనుకొని విధంగా, సాధారణం పోస్ట్ మాల్దీవులు, భారతదేశం మధ్య వివాదాన్ని రేకెత్తించింది. వివాదానికి కారణం మాల్దీవుల్లోని యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందినముగ్గురు డిప్యూటీ మంత్రుల ప్రతికూల వ్యాఖ్యల వెనుక ఉంది. అంటే మల్షా షరీఫ్, మహ్జుమ్ మజిద్, మర్యమ్ షునా ప్రధాన మంత్రి ఇటీవల లక్షద్వీప్ దీవులు, భారతదేశ పర్యటన గురించి మర్యిమ్ షుయినా ట్విట్టర్ వేదికగా ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ ద్వారా భారతదేశానికి ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలను లింక్ చేశారు. అదనంగా ఆమె సహచరులు ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని లక్షద్వీప్ పర్యటన వాస్తవానికి పర్యాటకాన్ని సవాలు చేసే ఉద్దేశ్యంతో ఉందని అన్నారు. భారత ప్రధాని పోస్ట్ షోషల్ మీడియాలో విపరీతమైన ప్రజాదరణ పొందిన తరువాత, భారతీయ క్రీడాకారులు, వ్యాపార వ్యవస్థాపకులు, ప్రముఖ ప్రముఖులు భారతీయ దీవుల అందం గురించి, వారు అక్కడ ప్రయాణించడానికి ఎలా ఆసక్తిగా ఉన్నారనే దాని గురించి వ్యక్తం చేశారు. ఇంకా భారతదేశం మాల్దీవుల మధ్య వివాదం, ప్రధానమంత్రి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ జనాదరణ




కారణంగా చాలా మంది భారతీయులు మాల్దీవులకు వెళ్లాలి అనుకున్నవారు, వాస్తవానికి ఆ దేశానికి తమ హాలిడే బుకింగ్‌లను రద్దు చేసుకున్నారు. మిస్ కాకుండా ప్రజలు తమ రద్దు స్క్రీన్‌షాట్‌లను కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూభారత్‌కు, ప్రధానికి మద్దతుగా నిలుస్తున్నారు. దేశంలోని ప్రసిద్ధ ట్రావెల్ సర్వీస్ పోర్టల్ బ్లూ స్టార్ ఎయిర్ ట్రావెల్ సర్వీసెస్ డైరెక్టర్ మాధవ ఓజా మాట్లాడుతూ మాల్దీవుల పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది. వారికి భారతదేశం పట్ల దేశభక్తి ఉందన్నారు. భారతదేశం నుండి 8 విమానాల ద్వారా ప్రతిరోజు సుమారు 1,200-1,300 మంది మాల్దీవులకు వెళుతున్నారని మాధవ్ ఓజా చెప్పారు. తాజా వివాదం తర్వాత దృష్టాంత్యాన్ని పరిశీలిస్తే దాదాపు 20 నుంచి 30శాతం మంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నారు. దేశంలోని రెండవ అతిపెద్ద ట్రావెల్ బుకింగ్ యాప్ ఈజ్ మైట్రిప్ మాల్దీవులకు ట్రావెల్ బుకింగ్‌లను తీసుకోవడం ఆపివేసింది. పోర్టల్ సహా వ్యవస్థాపకుడు మాట్లాడుతూ మేము మా దేశంతో పాటు మా ప్రధాన మంత్రికి కూడా అండగా ఉంటామని తెలిపారు. ఇకపై మాల్దీవుల కోసం ఎటువంటి బుకింగ్ ప్రారంభించబోమన్నారు. మాల్దీవులు-భారత్ మధ్య వివాదాస్పద వాతావరణ నెలకొన్న వేళ చైనా తన దుష్టబుద్ధిని బయటపెట్టింది.మాల్దీవుల అంశంలో భారత్‌పై మరోసారి విమర్శలు గుప్పించింది. ఆసియా దేశాల మధ్య దౌత్యసంబంధాల్లో భారత్ మరింత ఓపెన్‌మైండెడ్ (విశాల దృక్పథంతో) ఆలోచించాలని విమర్శలు చేసింది.డ్రాగన్ కన్ను ఎప్పుడు భారత్ మీదనే. అటు పాకిస్థాన్‌నీ ఎగేసి కయ్యానికి కాలు దువ్వుతుంది. సందు దొరికితే ఎట్లా భారత విషయంలో దురదామా అని చూస్తుంది. ఇప్పుడు మల్దీవుల విషయంలో మరోసారి చైనా వక్రబుద్ధి కనబరించింది.మాల్దీవుల్లో గత సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి భారత్ మాల్దీవుల మధ్యసంబంధాలు దెబ్బతిన్నాయి. ఈయనకు ముందు వరకు మాల్దీవులు భారత్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకున్నాయి.కానీ మయిజ్జు అధికారంలోకి వచ్చాక మాల్దీవులకు చైనాతో సాన్నిహిత్యం ఎక్కువైంది. ఆ దేశంలో చైనా పెట్టుబడులు పెట్టి తనప్రభావాన్ని విస్తరిస్తోంది.అధ్యక్షునిగా పదవి చేపట్టిన వెంటనే ఆయన మొదట చైనాకే పర్యటించారు.భారతీయులలో తమ దేశం పట్ల ప్రేమ, మాల్దీవులపై ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. అయితే దేశభక్తితోపాటు ప్రధానమంత్రి పట్ల ఉన్న గౌరవం కారణంగా ప్రజలు భుజం, భుజం కలిపి నిలబడి ఉన్నారు. ♦

# యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద



పరిమి శ్యామల రాధాకృష్ణ

నేటి యువతకు ఆయన విజ్ఞత, ఇతరుల కాష్టనిష్టూరములను గ్రహించే శక్తి. ఆయన జగత్తును వీక్షించిన రీతి ఎంతో ఉపయుక్తములు! అందుకే జాతీయ యువత దినోత్సవంగా జనవరి12వ తేదీ ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జరుపుకోవడం ఆనవాయితీ. అతడొక తత్వవేత్త, గొప్ప వక్త, ఉగ్రమైన దేశభక్తికలవాడు. ఎన్నో 'యిజములు' పుట్టుకొస్తున్న నేడు యువతలో ఆ దేశభక్తిని రగిల్చి, తమ జీవిత పర్యంతము సమాజ సేవకే ఉపయోగించమంటూ తన శిష్యులను ఉత్సాహపరిచారు. ఈ వివేకి,జ్ఞాని భగవంతుణ్ణి కనుగొనే నవ్యనూతన మార్గాన్ని ఆకలి, పేదరికంతో అలమటిస్తున్న దళితుల, అణచివేయబడ్డ వారికి సేవచేయడం ద్వారా మాధవసేవగా దైవాన్ని సాక్షాత్కరింపచేసుకున్న జ్ఞాని. అతిపిన్న వయస్సునుండే మతం, ఆధ్యాత్మికతల పట్ల మొగ్గుచూపించేవారు. బ్రిటిష్ ఇండియా సమయంలో భారత దేశ విస్తృత పర్యటనంతో మానవాళి జీవన స్థితిగతులను మొట్టమొదట సమాచారాలను గ్రహించి,అట్టి పరిస్థితికి చింతించి యుఎస్ చేరుకొని మనమంతా విని, చూచినంతగా ముచ్చటపడిన ఆ సర్వమత సమావేశంలో అమెరికా సోదర సోదరీమణులారా అన్నసంబోధన వారి చెవుల్లో దివ్యసంబోధన కాగా లేచినిలబడి, మూడు నిమిషాల పర్యంతముపైగా ఆగని కరతాళ ధ్వనులతో మార్మ్రోగించి ఆ అమూల్య ఆదివ్యముహూర్తాన మన హిందుత్వాన్ని అమెరికాలో ప్రభావితంగా పరిచయం చేసిన ఆ యువత స్ఫురద్రూపిని ఆనాటి అమెరికా పత్రికలు 'దివ్య హక్కుగల వక్త. నిస్సంశయంగా పార్లమెంటులో అతి ఉత్కృష్టమైన వ్యక్తి' అని వర్ణించి శ్లాఘించారంటే నేడే కాదు, తరతరాల యువకిశోరుల శరీర వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయనేనే అతిశయోక్తి కాదు సుమా! ప్రతి మనిషిలో ఏదో ఒక శక్తి, కళ దాగివుంటుంది. నేటి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం నేడు అంతరిక్ష యానం, చంద్రమండలంలో పాదములు మోపడం లాంటి అపురూపమైనవి మేధో మథనంతో మనిషి విశ్వంలో నిగూఢమైన వానిని ఛేదిస్తుండగా నేటి యువత తమలోని శక్తిని గ్రహించి తమ యువత వనరులను అనౌచిత దారులవెంటపోక ఒక బెంగాలు వాని నరేంద్రనాథ్ దత్తా శారీరక వ్యాయామాలు, స్పోర్ట్స్ ఆటల్లో ఇండియన్ క్లాసికల్‌లో కూడా తర్ఫీదు పొంది శరీర ధార్ఢ్యతను సంతరించుకున్న యువ కిశోరుడు. 'లెమ్ము లేలెమ్ము, ఉత్సాహం పుంజుకో! సోమరితనం నుండి మేల్కొనుము! నీ లక్ష్యం చేరేవరకూ నెరవేరేవరకూ ఆగకు. ఆగొద్దు.ఈ చిరస్మరణీయ చిరుపదసముదాయంతో సందేశంజగత్తులోని నిద్రమత్తులాంటి సోమరితనాన్ని పోగొట్టే హెచ్చరిక. సర్వమత సమ్మేళంలో యువశక్తిలా ఎదిగి, భారతీయ సంస్కృతి అనే జెండాను విదేశంలో ఎగురవేసి దేశభక్తికి చిరునామా వంటి వివేకానందుల జీవిత పర్యంత సంఘటనలన్నీ యువత ప్రేరణకు మూలమంటే అతిశయోక్తికానేరదు.నరేంద్రుని ఐస్పాన్‌శక్తి బహుపెద్ద



నేడు స్వామి వివేకానంద జయంతి

ది. అంటే చదవడంలో గొప్పస్పీడ్ కలవాడు.అతని అద్భుత జాపక శక్తికి జోహారులు. 40 శాతం యువతలో మన భారత మాతబిడ్డల్లో కొందరిలోనైనా ఈ శక్తి లేకపోదు.తల్లిదండ్రులు ఇంట, బడిలో ఉపాధ్యాయులు చిన్నతనంలోనే గుర్తించి సానపెట్టగలిగితే నరేంద్రుని చిన్న తమ్ముళ్లు కాలేరా? ఒకసారి వివేకానందులు సర్ జాన్‌లుబ్‌బుక్ రచించిన కొన్ని గ్రంథాలను గ్రంథాలయాధికారి నుండి వేడుకొని, ఇంటికి తీసుకెళ్లి, మరునాడే తిరిగి ఇచ్చిన అతన్ని లైబ్రేరియన్ ఆ పుస్తకంలోని కొన్నింటిని సంగ్రహముగా చెప్పగలిగిన అతడు ఆ పుస్తకాలను ఒక్కరోజులో చదవగలిగాడన్న నిజాన్ని గ్రహించి అతని సత్యసంధతకు పఠనావేగానికి, శ్రుతిధారకు ముగ్ధుడయ్యారట. నేటి తరానికి ఇది చాలా అవశ్యకం. అంతటి పఠనావేగం మాటటుంచి పుస్తక పఠనాసక్తికి ఇంచుమించు డిజిటల్ సాంకేతికత పిల్లల్లో స్వస్తి చెబుతున్నది. గ్రంథాలయానికి దారి మరిచి మొబైల్ హస్తభూషణమవుతున్న యువత గ్రంథాల నుండి నేర్చుకోవలసింది ఎంతో ఉందని అది తమ వ్యక్తిత్వానికి సుభూషణమని, అలనాడు వివేకానంద లుబ్‌బుక్ రచనలు చదవడంలో అంతరార్థం ఉంది. జ్ఞానం, సారం, సాహిత్యాభిలాష, 'సమస్త నేస్తం పుస్తకం' పుస్తకాన్ని మించిన నిజస్నేహితులుండరు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో' అన్న కందుకూరి విరేశలింగం మాటలు చెవికెక్కాలి. పదజాలం, కమ్యూనికేటివ్ స్కిల్స్‌కి పుస్తకపఠనం దోహదముకాదా? కేవలం పాశ్చాత్యులకే వర్తించే ఈసొటరిజం తన సొంతం చేసుకున్నారు వివేకానంద. మానవాళికి సేవఅంటే స్వార్థరహితంగా ఉండాలని ఆయనభావన. మనదేశం అవిద్యావంతులతో ఉండడమే కాకుండా వాస్తవానికి భారతదేశం విశ్వానికే గురువని గ్రహించేలా చేశారు.యువత ఇనుపకండరాలు.ఉక్కునరాలు కావాలి.ప్రోత్సహిస్తే ప్రేరేపితులు కాగల యువత మనవారు అన్నారు. తన దేశానికి సేవ చేయాలన్నా తపన, ఆత్మాభిమానం, ఆత్మ విశ్వాసంలోని శక్తి, వ్యక్తి స్వీయశ్రమ,సమర్థత, కౌశల్యాలను పోషించేత్యాగనిరతి, శీల నిర్మాణానికి అవశ్యకం.మరి నేటి అల్లకల్లోల సమాజ ప్రతికూల లక్షాలు సంఘవిద్రోహక చర్యలకు పాల్పడి తమ యువత వనరులు దేశ అభ్యుదయానికి కాక, అధోగతికి మరలకుండా ఆత్మపరిణతికి అనుకూల ప్రవృత్తులు, మంచి ఆలోచనా విధానం, సరైన అవగాహనాశక్తి అన్నింటిని మించి ప్రకృతితో సమానమైన సహజత్వం గల జీవన సరళి కావాలి.యువత తమ జీవితానికి ఒక అర్థం, పరమార్థం పుణికిపుచ్చుకునే వ్యక్తిత్వం పెంచుకుని భావితరాలకు మార్గదర్శకాలు కావాలని, అట్టినూరుగురు యువతను నాకందిస్తే దేశ తలరాతను మార్చివేయగలనంటూ ఆశించి 'టన్నుల కొద్దీ మాట్లాడాలి' అని అనుకోకండి సాహసించి మంచి కార్యము తలపెట్టండి అని ఆయన స్నేహసాంగత్యమును చవిచూచిన సోదరి నివేదిత.'మేము నిష్క్రమించిన తరువాత ఆయన సందేశం,మహత్కార్యము కాల గర్భంలో కలసిపోనీక, పాశ్చాత్య దేశాల వైఖరినే ఆమూలాగ్రంగా మార్చివేసిన ఆయన సంస్కృతిని భారత యువకులు 'మందలో ఒకరిగా కాక, వందలో ఒకరిగా ఆయనలా ఉండడానికి యత్నించు అన్నారు నివేదిత. స్వామివివేకానంద మరోమారు పశ్చిమదేశాల పర్యటన 1900లో ముగించి4 జులై 1902న ఆయన నిర్యానదినం బేలూర్ మఠంలో తనగదిని చేరి, తనను ఇక ఇబ్బంది పెట్టవద్దని కోరుతూ ధ్యాన్యంచేస్తూ పరమపదించడం విషాదం.♦

# అయోధ్య రామునికి అరుదైన కానుకలు

## 2100 కిలోల గంట, 1100 కిలోల దివ్వె, 108 అడుగుల అగర్‌బత్తిల రాక

**అయోధ్య, జనవరి 11:** ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ట కార్యక్రమాల తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ బాలరామునికి కానుకలు వెల్లువలా వస్తున్నాయి. భారత్‌నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రవాసభారతీయులు కానుకలు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 2100 కిలోల బరువున్న గంటను పంపించారు. అత్యంత పెద్దదయిన జ్యోతిని కూడా పంపించారు. ఈ జ్యోతి దివ్వె బరువు 1100 కిలోలుగా చెపుతున్నారు. అలాగే బంగారపు పాదరక్షలు, పది అడుగుల ఎత్తున్న తాళం, తాళం చెవులు, ఒక భారీ గడియారం కూడా వచ్చాయి. ఎనిమిది దేశాలనుంచి ఈ ప్రత్యేక బహుమానాలు రామ్ మందిరానికి వచ్చాయి. 22వ తేదీ దేవాలయంలో శ్రీరాముని విగ్రహప్రతిష్ట జనరంజకంగా జరుగుతున్నందున దేశ విదేశాల నుంచి ఏడువేలమందికిపైగా అతిథులు కూడా వస్తున్నారు. వీరందరికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా వసతిఏర్పాట్లు పూర్తిచేసారు. ప్రారంభోత్సవం రోజుననే వీటిని వినియోగించాలని కళాకారులు కోరుతున్నారు. మూడువేలకుపైగా బహుమతులు రామునికోసం సీతాదేవి జన్మస్థలం నేపాల్‌లోని జనక్‌పూర్‌నుంచి వచ్చాయి.

వెండి పాదరక్షలు, ఆభరణాలు, దుస్తులు వీటిలో ఉన్నాయి. సుమారు 30 వాహనాల్లో జనక్‌పూర్ ధామ్ రామజానకి దేవాలయంనుంచి నేరుగా అయోధ్యకు వచ్చి చేరాయి. అలాగే అయోధ్యకు ఇటీవలే శ్రీలంక బృందం కూడా వచ్చింది. అశోక్‌వాటికనుంచి ప్రత్యేక బహుమతిని తెచ్చింది. రావణలంకలో సీతాదేవిని దాచిన అశోకవాటిక శిల్పాన్ని తీసుకునివచ్చారు. దేవాలయం మొదటిదశ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ప్రధానిమోడీ ఈనెల 22వ తేదీ సంప్రోక్షణ కార్యక్రమంలోకూడా పాల్గొంటారు. ప్రారంభోత్సవ వేడుకతోపాటు దేవాలయ అధికారులు లెక్కలేనని బహుమతులు కూడా అందుకున్నారు. 108 అడుగుల పొడవున్న అగర్‌బత్తిని కూడా తీసుకున్నారు. సుమారు 3610 కిలోల బరువు ఉంటుందని, 3.5 అడుగుల



వెడల్పుతో ఉంటుందని చెపుతున్నారు. గుజరాత్‌లోని వడోదరలో ఆరునెలలపాటుశ్రమించి ఈ అగర్‌బత్తిస్టిక్‌ను రూపొందించారు. వాతావరణ కాలుష్య రహితంగా ఈ అగర్‌బత్తి ఉంటుందని, నెలన్నర రోజులపాటు పనిచేస్తుందని తయారీదారులు విహా భర్వాద్ తెలిపారు. 376 కిలోల గమ్‌రెసిజ్, 376 కిలోల కొబ్బరి చిప్పలు, 190 కిలోల నెయ్యి, 1470 కిలోల ఆవుపేడ, 4209 కిలోల వన మూలికలు ఇందుకోసం వినియోగించినట్లు తేలింది. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్‌లో సగానికి ఎత్తులో ఈ అగర్‌బత్తి ఉంటుందని తెలిపారు. భర్వాద్ మరో 25 మంది భక్తులు వడోదరనుంచి ఈ భారీ అగంబత్తి స్టిక్‌ను తీసుకుని ఒకటవ తేదీ బయలుదేరి 18వ తేదీకి అయోధ్యకు చేరేవిధంగా ప్రణాళిక వేసారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ 44 అడుగుల ధ్వజస్తంభాన్ని అయోధ్యకు తరలించారు. గుజరాత్ లోని దాబ్‌గర్‌సమాజ్ ఆధ్వర్యంలో తయారుచేసిన నగారా(అతిపెద్ద డ్రమ్)ను పంపించారు. 56 అంగుళాల నగారు బంగారుపూతతో తయారయింది. ఆలిఘుర్‌కు చెందిన సత్యప్రకాష్‌శర్మ 400 కిలోల బరువు, పది అడుగుల ఎత్తు, 4.6 అడుగుల వెడల్పు 9.5 అంగుళాల మందంతోకలిగిన తాళాన్ని తయారుచేసారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద తాళంగా రికార్డు సాధించింది. దేవాలయంలో ఈ తాళం వినియోగించేందుకు వీలుగారూపొందించామన్నారు. అలాగే 2100 కిలోల గంట అష్ఠధాతుతో రూపొందించింది కూడా తెచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఈటావద్ద జాలేసార్‌నుంచి తీసుకువచ్చారు. ఎనిమిది దేశాల్లో కాలమానం తెలిపే విధంగా సరికొత్త గడియారాన్ని 52 ఏళ్ల అనిల్‌కుమార్‌సాహు రూపొందించి బహూకరించారని ట్రస్టు నిర్వాహకులు చెప్పారు. ఈ గడియారంలో భారత్, టోక్యో, మాస్కో, దుబాయి, బీజింగ్; సింగపూర్; మెక్సికోసిటీ, వాషింగ్టన్‌డిసి, న్యూయార్క్ నగరాల కాలమానం కూడా తెలుస్తుంది. అలాగేనాగ్‌పూర్‌వాసి విష్ణుమనోహర్ ఏడువేల కిలోల రామ్ హల్వాను రూపొందిస్తానని ప్రకటించారు. అయోధ్యలోని శ్రీకృష్ణ జన్మస్థాన్‌సేవా సంస్థాన్ 200 కిలోల లడ్డును యజ్ఞంకోసం తయారుచేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని టిటిడి కూడా లక్ష లడ్డులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లోని సూరత్ నగరంలో ప్రత్యేక చీరెను బహూకరించారు. శ్రీరాముని చిత్రంతోపాటు అయోధ్య మందిరాన్నికూడా ఈచీరెపై ముద్రించారు. శ్రీరామ పట్టమహిషి సీతాదేవికోసం రూపొందించామని, మాజానకిదేవి ఈ మొదటిచీరెను ధరింపచేస్తారని నిర్వాహకులు చెప్పారు. అలాగే ఐదువేల అమెరికా వజ్రాలతోను రెండు కిలోల వెండితోను తయారుచేసిన నెక్లెస్ కంఠాభరణాన్ని బహూకరించారు. 35రోజుల్లో ఈ కంఠాభరణం పూర్తిచేసారు. బంగారుపూతపూసిన పాదరక్షలు తయారుచేసిన శ్రీరామ్ కరసేవకుడు చల్లా శ్రీనివాస్‌శాస్త్రి హైదరాబాద్‌నుంచి అయోధ్యకు సుమారు 8వేల కిలోమీటర్లు పాదయాత్రచేసి చేరుకోవాలని నిర్ణయించారు. వడోదర వాసి అరవింద్‌భాయ్ మంగల్‌భాయ్‌పటేల్ 1100 కిలోల బరువున్న దివ్వెను తయారుచేసారు. 9.25 అడుగుల ఎత్తు, ఎనిమిది అడుగుల వెడల్పుతో ఈదివ్వె రూపొందించారు. మొత్తం 851 కిలోల నెయ్యితో ఈ దివ్వెలో దీపం వెలిగించే అవకాశం ఉంది. పంచధాతులోహాలతో రూపొందించినట్లు పటేల్ తెలిపారు. ఇదిలా ఉంటే 22వ తేదీ కార్యక్రమాలనుప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు.



# స్వచ్ఛసర్వేక్షణ్‌లో మహారాష్ట్ర టాప్

## నగరాల్లో ఇండోర్, సూరత్‌లే బెస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 11:** స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఈ ఏడాది భారత్‌లో రెండునగరాలు మాత్రమే ఎంపికయ్యాయి. ఉత్తమ పనితీరు చూపించిన రాష్ట్రాల్లో గుజరాత్‌లోని సూరత్; మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలుఎంపికయ్యాయి. టాప్ ర్యాంకులో మహారాష్ట్ర నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లు నిలిచాయి. పారిశుధ్య నిర్వహణలో అత్యుత్తమంగా నిలిచిన నగరాల్లో గుజరాత్‌లోని సూరత్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలతోపాటు నవీముంబయి కూడా మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం సాలీనా ఇస్తున్న ఈ అవార్డుల్లో ఈసారి నగరాలు పోటీపడ్డాయనే చెప్పవచ్చు. స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు 2023 కింద రాష్ట్రాలవారీగా మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా ఏడోసారి ఇండోర్‌నగరం అత్యంత స్వచ్ఛనగరంగా నిలిచింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఈ అవార్డులను పంపిణీచేసారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి మరికొందరు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామ మందిర ప్రారంభానికి రానున్న అద్వానీ: విహెచ్‌పి



**న్యూఢిల్లీ, జనవరి 11:** అయొధ్య రామమందిర ప్రారంభ వేడుకకు బిజెపి కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ హాజరవుతారని విహెచ్‌పి నేత అలోక్ కుమార్ వెల్లడించారు. అయోధ్య రామమందిర ఉద్యమానికి ఊపిరులూది ఉప్పెనలా మార్చిన ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలు రామ మందిర కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ గతంలో వార్తలువచ్చాయి. "అద్వానీ, జోషీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారిద్దరినీ రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావద్దని విజ్ఞప్తి చేశాం. మా వినతిని వారిద్దరూ అంగీకరించార్ను అని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ డిసెంబర్ 18న మీడియాకు వెల్లడించగా.. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో డిసెంబర్ 20న ఆలోక్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అయోధ్య రామమందిరలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ప్రస్తుతం ఎల్‌కే అద్వానీకి 96 ఏళ్లు కాగా, జోషికి89 సంవత్సరాలు.

# విమానం తలుపు తీసుకుని కిందకి దూకిన వ్యక్తి

## షాక్‌కు గురైన సిబ్బంది, ప్రయాణికులు!

**టొరంటో, జనవరి 11:** గత కొన్ని నెలలుగా విమానాల్లో జరుగుతున్న ఘటనలు చిత్రవిచిత్రంగా ఉంటున్నాయి. విమానంలోని సిబ్బంది, ప్రయాణికులు ప్రవరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. ఇక మద్యం మత్తులో ప్రయాణికులు దాడులు చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, వింతవింత ఘటనలకుదిగడం, విమాన సిబ్బందిపై దాడులకు దిగడం సంచలనంగా మారుతోంది. ఇక మరికొన్ని ఘటనల్లో ఎయిర్‌లైన్స్ సంస్థల తప్పులు, పొరపాట్లు బయటకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఎందుకంటే విమానంలో నుంచి ఓ వ్యక్తి తలుపు తీసుకుని బయటికి దూకేశాడు. కెనడాలోని టొరంటో విమానాశ్రయంలో ఈ నెల 8వ తేదీన ఈ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్ కెనడాకు చెందిన బోయింగ్ 747 విమానం టొరంటో ఎయిర్‌పోర్ట్‌నుంచి దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. రన్‌వేపై ఉన్న విమానంలో ఓ ప్రయాణికుడు ఒక్కసారిగా క్యాబిన్ తలుపు తెరిచాడు. అది గమనించేలోపే అందులో నుంచి కిందకు దూకేశాడు. ఈ ఆకస్మిక ఘటనతో ఆ విమానంలోఉన్న ప్రయాణికులు, విమాన సిబ్బంది ఒక్కసారిగా షాక్‌అయ్యారు. అయితే విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ఈఘటన జరగడంతో ఆ విమానంలోని ప్రయాణికులతో పాటు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. 20 అడుగుల ఎత్తు నుంచి ఆ ప్రయాణికుడు దూకడంతో తీవ్రంగా గాయపడినట్లు ఎయిర్ కెనడా అధికారులు తమ వెబ్‌సైట్‌లో తెలిపారు. అయితే ఆ వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు పేర్కొంది. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి ఎలా ఉందో ఎయిర్‌కెనడా వెల్లడించలేదు. అతడు ఎందుకు అలా ప్రవర్తించాడో అన్న విషయాన్ని తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నారు.



# ఎక్స్‌పో శాట్ పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), జనవరి 11 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ నెల 1న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎక్స్‌పోశాట్ ఉపగ్రహం అంతరిక్షంలో మెరుగైన పరిశోధన చేస్తున్నట్లు ఇస్రో బుధవారం ప్రకటించింది. క్యాసియోపియా, ఎ-సూపర్‌నోవా అవశేషాల పరిశీలనతో ఎక్స్‌పెట్ పేలోడ్ తనిఖీలు ప్రారంభించింది. ఎక్స్‌పెట్ యొక్క స్పెక్ట్రల్ మరియు టెంపోరల్ అధ్యయనాలు మృదువైన ఎక్స్ కిరణాలలో విశ్వ రహస్యాలను ఆవిష్కరిస్తున్నట్లు ఇందులో పేర్కొన్నారు. ఈ ఎక్స్ పోశాట్ ఉపగ్రహంలోని ఎక్స్‌పెట్‌ని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఇస్రో అభివృద్ధి చేసింది. ఇదిలావుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే ఇస్రో వరుస గఘన విజయాలు సాధిస్తోంది. పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహ ప్రయోగంతో పాటు ఆదిత్య ఎల్1ని సురక్షితమైన లాగ్రాంజ్ పాయింట్‌లో ప్రవేశపెట్టారు. ఈ నెలాఖరుకు జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

# ఏకకాలంలో 32 చోట్ల ఎన్‌ఐఎ దాడులు


## లారెన్స్‌బిష్ణోయ్ లింకులు ధ్వసంచేస్తున్న దర్యాప్తుసంస్థ



**న్యూఢిల్లీ, జనవరి 11:** జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్‌ఐఎ మూడు రాష్ట్రాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులునిర్వహించింది. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్‌కేసుకు సంబంధించి ఈ దాడులు నిర్వహించింది. ఎన్‌ఐఎ ఈనెల 6వ తేదీ లారెన్స్ బిష్ణోయ్‌కి చెందిన ఆరు స్థిరాస్తులను జప్తుచేసిన సంగతి తెలిసిందే. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్లు, డ్రగ్ స్మగ్లర్ల మాఫియాను కూకటివేళ్లతో పెకలించేందుకువీలుగా ఎన్‌ఐఎ భారీ ఎత్తున సోదాలు నిర్వహిస్తోంది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్‌ప్రాంతాల్లో 32 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఏజెన్సీకి చెందిన అనేక బృందాలు ఈ దాడులు సోదాల్లో పాల్గొన్నాయి. వ్యవస్థీకృత నేరాలు, ఎంపికచేసిన ప్రముఖులను టార్గెట్ చేయడం, డ్రగ్ స్మగ్లింగ్‌తో నేరుగా సంబంధాలు ఏర్పరుచుకున్న ముఠాలపై ఎన్‌ఐఎ కన్నేసింది. ప్రత్యేకించి లారెన్స్ బిష్ణోయ్ ఉగ్రనేర సిండికేట్‌ను బ్రేక్‌చేస్తోంది. ఏకకాలంలో అనేక బృందాలు ఒక్కసారిగా దాడులునిర్వహించాయి. జజ్జర్; సోనిపట్ ప్రాంతాల్లోకూడా ఈసోదాలు జరిగినట్లు సమాచారం అందింది. హర్యానా, పంజాబ్ ఉత్తరప్రదేశ్‌లలో ఈ గ్యాంగ్‌స్టర్‌కు చెందిన ఆస్తులు మొత్తం సీజ్‌చేసారు. ఈ ఆస్తులన్నీ కూడా ఉగ్రవాదం, నేరపూరిత చర్యలద్వారా మాత్రమే సంపాదించినవని, తీవ్రస్థాయి నేరాలుచేయడం వల్లనే ఈ ఆస్తులు కూడబెట్టుకోగలిగాడని తెలుస్తోంది. ఉగ్రగ్యాంగ్‌కు ఆశ్రయం కల్పిస్తున్న వికాస్‌సింగ్ పేరిట ఉన్నట్లు ఎన్‌ఐఎ గుర్తించింది. పంజాబ్‌లోని ఫాజిల్కాలో కూడా మరో రెండు స్థిరాస్తులను గుర్తించారు. నిందితుడు దలీప్‌కుమార్ అలియాస్ భోలా అలియాస్ దలీప్ బిష్ణోయ్‌కి చెందినవిగా గుర్తించారు. అలాగే ఒక ఫార్చ్యునర్ కారును కూడా స్వాధీనంచేసుకున్నారు.

జోగిందర్‌సింగ్ అనే వ్యక్తిపేరిట ఈ కారు ఉంది. వికాస్‌సింగ్ లారెన్స్ బిష్ణోయ్‌గానయంగ్‌కు పని చేస్తున్నట్లు ఎన్‌ఐఎ అనుమానించింది. రాకెట్ ప్రొఫెల్డ్ గ్రేనేడ్ దాడిలో ఈతని హస్తం ఉన్నట్లు తేలింది. గ్యాంగ్‌స్టర్ కాలారాణా తండ్రి జోగిందర్ సింగ్ గాంగ్‌సభ్యులకు తన వాహనంలో ఆయుధాలు, ఆయుధ సామగ్రి తీసుకెళ్లేందుకు సహకరించేవాడు. దలీప్‌కుమార్‌కు ఒక షెల్టర్, ఒక గోదాము ఉంది. వీటిలోనే ఆయుధాలను భద్రపరుచుకునేవారు. అలాగే ఉగ్ర గ్యాంగ్‌కు స్థావరంగా కూడా ఉపయోగపడేది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో వీరందరిపైనా కేసులు నమోదయ్యాయి.

ఈ సిండికేట్ అనేక తీవ్రస్థాయి నేరాల్లో పాల్గొన్నట్లుఎన్‌ఐఎ వాదిస్తోంది. పంజాబ్ సింగర్ మూసేవాలా, ఆధ్యాత్మిక నాయకులు పర్‌దీప్‌కుమార్ వంటివారి హత్యల్లో వీరి ప్రమేయం ఉంది. విదేశాలనుంచి స్కెచ్‌వేసి భారత్‌లో అమలుచేస్తున్నట్లు గుర్తించారు. పాకిస్థాన్, కెనడాల్లో ఆశ్రయం పొందుతూ భారత్‌లోని గ్యాంగ్ ద్వారా నేరాలు చేయిస్తున్నట్లు చెపుతున్నారు. ఉగ్రలింకులు, గ్యాంగ్‌స్టర్లను ఏరివేత ఒక పక్క మరోపక్క వారి స్థిరచరాస్తులను అటాచ్‌చేయడం కూడా ఎన్‌ఐఎ చేపట్టింది. దీనివల్ల వారిని ముందు ఏకాకులుగా మార్చడంద్వారా వారి నెట్‌వర్క్‌ను సులువుగా పట్టుకోవచ్చని తెలుస్తోంది.



# ముషారఫ్‌కు మరణానంతరం మరణశిక్ష!

## గతంలో విధించిన శిక్షను ఖరారు చేసిన సుప్రీంకోర్టు

**ఇస్లామాబాద్, జనవరి 11:** పాకిస్థాన్ మాజీ సైనిక పాలకుడు పర్వేజ్ ముషారఫ్ ఇప్పటికే మరణించినా ఆయనకు గతంలో విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేసి 2007 నవంబరు 3న పాక్‌లో అత్యయిక స్థితిని విధించినందుకు ముషారఫ్‌కు 2019 డిసెంబరులో ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. అప్పటికే ముషారఫ్ దుబాయ్‌కి ప్రవాసం వెళ్లారు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు తీర్పును 2020 జనవరిలో లాహోర్ హైకోర్టు తిరస్కరించింది. అయితే పాక్ సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు విధించిన మరణశిక్షను సమర్థించింది.

పాక్ చరిత్రలో ఒక సైనిక నియంత రాజ్యాంగాన్ని ఉల్లంఘించారంటూ మరణశిక్ష విధించడం ఇదే మొదటిసారి. ముషారఫ్ దీర్ఘకాలిక అస్వస్థతతో 2023 ఫిబ్రవరి 5న మరణించారు.

# 'జమిలి ఎన్నికలతో ఏకీభవించడం లేదు!

## కోవింద్ కమిటీకి దీదీ లేఖ



**కోల్‌కతా, జనవరి 11:** ఒకే దేశం-ఒకే ఎన్నికతో ఏకభవించడం లేదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఈ మేరకు లేఖ రాశారు. ఈ తరహా విధానం భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా మారుతుందన్నారు. 'నేను నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే జమిలి ఎన్నికలకూ దూర్గం అని మమతా పేర్కొన్నారు. జమిలి ఎన్నికల విషయంలో మీ సూత్రీకణ, ప్రతిపాదనలతో విభేదిస్తున్నాం. ఈ కాన్సెప్ట్ స్పష్టంగా లేదు. భారత రాజ్యాంగం 'ఒకే దేశం-ఒకే ప్రభుత్వం'అనే భాషను అనుసరించడం లేదు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాల వల్ల తమ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయకపోవచ్చు. గత 50 ఏళ్లలో లోక్‌సభ అనేకసార్లు ముందస్తుగా రద్దయింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందస్తుగా రద్దయింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందుస్తుకు వెళాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయరాదు. ఇలా చేస్తే ఐదేళ్ల పాలన విషయంలో ఓటర్ల విశ్వాసాన్ని ప్రాథమికంగా ఉల్లంగించడమే అవుతుంది అని మమతా పేర్కొన్నారు.

'ఒకే దేశం -ఒకే ఎన్నికలకోసం గతేడాది సెప్టెంబర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండు సార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ జాతీయ, 33 ప్రాంతీయ పార్టీ నుంచి అభిప్రాయలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయకమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించింది. ఇప్పటి వరకు 5వేలకు పైగా ఈ మెయిళ్లు వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 270 కి.మీ. పనులు పూర్తి

## బుల్లెట్ ట్రైన్‌పై రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



**ముంబయి: జనవరి 11:** బుల్లెట్ రైలుకు సంబంధించిన ప్రాజెక్టుపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 508 కి.మీ.లకు గాను 270 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. పనులు సకాలంలోనే జరుగుతున్నాయన్నారు. ముంబయి-థానే మధ్య సముద్ర గర్భంలో టన్నెల్ పనులు సైతం ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇదే మార్గంలో ఎనిమిది నదులపై వంతెన పనులను సైతం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు రెండు వంతెనల పనులు పూర్తయ్యాయన్నారు. సబర్మతి టెర్మినల్ స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. అయోధ్య రామ మందిరం ప్రారంభం నేపథ్యంలో అయోధ్య ధామ్ స్టేషన్ సామర్థ్యం పెంపుపై సైతం రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ స్పందించారు.

అయోధ్యలో ఐదు స్టేషన్లు ఉన్నాయని, వాటన్నిటి సామర్థ్యాన్ని పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. లక్నో నుంచి వచ్చే రైల్వే లైన్లను డబ్లింగ్ చేసే పనులు కొనసాగుతున్నాయన్నారు. దాంతోపాటు వారణాసి వెళ్లే లైన్లను సైతం రెట్టింపు చేస్తామన్నారు. ప్రయాగ్‌రాజ్, గోరఖ్‌పూర్ నుంచి వచ్చే లైన్లు సైతం పొడిగిస్తున్నట్లు చెప్పారు. ముంబయి-అహ్మదాబాద్ రైల్ కారిడార్ కోసం గుజరాత్, మహారాష్ట్ర, దాద్రానగర్ హవేలీల్లో వంద శాతం భూసేకరణపనులను పూర్తిచేసినట్లు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సిఎల్) సోమవారం తెలిపింది. ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలుమార్గాన్ని నిర్మిస్తున్నారు.

జపాన్ షింకన్‌సెన్ టెక్నాలజీని ఉపయోగించి హై-స్పీడ్ రైలు మార్గాన్ని కేంద్రం నిర్మిస్తున్నది. రూ. 88 వేల కోట్ల సాఫ్ట్ లోన్‌తో జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఏజెన్సీ (జెఐసిఎ) ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తుంది. రూ. 1.10 లక్షల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2022 నాటికి పూర్తి చేయాలని భావించినప్పటికీ భూసేకరణలో అడ్డంకులు ఎదురయ్యాయి. 2026 నాటికి దక్షిణ గుజరాత్‌లోని సూరత్, బిలిమోరా మధ్య మొదటి దశ బుల్లెట్ రైలును నడపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది.

## ఈ ఆరు దేశాల పాస్‌పోర్టులు

# అత్యంత శక్తిమంతమైనవి

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రపంచంలోనే 2024కి గానూ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తిమంతమైనవిగా నిలిచాయి. వీటిలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, జపాన్, సింగపూర్ ఉన్నాయి. 'హెన్లీ పాస్‌పోర్టు సూచి' నివేదికలో ఇవి తొలి స్థానంలో నిలిచాయి. 227 దేశాలతో కూడిన ఈ జాబితాలో భారత్ 80వ స్థానం దక్కించుకొంది. తొలి స్థానంలో నిలిచిన ఆరు దేశాల పాస్‌పోర్టులతో ఏకంగా 194 దేశాలకు ముందస్తు వీసా లేకుండానే ప్రయాణించొచ్చు. గత ఐదేళ్లుగా ఈ సూచీలో సింగపూర్, జపాన్ తొలిస్థానంలో నిలుస్తున్నాయి. ఈ సారి అదనంగా మరో నాలుగు దేశాలు వాటి సరసన చేరాయి. రెండో స్థానంలో ఉన్న దక్షిణ కొరియా, ఫిన్లాండ్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులతో 193 దేశాలకు సౌకర్యవంతంగా వెళ్లొచ్చు. ఆస్ట్రియా, డెన్మార్క్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ పాస్‌పోర్టులు మూడో స్థానంలో ఉన్నాయి. వీటితో 192 దేశాలకు వెళ్లేందుకు ముందస్తు వీసా అవసరం లేదు. 191 దేశాలకు ప్రయాణించే సౌకర్యం ఉన్న యూకే పాస్‌పోర్టు నాలుగో స్థానం దక్కించుకుంది. తాజా సూచీలో 80వ స్థానంలో ఉన్న భారత పాస్‌పోర్టుతో 62 దేశాలకు ప్రయాణించొచ్చు. గతయేడాది 59 దేశాలు మాత్రమే ముందస్తువీసా లేకుండా మన పాస్‌పోర్టుతో ప్రయాణించేందుకు అనుమతించాయి. దీంతో 2023లో మన దేశం ఈ జాబితాలో 85వ స్థానంలో నిలిచింది. 'హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్' ప్రకారం 2006లో భారత్ 71వ స్థానంలో ఉండేది. ఈ సారి జాబితాలో అఫ్గానిస్థాన్ చివరి స్థానం (104)లో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 28 దేశాలు మాత్రమే ఈ రకంగా అనుమతిస్తున్నాయి. దీని కంటే మూడు స్థానాలు మెరుగ్గా 101వ ర్యాంకులో పాక్ పాస్‌పోర్టు ఉంది. దశాబ్ద కాలంలో యుఎఇ పాస్‌పోర్టు 55 నుంచి 11వ స్థానానికి ఎగబాకింది. ఉక్రెయిన్, చైనా 21 స్థానాలు మెరుగుపర్చుకున్నాయి. చైనా తాజాగా 62, ఉక్రెయిన్ పాస్‌పోర్టు 32వ స్థానంలో నిలిచింది. రష్యా పదేళ్లలో 24 స్థానాలు ఎగబాకి ఈ సారి 51వ ర్యాంకుకు చేరింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 119 దేశాలకు ముందస్తు వీసాలేకుండా వెళ్లొచ్చు.

# డిసెంబర్‌లో కరోనాతో 10 వేల మంది మృతి!

## వెల్లడించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్

**న్యూయార్క్, జనవరి 11:** కరోనా ఇన్ఫెక్షన్ కేసులు ప్రపంచవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రత్యేకించి కరోనా జెఎన్1 వేరియంట్ కేసులు నమోదవుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. సింగపూర్, అమెరికాలో కరోనా వేవ్ అక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. భారత్‌లో గడిచిన 50 రోజుల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలోనే పెరిగాయి. ఇటీవల క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవుల్లో జనం జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ మరింతగా విస్తరించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు. గత డిసెంబర్‌లో కరోనా ఇన్‌ఫెక్షన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10వేల మంది మరణించారని పేర్కొన్నారు. 50 దేశాల నుంచి అందిన డేటా ప్రకారం ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య కూడా 42 శాతం మేరకు పెరిగిందన్నారు. భారత్‌లో కూడా కరోనా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నాయని, ప్రతిరోజు సగటున 600 వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా గత 24 గంటల్లో దేశంలో కొత్తగా 514 కరోనా కేసులు నమోదయ్యాయి.

ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,422. దీనికి ముందు కొత్తగా 605 కరోనా కేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా కారణంగా రోజుకు సగటున అయిదుగురు మృత్యువాత పడుతున్నారని వివిధ నివేదికలు చెబుతున్నాయి.

# ఎంపి లాడ్స్‌లో దోభీఘాట్ పనులు.. పర్యవేక్షించిన కిషన్‌రెడ్డి

## బస్తీబాట పట్టిన కేంద్రమంత్రి

### బేగంపేట, ఓల్డ్ పాటిగడ్డ, వడ్డెరబస్తీ, ఎన్‌బిటినగర్‌లో పర్యటన



బేగంపేట ఓల్డ్‌పాటిగడ్డలో పర్యటిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 11, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్‌లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి బస్తీబాట పట్టారు. గురువారం ఆయన సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి, బేగంపేట డివిజన్ నుంచి బిజిపి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేసిన రాజ్యలక్ష్మి ఆనంద్, ఇతర డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి బస్తీలలో పర్యటించారు. దోభీఘాట్ లో ఎంపీ లాడ్స్ తో జరిగిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతోపాటు అంతర్జాతీయ నగరంగా తీర్చి దిద్దుతామని, కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ ప్రచారం చేసుకున్నారని అన్నా రు. ధనవం తులు ఉన్నచోటే హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్ లాంటి ప్రాం తాల్లో ఎకామిక్ సిటీ పేరుతో ఫ్లైఓవర్లు కట్టి రంగులు పూసి ప్రచా రం చేసుకొని గత ఎన్నికల్లో ఓట్లు పొందా రని ఆయన ఆరోపించారు.

బస్తీల్లో పర్యటిం చాలని కేటీఆర్‌కు తాను పదేపదే గుర్తు చేసా నని, అయినా ఏనాడు కూడా వారు బస్తీలను పట్టించు కోలేదన్నారు. పేద ప్రజలు నివసించే బస్తీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు, వీధిలైట్లు లేక డ్రైనేజీ సమస్యలతో పాటు కనీస సదుపా యాలకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పాటిగడ్డ కాల నీలో సుమారు 15 యేళ్ల కిందట కట్టిన ఇండ్లు పేదలకు ఇంతవరకు ఇవ్వలేదన్నారు.

హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో పేదల కోసం నిర్మించిన ఇండ్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం శోచనీయమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసి వారికి ఇండ్లను అలాట్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. జేఎన్ఎన్‌యుఆర్ఎం నిధులతో నిర్మించిన ఇండ్ల గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకు రాగా స్పందించిన కిషన్‌రెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు.

ఈ నెల 27న జరగనున్న జిల్లా అభివృద్ధి కో ఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీలు మీటింగ్‌లో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి, మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాం సుందర్ గౌడ్, బీజేపీ కార్పొరేటర్‌గా పోటీచేసిన రాజ్యలక్ష్మి నెమలి ఆనంద్, కార్పొరేటర్లు చీరె సుచిత్రా శ్రీకాంత్, కొంతం దీపిక, మహిళా మోర్చా నాయకులు, రాజేష్.ఉమ, శ్రీలత, జంగయ్య, నర్సింహ, నరేష్, రేణుక, నగేష్ తదితరులు పాల్గొన్నారు,

# మార్చి 11 నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

## ఏర్పాట్లపై త్వరలో మంత్రి కొండా సురేఖ సమీక్ష



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఆలయ పునర్నిర్మాణం తరువాత యాదాద్రి లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తుతున్నారు. సాధారణ రోజుల్లో 10 నుంచి 20 వేల మంది, సెలవు దినాల్లో 60 వేల నుంచి 70 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించు కుంటున్నారు. తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా, ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపు దిద్దుకున్న యాదాద్రి ఆలయ వార్షిక బ్రహోత్స వాలు మార్చి 11 నుంచి 21 వరకు జరుగనున్నాయి. ఆలయ పునర్నిర్మాణం అనంతరం రెండోసారి జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలపై రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల కోసం నిర్వహణ కోసం దేవస్థానం భారీ సన్నాహాలు చేస్తోంది. మార్చి 11న విష్వక్సేన ఆరాధనతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు 12 రోజుల పాటు కొనసాగనున్నాయి. 21వ తేదీ ద్వాదశి రోజు గర్భాలయంలో మూలవరులకు చేపట్టే సహస్ర కలశాభిషేకం మహా క్రతువుతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. కాగా, యాదాద్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్వరలో ఆలయ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రజలు తమ ఇలవేల్పుగా భావించే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరుకానున్నారు.

### సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల భద్రతకు

# 36 సిసి కెమెరాల ఏర్పాటు

## ఉప్పల్ క్రాస్‌రోడ్డు నుంచి వెళ్లే బస్సుల స్థలం మార్పు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఇమ్లీబన్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్డు నుంచి రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. అయితే, ఉప్పల్ క్రాస్ రోడ్డు నుంచి భువనగిరి, యాదాద్రి, మోత్కూర్, తొర్రూరు వైపునకు వెళ్లే స్థలాలను మార్చింది. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎండీ విసి సజ్జన్నార్ గురువారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హన్మకొండ వైపు వెళ్లే బస్సులు యథావిధి స్థానంలో ఆగుతుండగా, యాదగిరి గుట్ట, తొర్రూరు బస్టాప్‌లను లిటిల్ ఫ్లవర్ సమీపంలోకి మార్చినట్లు వెల్లడించారు. ఒక్కో బస్టాప్‌ను 300 మీటర్ల గ్యాప్‌తో ఏర్పాటు చేశామనీ, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళల రద్దీ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అందువల్ల ఈ సంక్రాంతికి రెగ్యులర్, స్పెషల్ బస్సులన్నీ ఉప్పల్ క్రాస్ రోడ్డు సమీపంలోని ఈ బస్టాపుల నుంచే బయల్దేరతాయనీ. ప్రయాణికులంతా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సజ్జన్నార్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు, సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్రధాన ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లయిన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాం ఘర్‌లలో టీఎస్ఆర్టీసీ కొత్తగా 36 సిసిటివి కెమె రాలను ఏర్పాటు చేసింది. వాటిని బస్ భవన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసింది. ఈ సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

# దక్షిణాన పరిశుభ్ర పట్టణంగా సిద్దిపేట

## ఢిల్లీలో స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు అందుకున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి యేటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులో సిద్దిపేట పట్టణం జాతీయ స్థాయిలో మెరిసింది. సిద్దిపేట అంటే స్వచ్ఛత..శుభ్రత..శుద్ధిపేట అనే మాటలకు ఈ అవా ర్డులే నిదర్శనంగా నిలుస్తున్నాయి. చెత్త సేకరణలో సమర్థవంతంగా నిర్వహణ..తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం..పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో చైతన్యం తేవడం పట్ల సిద్దిపేట పట్టణం పరిశుభ్రత, శుద్దిపేట అని దక్షిణ భారతాన మెరిసింది.

జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదారాబాద్.. జాతీయస్థాయి జోనల్ విభాగంలో లక్షకు పైగా జనాభా ఉన్న సిద్దిపేట పట్టణం స్వచ్ఛ సర్వేక్షన్‌లో దక్షిణభారత దేశంలో అగ్రస్థానంలో నిలిచింది. ఇటీవల ప్రకటించిన అవార్డులలో సిద్దిపేట అగ్రస్థానంలో నిలవడంతో 2022, 2023 సంవత్సరానికి దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వే క్షణ్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ ప్రగతి మైదానం భారత మండపంలో గురువారం సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, కమిషనర్ సంపత్‌కుమార్‌లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును కేంద్ర హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి మనోజ్ జోషి చేతుల మీదుగా అందుకున్నారు.

ఒక లక్ష జనాభా కలిగిన పట్టణాలలో క్లిన్ సిటీ పట్టణాలకు అవార్డులు ప్రకటించడంతో సిద్దిపేట పట్టణానికి 2023 స్వచ్ఛ సర్వేక్షన్ క్లిన్ సిటీ అవార్డు రావడం విశేషం. అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మల్లికార్జున్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు సతీష్, వనిత, మాధవి, ఏఈ మహేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందుకుంటున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే సాధ్యం: మాజీ మంత్రి హరీశ్‌రావు**

జాతీయ స్థాయిలో..రాష్ట్ర స్థాయిలో అవార్డుల ప్రకటించారు అంటే సిద్దిపేట పేరు లేకుండా అవార్డు అంటూ ఉండదన ఇందుకు నిదర్శనం స్వచ్ఛ సర్వేక్షన్‌లో అవార్డు రావడమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట ప్రజలు చెత్త సేకరణలో..ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడంలో..పారిశుద్ధ్య నిర్వహణలో చూపుతున్న చొరవతోనే సిద్దిపేట పేరు ఎల్లలు దాటుతుందన్నారు.

# ఈ బ్యాంక్ మేనేజర్ సామాన్యుడు కాదు!

## ఖాతాదారుల డిపాజిట్లు రూ. 4.75 కోట్లు స్వాహా

### కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్), జనవరి 11, ప్రభాతవార్త:** అత్యున్నత బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు ఒక్క రూపాయి కూడా వృద్ధా కాకుండా చూసేందుకు ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే బాధ్యతను కలిగి ఉంటారు. కానీ అందుకు భిన్నంగా ఇక్కడి ఓ బ్యాంక్ అధికారి ఏకంగా 4.75కోట్ల నిధులను స్వాహా చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ డివిజన్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో ఖాతాదారుల ఫిక్స్ డిపాజిట్ డబ్బును ఖాతాదారులకు తెలియకుండా బ్యాంక్ మేనేజర్ కార్తిక్ రాయ్ డ్రా చేశాడు. సుమారు రూ. 4.75లను ఖాతాదారుల సొమ్ము కాజేసినట్లు పోలీసులు తెలిపారు. ఒక సాఫ్ట్‌వేర్ అమ్మాయి ఖాతాలోనే సుమారుగా 48లక్షలు కాజేసినట్లు ఆ అమ్మాయి ఆరు నెలలుగా అడుగుతున్న ఇవ్వకపోవడంతో సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఖాతాదారుల నగదును మాయం చేసిన బ్యాంక్ మేనేజర్‌ను పోలీసులు విచారణ చేపట్టారు. గతంలో ఎస్‌బిఐ మేనేజర్‌గా కార్తిక్‌రాయ్ కొనసాగారు. 20 జూన్ 2020 నుంచి 16 జూన్ 2023 మధ్య కాలంలో అనధికార లావాదేవీలను నిర్వహించారు. ఈ లావాదేవీలను గుర్తించినట్లు తాజా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు ద్వారా రుణాలు పొందిన ఖాతాదారులకు మీ రుణాలు రద్దు చేస్తామని చెప్పి, మళ్ళీ రుణాలు మంజూరు చేశారు. అయితే మేనేజర్ చెప్పిన ప్రకారం రుణాలు రాకపోగా, ఖాతాదారులకు తెలియకుండా మంజూరు చేసిన రుణాలను 3వ పార్టీ ఖాతాలకు మళ్ళించారు. తాము మోసపోయిన విషయాన్ని గ్రహించిన ఖాతాదారులు మేనేజర్ కార్తిక్‌రాయ్‌ని నిలదీయగా, ఇందుకు సాంకేతిక కారణాలను చూపి అప్పట్లో వారిని శాంతింపజేశారు. జరిగిన తప్పిదానికి తానే ఈఎంఐలు చెల్లిస్తానని హామి కూడా ఇచ్చారు. మేనేజర్‌గా తనకు అవకాశం ఉన్న కార్యకలాపాల ద్వారా మొత్తం రూ. 4,75,98,979లను దారి మళ్లించినట్లు బ్యాంకు మేనేజర్ రామచంద్ర రాఘవేంద్ర ప్రసాద్ పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సనత్‌నగర్ పోలీసుల కేసు నమోదు చేశారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్‌పెక్టర్ ఎ.పురేందర్‌రెడ్డి తెలిపారు.

# వరి చేలుకు అంటువ్యాధులపై సిసిఎంబి పరిశోధనలు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** వరి చేలుకు సోకే అంటువ్యాధులపై సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) లోతైన పరిశోధనలు చేయాలని నిర్ణయించింది. బాక్టీరియా ఎంజైమ్‌ల ప్రభావంపై అంచనా వేయనుంది. బ్యాక్టీరియా కారణంగా వరి పంటలో కలుగుతున్న మార్పులను పరిశోధకులు తేల్చనున్నారు. బ్యాక్టీరియాల ద్వారా వచ్చే అంటువ్యాధులకు మ్యుటేషన్లు కారణంగా భావిస్తున్నారు. దీంతో పంటల దిగుబడి కూడా ప్రభావితం అవుతున్న నేపథ్యంలో సీసీఎంబీ చేపడుతున్న పరిశోధనలు కీలకంగా మారనున్నాయి. కాగా గ్లింతో మోనస్ ఓరైజేయే అనే మ్యూటేషన్ బ్యాక్టీరియల్ బ్లైంట్ వ్యాధిని కలిస్తుందని ఇప్పటికే సీసీఎంబి శాస్త్రవేత్తలు తేల్చారు.

# రైతులు నూతన సాగు పద్ధతులు అవలంభించాలి

## నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** పంటల ఉత్పత్తిని పెంచేం దుకు సాగులో నూతన సాంకేతికతలు, పద్ధతులను అవలంబించాలని జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) తెలంగాణ రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ సిహెచ్ సుశీల రైతాంగానికి సూచించారు. ఈ మేరకు రైతుల కోసం నిర్వహించిన వ్యవసాయంలో ఉత్తమ సాగు పద్ధతులపై జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి తోడ్పాటు అందించడంతో పాటు, వివిధ కార్యాక్రమాల ద్వారా గ్రామీణాభివృద్దిని పెంపొందించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఉత్పత్తిదారుల అవసరాలను తీర్చడానికి అనువైన విధానాన్ని అవలంబిస్తూ, వ్యవసాయ ఉత్పత్తి సంస్థలకు (ఎఫ్‌పిఒ) మద్దతు ఇవ్వడానికి ఒక చొరవ తీసుకుందన్నారు.

అలాగే రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కార్పస్ ఫండ్‌తో నప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ఫండ్ (పిఒడిఎఫ్) ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రైతులతో ఎంపిక చేసిన గ్రామాల్లో ఇప్పటికే ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్ ఫండ్‌లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. దేశంలోని 140.76 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చిన తర్వాత, ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి భారతీయ రైతులు ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగలరని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులు, నూతన పోకడలకు అనుగుణంగా వ్యవసాయంలో కొత్త సాంకేతికతలు, సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా రైతుకలు పంటల ఉత్పత్తిని పెంపుతో పాటు, వారి ఆదాయాన్ని పెంచేందుకు అవకాశం ఏర్పడుతుందని చీఫ్ జనలర్ మేనేజర్ సుశీల తెలిపారు.

# పెన్షన్ స్కీం రద్దు కోసం ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న ఒక రోజు జాతీయ సమ్మె చేయాలని అచల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సమ్మె సన్నాహక సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించింది. గత నెల 28, 29, 30 తేదీల్లో కలకత్తాలో జరిపిన ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో చేసిన తీర్మానాన్ని అనుసరించి సీపీఎస్ రద్దు, ఉద్యోగుల ఆదాయపు పన్ను రూ.10 లక్షల కు పెంపు, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె తల పెట్టింది. ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని సమ్మెను తలపెట్టినట్లు సమాఖ్య నేతలు ప్రకటించారు.

# బిజెపి పాలనలో అణగారిన వర్గాలపై పెరిగిన దాడులు

## మహిళా క్రీడాకారులపై కూడా లైంగిక వేధింపులు

### ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి షమా అహ్మద్

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** బిజెపి పాలనలో అణగారిన వర్గాలపై ముఖ్యంగా రైతుల, దళితులు, గిరిజనలు, అల్పసంఖ్యాక వర్గాలపై దాడులు పెరిగాయని ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని బిజెపి మోసం చేసిందని ఆమె ఆరోపించారు. పెట్రోల్, గ్యాస్ దాల్, గోధుమ పిండి ధరలు పెరిగాయని ఆమె వివరించారు. సామాన్యుడు ధరల పెరుగదలతో కనీస అవసరాలు తీర్చుకోలేక పోతున్నాడని ఆమె ఆవేదన చెందినది. మహిలపై అత్యాచారాలు ఆగడంలేదని ఉత్తరప్రదేశ్ "ఉన్నావా" వంటి ఘటన తలదించుకునేదిగా ఉందని అదే విదంగా రెజలర్లపై లైంగిక వేధింపులు జరిపినా బిజెపి మౌనంగా వుందని అన్నారు. బ్రిజ్‌భూషణ్ పై ఆధారాలతో సహా తప్పిదాలు వెలుగులోకి వచ్చినా ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోలేదని అన్నారు. మణిపూర్‌లో ముస్లింలపై చర్చిలపై దాడులు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. మోదీ అన్ని అబద్దాలు చెబుతున్నారు అని ఆమె అన్నారు. రాహూల్‌గాంధీ ఈనెల 14 నుంచి న్యాయయాత్ర ప్రారంభం అవుతుందని మణిపూర్ నుంచి ముంబై వరకు 6700కిమి యాత్ర చేస్తారని ఆమె తెలిపారు. దేశంలో అన్యాయం జరుగుతోంది ఉద్యోగాలు లేక ఉపాధిలేక యువత అవేదనతో వున్నారు.

# కాళేశ్వరంపై విచారణ జరిపించాలి

## రాష్ట్ర ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు కేంద్రం సిద్ధం

### ఎబివిపి 3కె రన్‌లో పాల్గొన్న ఎంపి బండి సంజయ్



**కరీంనగర్, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిందని నాడు చెప్పిన కాంగ్రెస్ నేతలు నేడు అందుకు భిన్నంగా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంపైనే జ్యుడీషియల్ విచారణ కోరడం సరి కాదన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతిని కాపాడేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోరితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. అయోధ్యలో రామ మందిర పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం విడ్డూరమన్నారు. అది బీజేపీ కార్యక్రమం కానేకాదని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు పాల్గొనే మహత్తరమైన కార్యక్రమమన్నారు. ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గీతాభవన్ చౌరస్తా నుండి ఎస్సారార్ కళాశాల వరకు నిర్వహించిన 3కే రన్ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఎస్సారార్ కళాశాల విద్యార్థుల వద్ద యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఏబీవీపీ పూర్వ విద్యార్థిగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే 3కే రన్ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. స్వామి వివేకానంద చరిత్ర ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. వివేకానంద స్ఫూర్తితో ప్రధాని మోడీ పనిచేస్తున్నారని చెప్పారు. భారత్‌ను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని తెలిపారు. మద్యం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.40వేల కోట్లు సంపాదిస్తుండటం బాధాకరమన్నారు. రామ మందిర నిర్మాణం బీజేపీకి సంబంధించిన కార్యక్రమం కానేకాదన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు బహిష్కరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు తగదని హితవు పలికారు. అయోధ్య నుండి శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికి వెళుతున్నాయన్నారు.

# కొత్త జిల్లాల్లో మత్స్య సహకార సంఘాల ఏర్పాటు

## అడ్‌హాక్ కమిటీల నియామకం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** తెలంగణలో కొత్త జిల్లాల వారీగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం జిల్లా వారీగా అడ్ హాక్ కమిటీలను ప్రభుత్వం నియమిస్తోంది. ఇప్పటి వరకూ పాత జిల్లాల ప్రాతిపదికన ఉన్న జిల్లా మత్స్య సహకార సంఘాలు రద్దు కాగా, తాజాగా కొత్త జిల్లాల వారీగా జిల్లా సహకార సంఘాలను రిజిస్టర్ చేసి ఎన్నికలు నిర్వహించే ప్రక్రియ సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పరిధిలో మొత్తం 5,800 ప్రాథమిక మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 4 లక్షలకు పైగా మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. అయితే 2016లో జిల్లాల పునర్వవస్థీకరణ జరిగి కొత్త జిల్లాలను ఏర్పాటయ్యాయి. ఇలా జిల్లాల సంఖ్య 33కు చేరినా మత్స్య సహకార సంఘాలు మాత్రం గతంలో ఉన్నట్లుగా 10 జిల్లాల వారీగా మాత్రమే ఉన్నాయి. సభ్యత్వ కార్యక్రమం నిమిత్తం డ్రైవ్ చేపట్టి, కొత్త సంఘాలను ఏర్పాటు చేసే క్రమంలో గత ఏడాది కొత్త జిల్లాల వారీగా మత్స్య సహకార సంఘాలను ఏర్పాట్లు చేయాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది.

# ఖమ్మం డిసిసిబి చైర్మన్ 'కూరాకుల'పై అవిశ్వాసం

## వి వెంకటాయపాలెం సొసైటీలో పాలకమండలి తిరుగుబాటు

### పిఎసిసిఎస్ అధ్యక్షుడిని పదవీచ్యుతుడిని చేయాలని ఫిర్యాదు

### డిసిఒకు 11 మంది డైరెక్టర్ల వినతిపత్రం

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 11:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం సొసైటీ పాలకమండలిలో తిరుగుబావుటా ఎగురవేసారు. ఈ సొసైటీలో ఏకగ్రీవంగా ఎన్నికై ఖమ్మం డిసిసిబి చైర్మన్‌గా కొన సాగుతున్న కూరాకుల నాగభూషయ్యపై డైరెక్టర్లు మూకుమ్మడిగా ఈ నిర్ణయం తీసు కున్నారు. గురువారం సొసైటీ కి చెందిన మొత్తం 13 మంది డైరెక్టర్లలలో 11 మంది సమావేశమై చైర్మన్‌ను అధ్యక్ష పదవినుంచి పదవీచ్యుతుడిని చేయాలని నిర్ణయం తీసుకొని ఖమ్మంలోని జిల్లా సహకార శాఖ కో ఆపరేటివ్ అధికారిణి బి. విజయ కుమారిని ఆఫీసులో సంతకాలతో కూడిన లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. సంఘంలో డైరెక్టర్లు కొనసాగుతున్న 11 మంది లో వైస్ చైర్మన్ రావెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డైరెక్టర్లు కూడిన ప్రతినిధి బృందం చైర్మన్ నాగభూషయ్యపై అవిశ్వాసం పెట్టాలని నిశ్చయించుకొని అవిశ్వాస నోటీస్ జారీచేయాలని డిసివోను కోరారు. సహకార సంఘం రిజిష్టర్ నెంబర్ 2469టిఇ పురస్కరించుకొని పాలకవర్గ సభ్యులు సదరు నాగభూషయ్యపై నమ్మకం, విశ్వాసం కోల్పోయిన తరుణంలో వి. వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ పదవినుంచి తక్షణమే తొలగిస్తూ నిర్ణయం తీసుకోవాలని రిజిష్టార్, జిల్లా సహకార అధికారిణిని కోరారు.

నాగభూషయ్య సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన నాటినుండి రైతులకు, డైరెక్టర్లకు అందుబాటులో ఉండటంలేదని భావిస్తూ తదనుగుణంగా ఆమోదయోగ్యుడు కాదని అతనిని పాలకవర్గం నుంచి తొలగించాలని డిసివోకి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 16, 2020 తేదీన వి.వెంకటాయపాలెం సంఘ కార్యాలయంలో తెలంగాణ సహకార చట్టం 1964లోని రూల్ 22 కింద జారీచేయబడిన నోటీస్ ప్రకారం అప్పట్లో ఈ సంఘం నుండి నాగభూషయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. సంఘ కార్యకలాపాల గురించి రైతులు, డైరెక్టర్ల పట్ల విశ్వాసం సన్నగిల్లడంతో నాగభూషయ్యను అధ్యక్ష పీఠం నుంచి తొలగించడానికి త్వరలోనే తేదీ నిర్ణయించి పాలకమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి వెసులుబాటు కల్పించాలన్నారు. జిల్లా సహకారశాఖ అధికారిణిని కలిసిన వారిలో డైరెక్టర్లు చంద్ర మురళికృష్ణ, రావూరి సైదుబాబు, తేజావత్ బావ్‌సింగ్, బానోత్ రామారావు, గొడ్ల సుగుణ, గోపగాని ముత్తలింగం, జోగు అనిత, బానోతే వెంకన్న, గుండె ఆదినారాయణ, మొర్రిమేకల నాగేశ్వరరావు వున్నారు. ఇదిలావుండగా సహకారశాఖ చట్ట ప్రకారం పదిహేను రోజులలో డైరెక్టర్లందరికి నోటీసులు అందచేసి సమావేశం నిర్వహిస్తామని డిసివో విజయకుమారి ప్రభాతవార్తకు తెలిపారు



జిల్లా సహకార శాఖ కోఆపరేటివ్ అధికారి విజయకుమారి వినతిపత్రం ఇస్తున్న డైరెక్టర్లు

# 17 లోక్‌సభ సీట్లే లక్ష్యంగా టీమ్ వర్క్

## ఖర్గేకు తెలంగాణ కాంగ్రెస్ నేతల వాగ్దానం

## హాజరుకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ సీట్లు గెలుపే లక్ష్యంగా బూత్‌లెవర్ కార్యకర్త నుంచి మొదలు కొని ముఖ్యమంత్రి వరకు టీమ్‌వర్క్ చేయాలని అసెంబ్లీ కంటే మెరుగైన ఫలితాలు పొందే అవకాశం వుంటుందని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మార్గనిర్ధేశనం చేశారు. న్యూఢిల్లీలో గురువారం తెలంగాణ రాష్ట్ర లోక్‌సభ నియోజకవర్గాల సమన్వయకర్తలతో ఆయన సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణాదిలో ఎక్కు సీట్లు పొందేందుకు కాంగ్రెస్‌కు మంచి అవకాశం వుందని వచ్చే మూడు నెలలు ప్రజల్లోకి వెళ్ళి మరింత చేరువకావాలని ఆయన కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవశ్యకత ప్రజలకు వివరించాలని ఖర్గే తెలిపారు. బడుగు ప్రజల సంక్షేమంగా ఉండే కాంగ్రెస్ విధానాలు కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనాలు కలిగించే బిజెపి విధానాలు ప్రజలకు వివరించి లౌకికశక్తుల ఓట్లు చీలకుండా కాంగ్రెస్‌వైపు అవి పడేలా వారి మనస్సు గెలుచుకోవాలని సూచించారు. తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలిపించే బాధ్యత కోఆర్డినేటర్లదే అని ఆయన విస్పష్టంగా తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోవాలని ఆయన సూచించారు. మెజార్టీ సీట్లు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు వీలవుతుందని మల్లికార్జున ఖర్గే వివరించారు. ఈ సమావేశంకు హాజరైన డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క కొండసురేఖ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో విజయానికి కొనసాగింపుగా లోక్‌సభ ఎన్నికల్లో పనిచేస్తామని అన్నారు. మొత్తం 17 స్థానాలు గెలిచి వస్తామని వారు కాంగ్రెస్ అధిష్టానానికి హామి ఇచ్చారు.

### దక్షిణాది రాష్ట్రాల కీలక సమావేశం : కొండా సురేఖ

లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించే వ్యూహం కోసం తెలంగాణ, కర్నాటక, తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ కోఆర్డినేటర్ల కీలక సమావేశం జరిగింది అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్ల శాతం కంటే అధికంగా ఓట్లు సాధించడం మా ముందు ఉన్నలక్ష్యం అని ఆమె పేర్కొన్నారు.

### మూడు లక్షల మెజార్టీతో నల్లగొండలో కాంగ్రెస్ గెలుపు : మంత్రి ఉత్తమ్

నల్లగొండ పార్లమెంట్ సెగ్మంట్‌లో కాంగ్రెస్ మూడు లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుస్తుందని నేను మొదట అంచనా వేసి చెప్పానని ఇప్పుడు కూడా నల్లగొండలో మూడు లక్షల మెజార్టీతో గెలవడమే కాకుండా 14లోక్‌సభ స్థానాలు కూడా తెలంగాణలో కాంగ్రెస్ సునాయాసంగా గెలిచే అవకాశం వుందని ఆయన తెలిపారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్

లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగిరతరం అవుతుందని బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు గురువారం సమావేశమైన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మల్లికార్జునఖర్గే భేటిలో పలు కీలక అంశాలను చర్చించామని ఆయన వివరించారు. ముఖ్యంగా పోల్‌మేనేజ్‌మెంట్, ప్రచారం ఎలా ఉండాలి, ప్రజలతో మమేకం అవడం వంటి అంశాలను ఖర్గే మార్గనిర్ధేశం చేశారని పొన్నంప్రభాకర్ తెలిపారు.

## మద్దెలచెరువు సూరి హత్యకేసు.. భానుప్రకాష్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు పూర్తి తీర్పు రిజర్వు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** సంచలనం సృష్టించిన మద్దెల చెరువు సూరి హత్యకేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న భాను ప్రకాష్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. న్యాయమూర్తి తీర్పును రిజర్వులో ఉంచారు. 2011 లో జరిగిన సూరి హత్యకేసుకు సంబంధించి భాను కిరణ్ ప్రధాన నిందితుడు. 2018 లో నాంపల్లి కోర్టు భానుప్రకాష్‌కు యావజ్జీవ శిక్ష ఖరారు చేసింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ప్రభుత్వం, భానుకిరణ్ తరపు న్యాయవాదుల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

## తక్షణమే ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేసుకోండి: జిహెచ్‌ఎంసి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ ఎంసి) పరిధిలో వ్యాపారం నిర్వహిస్తున్న యజమానులు తక్షణమే ట్రేడర్ ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్సు డిసెంబరు 31తో ముగిసిందన్నారు. జనవరి 31వ తేదిలోగా రెన్యువల్ చేసుకోవాలని, 31వ తేదిలోగా చేసుకుంటే ఎలాంటి అపరాధరుసుము ఉండదని వారు అన్నారు.

## అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక

### ఎక్కువ స్థానాల్లో విజయం సాధించేందుకు పనిచేస్తాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం చేయాల్సిన భవిష్యత్తు కార్యక్రమాల వ్యూహరచ్చనపై అధిష్టానం దిశానిర్దేశనం చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఏఐసిసి కార్యక్రమంలో జరిగిన పార్లమెంటు కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొని, అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధ్యధిక స్థానాల్లో గెలవడానికి వ్యూహ రచన, ప్రణాళికలు చేయడానికి కావాల్సిన సూచనలు అధిష్టానం చేసిందన్నారు. అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పనిచేస్తామన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించి అధికారం ఇచ్చారని, పార్లమెంటు ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో గెలిపిస్తారన్నారు. దేశ సంపద వనరులు దేశానికి ఉండాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తామన్నారు. ప్రజల ఆస్తులు ప్రజలకే దేశానికే ఉండాలన్నారు. దేశానికి సంబంధించిన ఆస్తులు దేశానికి ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ప్రజల ఆస్తుల దేశ వనరులను కొద్ది మంది పారిశ్రామికవేత్తలకు అమ్మకానికి పెట్టి ధారదత్తం చేసే రాజకీయ పార్టీలకు ఓట్లు వేయడానికి ప్రజలు సిద్దంగా లేరని పేర్కొన్నారు.

## పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక ట్రస్టు: హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 11:** కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా తేలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కేవలం బిఆర్‌ఎస్ వల్లే సాధ్యం అవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ శాఖలో అవినీతి జరిగిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఈసెంబ్లీ సమావేశాల్లో అధికార పార్టీకి ట్రైలర్ చూపించామన్నారు. ఇక ముందు అసలు సినిమా చూపిస్తామని, పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమ కేసుల నుంచి వారిని కాపాడేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో మైక్రాన్ కంపెనీ సిఇఒ సంజయ్ మెహ్రోత్రా భేటీ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అతి పెద్ద మెమోరి చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీస్ ప్రసిడెంట్, సిఈఓ సంజయ్ మెహ్రోత్రా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటి అయ్యారు. అమెరికా నుంచి ప్రత్యేకంగా సిఎంను కలిసేందుకు వచ్చిన సంజయ్ మెహ్రోత్రా గురువారం సాయంత్రం సిఎం నివాసంలో కలిసారు. తెలంగాణలో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మైక్రాన్ కంపెనీ ఆసక్తి చూపితే రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందిస్తుందని ముఖ్యమంత్రి వారికి భరోసా ఇచ్చారు. పరిశ్రమల స్థాపన, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని తన ఆకాంక్షలను వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన ఈ సంస్థ సెమీ కండక్టర్ల తయారీలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద కంపెనీ, మెమోరి చిప్ తయారీ చేసే అతిపెద్ద సంస్థల్లో ఒకటి.

# 500 యేళ్ల రామమందిర కల సాకారమైంది

## అయోధ్య అంటే భారతీయ ఆత్మకు ప్రతిరూపం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** అయోధ్య అంటే భారతీయ ఆత్మకు ప్రతిరూపం అని, యుగయుగాలుగా భారతీయులను నడిపిస్తున్న మహోన్నత విలువల ప్రతిరూపం అని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 500 సంవత్సరాల రామమందిర కల సాకారమైందన్నారు. శ్రీరామ తీర్థ క్షేత్రట్రస్టు ఆధ్వర్యంలో జనవరి 22న అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించి హిందూ వ్యతిరేక ధోరణని అవలంభిస్తోందన్నారు. కులాలు, భాషలు, ప్రాంతాలకు అతీతంగా జనవరి 22న జరిగే నశ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమం సమస్త హిందువులు ఎంతో ఉద్వేగభరితమైందన్నారు. న్యాయబద్దంగా, ధర్మబద్దంగా వాస్తవాలకు అనుగుణంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిందన్నారు. శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు కంగింపుగా ఉంది అంటూ ప్రశ్నించారు. ఎందుకు ఆడిపోసుకుంటుందని ప్రశ్నించారు. శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాలకు చెందిన ప్రముఖులు, కవులు, కళాకారులు, సాధుసంతులను, సామాజిక సంస్థలను, ముఖ్యమంత్రులను, రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తుందన్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత సోనియాగాంధీ, లోకసభ కాంగ్రెస్ పక్షనేత అధీర్ రంజన్ చౌదరిని ఆహ్వా నించిందన్నారు. అభద్రతా భావంతో, కుహనా లౌకికవాదంతో, సూడో సెక్యులరిస్టులుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహ రిస్తున్నారన్నారు. హిం దుత్వ వ్యతిరేక వైఖరిని చాటుకున్నా రన్నారు. జనవరి 22న జరిగే శ్రీరామ ప్రాణప్రతిషన్ట మ హో త్స వం లో శ్రీరామమందిర పున: నిర్మాణం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆత్మలకు శాంతి కలగనుందన్నారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం వందలాది మంది సాధుసంతులు బలిదానం అయ్యారన్నారు. మహాత్మాగాంధీ దేశంలో రామరాజ్యం రావాలని కోరుకున్నారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ గత 75 సంవత్సరాలుగా శ్రీరాముడి ఉనికినే కొట్టేసిందన్నారు. హైదరాబాద్‌లో అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షితంతలను భక్తిభావనతో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తుంటే సికింద్రాబాద్‌లో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. డిసెంబరు 29న సికింద్రాబాద్‌లోని సింధూ కాలనీలో అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేశారన్నారు. మజ్లీస్ మెప్పుపొందడం కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సూడో సెక్యులరిస్టు వైఖరిని ప్రజలు క్షమించరన్నారు. శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడాన్ని ప్రజలు క్షమించరన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వారి నివాసంలో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం భేటీ అయ్యింది. అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం డాక్టర్ డోమినిక్ మావో నేతృత్వంలోని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 7వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రోగ్రాం ఫర్ సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్డ్ లీడర్‌షిప్(పీఎస్ఐఎల్-24) కార్యక్రమం గురించి సిఎంకు వివరించారు. పేద విద్యార్థుల కోసం రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం, సుసంపన్నం చేయడానికి ఏడాదిపాటు విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందాన్ని సిఎం కోరారు. జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సహకారంతో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం 40 ప్రభుత్వ పాఠశాలల్లోని 100 మంది 10 నుంచి 12వ తరగతి విద్యార్థులకు, 33 జిల్లాల నుంచి ఉన్నత పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్డ్ లీడర్‌షిప్ (పిఎస్ఐఎల్-24) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నదని అధ్యాపకులు ముఖ్యమంత్రికి వివరిం చారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ కార్యక్రమం గురించి వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఎంఎస్ షెఫాలీ ప్రకాశ్, డాక్టర్ ఎండీ రైట్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల కంటే ప్రచారంపై ఫోకస్ చేసుంటే గెలిచేవాళ్లం

### మహబూబాబాద్ సన్నాహక సమావేశంలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 11:** గిరిజనులకు రిజర్వేషన్ల పెంపుతో పాటు పోడు పట్టాల పంపిణీ సహా అనేక పథకాలు అందించినప్పటికీ ఆ ప్రాంతాల్లోనూ ప్రజలు తమ పూర్తి మద్దతు ఇవ్వలేదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆ అంశాలపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ అనుకో లేదని... అందుకే ఇష్టారీతిన హామీలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని నమ్మి గొప్పగా పనిచేసిన నేతలను కూడా ప్రజలు తిరస్కరిం చారని కెటిఆర్ అన్నారు. 29లక్షల పెన్షన్లను 46లక్షలకు పెంచామని, ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంతో విఫలమయ్యాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని, పనులు కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే గెలిచే వాళ్లమని వ్యాఖ్యా నించారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా ఏనాడూ ప్రజలను లైన్‌లో నిలబెట్టలేదన్నారు. వారి సౌకర్యం చూశామే తప్ప రాజకీయ ప్రయోజనం, ప్రచారం గురించి ఆలోచించలేదన్నారు. ప్రజలు తమను పూర్తిగా తిరస్కరించలేదని, బిఆర్‌ఎస్‌కు మూడో వంతు సీట్లు వచ్చాయని చెప్పారు.

## ఎగ్జిబిషన్‌లో న్యాయసేవల సంస్థ స్టాల్‌ను ప్రారంభించిన జస్టిస్ సామ్ కోషీ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** నగరంలోని నాంపల్లిలో జరుగుతున్న అఃలభారత ఎగ్జిబిషన్ సొసైటి ప్రాంగణంలో తెలంగాణ న్యాయ సేవల సంస్థ స్టాల్‌ను హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సామ్ కోషీ గురువారం ప్రారం భించారు. ఎగ్జిబిషన్‌కు వచ్చేవారికి న్యాయపర అంశాలపై చైతన్యం తీసుకువచ్చేం దుకు ఈ స్టాల్‌ను ఏర్పాటుచేశారు.

## ఎక్సైజ్ పోలీసుల ముమ్మర తనిఖీలు

### రూ. 7 లక్షల 50 వేల విలువైన గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోకి అక్రమ గంజాయి, డ్రగ్స్ నివారణకై హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ కమిషనర్, శ్రీధర్, డైరెక్టర్ వివి.కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ పర్యవేక్షణలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్‌రావు ఎఇఎస్ బి. హనుమంతరావు నేతృత్వంలో గురువారం తెల్లవారుజామున 3 గంటల నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గరలో ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాలనుంచి వచ్చే అన్ని ప్రైవేట్, ఆర్టీసీ ఇతర వాహనాల రాకపోకలపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి (8) మంది ప్రయాణీకులనుంచి సుమారు (24) కేజీల గంజాయిని స్వాదీనం చేసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా 7లక్షలు ఉంటుందని వివరించారు.

## అఫ్ఘాన్‌పై భారత్ బోణీ

### తొలి టి20లో ఏడు వికెట్ల తేడాతో ఆఫ్ఘాన్ ఓటమి

**మొహాలి, జనవరి 11 :** ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో భారత జట్టు బోణీకొట్టింది. బ్యాటర్లు చెలరేగిన ఈమ్యాచ్‌లో ఆరువికెట్ల తేడాతో టీమిండియా గెలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 158 పరుగులుచేసింది. తర్వాత ఛేదనకు దిగిన టీమిండియా చెలరేగడంతో టీమిండియా మరో 15 బంతులు మిగిలి ఉండగానే విక్టరీ నమోదుచేసింది. ముఖ్యంగా శివమ్‌దూబే 40 బంతుల్లో 60 పరుగులుచేసి జట్టును ఆదుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఆఫ్ఘనిస్థాన్‌కు బ్యాటింగ్ అప్పగించింది. ఆ జట్టు బ్యాటర్లలో మహ్మద్ నబీ 42 పరుగులతో రాణించడంతో ఆజట్టు గౌరవప్రదమైన స్కోరేచేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 57 పరుగులుచేసిన ఆఫ్ఘనిస్థాన్ చివరిపదిఓవర్లలో 101 పరుగులు పిండుకుంది. భారత బౌలర్లలో ముకేష్‌కుమార్ రెండు, అక్షర్‌పటేల్‌రెండు, శివందూబే ఒకవికెట్ చొప్పున పడగొట్టారు. ఒకమోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. సమన్వయలోపంతో కెప్టెన్ రోహిత్‌శర్మ తొలతి ఓవర్‌లోనే డకౌట్‌గా పెవిలియన్‌చేరాడు. యశస్వి జైశ్వాల్ గాయంతో దూరం కావడంతో ఓపెనర్‌గా వచ్చిన శుభ్‌మన్‌గిల్ ధాటిగా ఇన్నింగ్స్ ఆడాడు. 12 బంతుల్లోనే 23 పరుగులుచేసాడు. నాలుగోస్థానంలో బ్యాటింగ్:కువచ్చిన శివమ్‌దూబే చెలరేగిపోయాడు. 40 బంతుల్లో 60పరుగులుచేసి జట్టువిజయంలో కీలకపాత్రపోషించాడు. జితేశ్‌శర్మ 20 బంతుల్లో 31, రింకూసింగ్ తొమ్మిది బంతుల్లో 16, తిలక్‌వర్మ 22 బంతుల్లో 26 పరుగులుచేసి రాణించారు. దీనితో 17.3 ఓవర్లలో భారత్ లక్ష్యంసాధించింది. ముజీబుర్‌రహ్మాన్ రెండు అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఒక వికెట్‌తీసారు. ఈ మ్యాచ్ విజయంతో టీమిండియా మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను విజయంతో ఆరంభించి 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. సిరీస్‌లో రెండోమ్యాచ్ ఈనెల 14న ఇండోర్ వేదికగాజరుగుతుంది.

# భారత్ -ఇంగ్లాండ్ టెస్టుకు ముమ్మరంగా ఏర్పాట్లు

### పనులు పూర్తి

### హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఈనెల 26న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న భారత్ -ఇంగ్లాండ్ తొలిటెస్టు మ్యాచ్ ఏర్పాట్లను అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో కలిసి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ )అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు గురువారం పరిశీలించారు. స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ సంబంధిత పనులన్నింటిని స్వయంగా పర్యవేక్షించారు. పిచ్ మైదానం, అవుట్‌ఫీల్డ్ పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు హెచ్‌సిఎ కార్యవర్గ సభ్యులందరూ పూర్తిసమయం స్టేడియంలోనే వెచ్చిస్తున్నారని చెప్పారు. ప్రేక్షకుల సామర్థ్యం డేటైమ్‌లో ఎండ తగలకుండా రూఫ్‌టాప్ పనులు, కొత్తసీట్ల ఏర్పాటు సకాలంలో పూర్తి చేశామన్నారు. ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూమ్స్, ఇతర ఆధునీకరణ , మరమ్మత్తులు, శానిటేషన్ వర్క్స్ కూడా వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు.

**స్కూల్స్ దరఖాస్తులను పరిశీలించి ఫ్రీఎంట్రీ ఇస్తాం..**

టెస్టు మ్యాచ్ వీక్షణకు ప్రభుత్వ పాఠశాలలు, గవర్నమెంట్ గుర్తింపు గల స్కూల్స్ విద్యార్థులను ఉచితంగా అనుమతించేందుకు ఒకగైడ్‌లైన్స్ రూపొందించామని జగన్మోహన్‌రావు చెప్పారు. విద్యార్థులను నేరుగా అనుమతించమని, స్కూల్ ప్రిన్సిపల్ చేసిన దరఖాస్తు ఆధారంగానే కాంప్లిమెంటరీ పాస్‌లను ఆయా పాఠశాలలకు అందిస్తామని స్పష్టం చేశారు. 6నుంచి 12వ తరగతి విద్యార్థులనే అనుమతిస్తామని, విద్యార్థులు స్కూల్ యూనిఫామ్ వేసుకుని రావాలని సూచించారు. విద్యార్థులు ఉచితంగా భోజనం, తాగునీరు సదుపాయం కల్పిస్తు న్నామన్నారు. ఇందుకోసం ఈనెల 18లోపు హెచ్‌సిఏ సిఈవో ఈమెయిల్‌కు మెయిల్ పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఏ ఉపాధ్యక్షులు దల్జీత్‌సింగ్, కార్యదర్శి దేవరాజ్, సహాయకార్యదర్శి బసవరాజు, కోశాధికారి సిజే శ్రీనివాస్‌రావు, కౌన్సిలర్ సునీల్‌కుమార్, సిఈవో సునీల్ తదితరులు పాల్గొన్నారు.



స్టేడియంలో పనులను పరిశీలిస్తున్న ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు , అసెక్స్ కౌన్సిల్ సభ్యులు

# టిపిసిసి అధ్యక్షపదవిపై కాంగ్రెస్ నాయకులకు ఆశలు

### ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్న తెలంగాణ నాయకులు

### రేసులో జగ్గారెడ్డి, జీవన్‌రెడ్డి, వివేక్ రాజగోపాల్ రెడ్డి

### రేవంత్‌నే కొనసాగించాలని సామాన్య కార్యకర్త అభిమతం

**హైదరాబాద్, జనవరి 11,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడంతో టిపిసిసి ప్రెసిడెంట్ పోస్టుపై ఆశలు పెంచుకునే నాయకులు రోజురోజుకు పెరుగుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యలు చేపట్టి నెలరోజులు గడిచాయి. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్ తోపాటు గ్రూప్ వన్ క్యాడర్ అధికారులు బదిలీ చేసి కార్యనిర్వహక టీమ్ తనదైన శైలిలో ఏర్పాటుచేసుకున్నారు. మరోవైపు మేడిగడ్డ ఘటనపై విజిలెన్స్ విచారణ, ఫార్ములా ఈ రేసులను రద్దుచేయడంతో పాటు సదరు బాధ్యులైన అధికారికి షోకాజు నోటీసులు జారీచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనపై క్రమంగా పట్టు సాధిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు త్వరలోనే జరుగబోతున్న తరుణంలో ముఖ్యమంత్రి పదవితో పాటు పార్టీ నిర్వహణ చేయడం రేవంత్‌కు కష్టం కాగలదేమో అన్న మిషాతో ఆ పదవిని ఆశించే వారు చర్చను లేవనెత్తారు. సామాన్య కార్యకర్తలు మాత్రం లోక్‌సభ ఎన్నికల వరకు రేవంత్‌రెడ్డిని టిపిసి అధ్యక్షపదవిలో కొనసాగిస్తే కనిష్టంగా 12 ఎంపి స్థానాలు గరిష్టంగా 16 ఎంపి స్థానాలు గెలుసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. వచ్చే నాలుగనెలల పాటు టిపిసిసి అధ్యక్షుడి మార్పు చేయాల్సిన అవసరం లేదని కార్యకర్త మనోగతం. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రేను మార్పు చేసి దీపాదాస్ మున్షీ నియమించడంతో, ఇక టిపిసిసి చీఫ్ పోస్ట్ మార్పువుంటుదనే ఆశతో సీనియర్ నేతలు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ మొదలు పెట్టారు. టి పిసిసి చీఫ్ పోస్ట్ రేస్‌లో టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు తూర్పుజయప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వివేకానంద, కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్‌లు పోటీ పడుతున్నారు. జగ్గారెడ్డి సంగారెడ్డి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఓటమిపాలైనారు. జీవన్‌రెడ్డి జగిత్యాలలో పోటీ చేసి ఓడిపోయారు. ఓటమి కారణంగా మంత్రి పదవి దక్కని జీవన్‌రెడ్డి కనీసం టిపిసిసి అధ్యక్షపదవైనా పొందాలని కాంక్షిస్తున్నారు. ఉత్తర తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే వారికి టిపిసిసి అధ్యక్షపదవి ఇవ్వాలనే యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలిసింది. ఎస్సీబిసి వర్గాలకు చెందిన వారిని టిపిసిసి అధ్యక్షపీఠంపై కూర్చొబెట్టాలని బలంగా హైకమాండ్ కట్టుబడి వున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించు కుంటున్నాయి. దీనితో మాజీ ఎమ్మెల్సీ మున్నూరుకాపు సామాజికవర్గం అజాతశత్రువు టి.సంతోష్‌కుమార్ పేరును రాహూల్‌గాంధీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. వరంగల్‌కు చెందిన కొండమురళీధర్‌రావు పేరు కూడా టిపిసిసి చీఫ్ రేసులో వున్నజాబితాలో రాజకీయ పరిశీలకులు చేర్చారు.

# ఈ నెలఖారున రాష్ట్రానికి ప్రధాని?

### బిజెపిలో ఎంపి టిక్కెట్ల లొల్లి

### ఒక్కో స్థానానికి ఇద్దరు, ముగ్గురు పోటీ

### నేతల మధ్య లేని సయోధ్యతో

### పది స్థానాలు సాధ్యమేనా?

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో బిజెపి అధిష్టానం తెలంగాణాపై దృష్టిసారించింది. అందులో భాగంగా సీట్ల కేటాయింపుతో పాటు ప్రచారాన్ని ముమ్మరం చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఈనెలాఖరున ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్రానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా వచ్చే నెల మొదటి వారంలో కేంద్ర మంత్రులు సైతం రాష్ట్రానికి వచ్చేందుకు షెడ్యూల్‌ను తయారు చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలవడమే లక్ష్యంగా ప్రణాళికలు చేస్తున్నారు. తెలంగాణలో బిజెపిలో కొత్త లొల్లి మొదలైంది. పార్లమెంటు ఎన్నికలలో ఖచ్చితంగా 10 స్థానాలు గెలవాలని టార్గెట్ పెట్టుకున్న బిజెపికి టికెట్ల లొల్లి మొదలైంది. రాష్ట్రంలో 17 స్థానాలకు రెండు, మూడు స్థానాలను మినహా మిగిలిన స్థానాలలో ఇద్దరు ముగ్గురు చొప్పున పోటీకి సై అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి టికెట్ ఇచ్చినా మిగిలిన నేతలు మద్దతు ఇస్తారా లేదా అన్నది మరో సమస్యగా వెంటాడుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్న బిజెపి, ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో సైతం 10 సీట్లు తగ్గకుండా గెలువాలని టార్గెట్ విధించుకుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇంచార్జ్‌లను, ఆర్గనైజర్లను నియమించింది. ఇంచార్జ్‌లుగా ఒక ఎంపి, 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో పాటు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సిట్టింగ్‌ల స్థానాలను కదిలించేది లేదని, వారే పోటీ చేస్తారంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ పలు ప్రాంతాలలో సిట్టింగ్‌లను సైతం మార్చే పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి.

రాష్ట్రంలో 17 ఎంపి స్థానాలకు ఇంచార్జ్‌లను నియమించింది. అయితే అందులో సగం మందిని పోటీలో దించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే లోకసభ ఎన్నికలకు సంబందించి టికెట్ల కోసం నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో ఎంపి స్థానం కోసం ఏకంగా ఇద్దరు నుంచి ముగ్గురు పోటీ పడుతున్నారు. ఆశావాహులు అందరూ ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలపెట్టారు. కానీ అధిష్టానం మాత్రం సిట్టింగ్‌లు, సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఒక్కోస్థానానికి ఆశావాహుల సంఖ్య పెరుగుతుండడంతో పరిస్థితి ఏవిధంగా సర్దిచెప్పాలన్న దానిపై నేతలు దృష్టిసారించారు.

విక్టరీ వెంకటేష్ 75వ మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ సైంధవ్...శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలు, ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం జనవరి 13న గ్రాండ్‌గా విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో హీరో విక్టరీ వెంకటేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం....

# నిజాయితీగా చేయాలని ప్రయత్నిస్తా



**సైంధవ్.. మీ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం కదా.. ఆ ఒత్తిడి ఏమైనా ఉందా?**
నాకు ఆ ఒత్తిడి ఏమీ లేదు.. 75 అనేది నెంబర్ మాత్రమే.. అయితే ఒక కెరీర్‌లో50, 75, 100 నెంబర్స్ సహజంగానే ఒక మైల్‌స్టోన్‌లా అనుకో వచ్చు.. నావరకూ.. ఆ సమయానికి వచ్చింది.. నాకు నిజాయితీగా చేయాలని ప్రయత్నిస్తాను.. ప్రతిసినిమా ప్రత్యేకమే... ప్రతిసినిమాకు కష్టపడి పనిచేయాలి.. ఇంకా చాలా దూరం ప్రయాణించాలి

**దర్శకుడు శైలేష్ కథ చెప్పినపుడు మీకు నచ్చిన అంశం ఏంటి?**
చాలా బ్యూటిఫుల్ డాటర్ సెంటిమెంట్ ఉంది.. రెగ్యులర్‌గా కాకుండా కథకు అవసరమైయ్యే ఎమోషనల్ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయి.. యాక్ష న్ చాలా నాచురల్‌గా ఉంది.. చాలాఫాస్ట్ పేస్డ్ మూవీ ఇది.. ఇది నాకు ఒక డిఫరెంట్ బ్యాక్‌డ్రాప్ మూవీ అవుతుందని అన్పించింది.. దర్శకుడు శైలేష్ కొలను వర్క్ చేయటం చాలా మంచి అనుభూతి.

**పిల్లలతో కలసి చాలా సినిమాలు చేశారు కదా... బేబీ సారా నటన ఎలా అన్పించింది?**
పిల్లలతో కలసి పనిచేయటం నాకు చాలా ఇష్టం.. బేబీ సారాలో స్పార్క్ ఉంది.. అద్భుతంగా నటించింది.

**సైంధవ్‌లోచాలా డిఫరెంట్‌గా కన్పిస్తారని, క్లైమాక్స్ సరికొత్తగా ఉంటుందని విన్పిస్తోంది?**
సైంధవ్ చాలా మంచి కథ.. స్టోరీ నడిచే విధానం చాలా కొత్తగాఉంటుంది... క్లైమాక్స్‌ను ఎక్స్‌ట్రార్డినరీగా డిజైన్ చేశారు. హైలీ ఎమోషనల్‌గా ఉంటుంది... యాక్షన్ సీక్వెన్స్‌లను కూడ చాలా బాగా డిజైన్ చేశారు. ఇవన్నీ కొత్తదనం తీసుకొచ్చాయి.

**ఈసినిమా విషయానికొస్తే.. ప్రమోషన్స్‌లో స్టేజ్‌పై డాన్స్‌చేశారు కదా.?**
నాకు సహజంగానే సౌండ్ వింటే కాళ్లు ఆడతాయి... సడన్‌గా వాసు పాట వేసేసరికి అలా వచ్చేసింది.. ఆ బీట్ అలాంటిది (నవ్వుతూ)

**ఈచిత్రంలో ఇంద్రప్రస్థ అనే ఫిక్షన్‌సిటీ, డ్రగ్ కార్టెల్ , గన్స్ డీలింగ్ ఇవన్నీచూస్తుంటే హాలీవుడ్ తరహాలో కొత్తరకం సినిమా అన్పిస్తోంది.. ఈతరహా సినిమా చేయటం మీకు కూడ కొత్త అన్పిస్తోంది.? దీన్ని ఎలాచూస్తారు?**
ఇలాంటి సినిమా నాకు కొత్తే.. డైరెక్టర్ క్రియేటివ్ టీం చాలా కొత్త ఆలోచనతో వచ్చారు. సైంధవ్ వరల్డ్ బిల్డింగ్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. సైంధవ్ తర్వాత ఈ తరహాలో ఇంకొన్ని కథలు వచ్చే అవకాశం ఉంది.

**75 సినిమాల కెరీర్‌లో ఒక్క వివాదం లేకుండా మీ ప్రయాణం సాగటం ఎలా సాధ్యమైంది?**
అది ఎలా అని తెలుసుంటే అందరికీ చెప్పేవాడిని (నవ్వు తూ),. నిజంగా నాకు తెలియదు. చిన్నప్పటి నుంచి ఎవరికీ అసౌకర్యం కల్గించకూడదనే మనస్తత్వం నాది.. స్కూల్, కాలేజీలో కూడ ఇలానే ఉండేవాడిని..

**స్వామి వివేకానంద సినిమా గురించి చెప్పండి?**
ఆ స్క్రిప్ట్ ఒక లెవల్ వరకు వచ్చింది. ఇద్దరు మేకర్స్ చేస్తున్నారు.. అయితే స్క్రిప్ట్‌పై వాళ్లకి పూర్తిస్థాయి సంతృప్తి రాలేదు.న

**తదుపరి చిత్రం గురించి?**
రెండు, మూడు కథలున్నాయి.. ఇంకా ఏమీ లాక్ చేయలేదు... అందరికీ హ్యాపీ సంక్రాంతి... ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి.. నాలుగు సినిమాలు అద్భుతంగా ఆడాలి.. అందరూ ఆనందంగా ఉండాలి.. థాంక్‌యూ సో మచ్...

# ఈ సారి పండక్కి క్రిష్ణయ్య వస్తున్నాడు. .. బాక్సాఫీసు కొడుతున్నాడు..



vaartha.com

## -'నా సామిరంగ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కింగ్ అక్కినేని నాగార్జున

కింగ్ అక్కినేని నాగార్జున హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందించారు.. ఆషిక రంగనాథ్ హీరోయిన్... అల్లరి నరేష్, రాజ్‌తరుణ్, రుక్సర్ థిల్లాన్,మిర్నా మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి గ్రాండ్‌గా నిర్మించారు.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, సంక్రాంతి అంటే సినిమా పండుగ అని అన్నారు. టివిలు వచ్చినపుడు సినిమాలు ఇంక చూడరని అన్నారని, తర్వాత ఫోన్లు వచ్చాయి,, చూడ రని అన్నారని, డివిడిలు,డిజిటల్ వచ్చిన తర్వాత చూడరని అన్నారని, కానీ ప్రేక్షకులు సినిమాలుచూస్తూనే ఉన్నా రని తెలిపారు. ఓటిటి వచ్చిన తర్వాత చూడరని అన్నారని, కానీచూస్తూనే ఉన్నారని అన్నారు.. పండుగ రోజు సినిమా చూడటం అనేది ఆనవా యితీగా మారిందన్నారు. నాలుగు సినిమాలు వచ్చినా చూస్తారని తెలిపారు. తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ అని అన్నా రు. . ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నా యని తెలిపారు.. ఆయా సినిమాల హీరోలకు ఆల్‌ది బెస్ట్ చెబుతు న్నారని పేర్కొన్నారు. మేం నా సామిరంగతో వస్తున్నామని తెలిపారు. మీకు సినిమా నచ్చుతుందని పేర్కొన్నారు. ఈ పండక్కికూడా అలాగే ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.. మా సినిమాకు స్టార్ కీరవాణిగారు అని తెలిపారు.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ పాటలను అందించారని, ఈసినిమాను మూడు నెలల్లో పూర్తి చేశామంటే.,ఆయన మా వెనుక ఉండి ముందుకు నడిపించారని తెలిపారు. కొత్త దర్శకుడు అజయ్ బిన్నీ వెన్నుతట్టి ఆయన వెనుక ఉండి కీరవాణి, చంద్రబోస్ గార్లు ప్రోత్సహించారని తెలిపారు.. మూడు నెలల పాటు టీం అంతా కష్టపడి ఒక ఫ్యామిలీలా ఉండి ఈసినిమా తీశామ న్నారు. మూడు నెలల్లో సినిమాతీయటం అంటే అంత ఈజీ కాదని, కానీ చేశామని తెలిపారు.. ఈ కష్టం ఫలించిందా? లేదా? అన్నది జనవరి 14న తెలుస్తుందని తెలిపారు. సెప్టెంబర్20న నాన్నగారి పుట్టిన రోజుకు ఆయనకి వందేళ్లు వచ్చిన రోజున ఆయన విగ్రహం ఆవిష్కరించి నపుడు ఆయనకి నమస్కరించుకున్నపుడు ఆయన నా మనసులోచెప్పిన మాట వెళ్లి సినిమా చెయ్..నా సామిరంగ అన్నారని తెలిపారు. ఆయన చెప్పిన ధైరనయంతోనే సినిమాను పూర్తిచేశా మని అన్నారు. ఈ టీం గురించి, వాళ్లు పడిన కష్టం గురించిఇపుడు చెప్పనని, సక్సెస్ మీట్‌లో చెబుతానని నాగార్జున అన్నారు. మూడు నెలల్లో సినిమా ఎలా తీయచ్చో.. అనేది ఒక పుస్తకం కూడా రాసిస్తా మన్నారు. సినిమా విడుదల సందర్భంగా అక్కినేని అభిమానులకు ఒకమాట చెప్పాలని, ఈసారి పండక్కి కిష్ణయ్య వస్తున్నాడు. బాక్సాఫీసు కొడుతున్నాడు.. అంద రికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరో అల్లరి నరేష్, హీరో రాజ్‌తరుణ్, దర్శకుడువిజయ్ బిన్నీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, చంద్రబోస్, ఆషిక రంగనాథ్, రుక్సర్ థిల్లాన్,మిర్నామీనన్ తదితరులు మాట్లాడారు.

# లావణ్య త్రిపాటి 'మిస్ ఫర్ఫెక్ట్'



ఇటీవల ఎన్నో సూపర్‌హిట్ వెబ్‌సిరీస్‌లు అందించి ఓటిటి లవర్స్‌కు ఫేవరేట్‌గా మారిన డిస్నీ ప్లస్ హాట్‌స్టార్.. మిస్ పర్ఫెక్ట్ అనే మరోసరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్యత్రిపాఠి, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్ల గడ్డ నిర్మిస్తున్నారు.. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ వెబ్‌సిరీస్ టీజర్‌ను రిలీజ్ చేశారు.. మిస్ పర్ఫెక్ట్ టీజర్ చూస్తే, తను చేస ప్రతి పనిలో, తనచఉరట్టూ ఉన్న ప్రతి విషయంలోన పర్ఫెక్షన్ కోరుకునే యువతిగా లావణ్య కన్పించింది.. ఆమె పొరుగింట్లో ఉండే కుర్రాడు అభిజీత్ కూడ ఇలాగే ప్రతిపని పర్ఫెక్ట్‌గా చేయాలనుకుంటాడు.. వీళ్లిద్దరి ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్, చుట్టూ అల్లుకున్న హిలేరియస్ ఎంటం 'టైనింగ్ కథే మిస్ పర్ఫెక్ట్. వెబ్‌సిరీస్ అని టీజర్‌తో తెలుస్తోంది.. త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కానుంది..

# కాలభైరవ గాత్రంతో హనుమాన్ చాలీసా




దిలెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్3 కోసం హనుమాన్ చాలీసా అన్షవెర్షన్ కోసం తన గాత్రాన్ని ప్రముఖ గాయకుడు కాలభైరవ అందించటం ద్వారా కొత్త ప్రాముఖ్యతను తీసుకొచ్చారు.. హనుమాన్, రావణుడి మధ్య తీవ్రమైన ముఖాముఖీని కలిగి ఉన్న ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ యొక్క కొత్త సీజన్ త్వరలోవిడుదల కానుంది.. డిస్నీప్లస్‌హాట్‌స్టార్ పవిత్ర హనుమాన్‌చాలీసా యొక్క హృదయపూర్వక వెర్షన్‌ను ఆవిష్కరించింది... ఈ పాటను నిర్మించటమే కాకుండా తన గాత్రాన్ని అందించిన కాలభైరవ ప్రతిభతో కూడిన ఈసంగీత ప్రదర్శనలో పివిఎన్ఎస్ రోహిత్, మనోజ్ శర్మ, అరుణ్ కౌండిన్య, హైమత్ మహమ్మద్, లోకేశ్వర్, రవిప్రకాష్, సాయి సాకేత్‌లు కూడ తమ గాత్రాన్ని అందించారు.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానున్న దిలెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్3ని గ్రాఫిక్ ఇండియా, శరద్ దేవరాజన్, జీవన్ జె. కాంగ్ మరియు చారువి అగర్వాల్‌లు నిర్మాతలుగా వ్యవహరించారు. ప్రఖ్యాత కళాకారుడు శరద్ కేల్కర్ రావణ్‌కి గాత్రదానం చేశారు. పురాణ విజయాలు, ఉల్లాసకరమైన సాహసాలను వీక్షిస్తూ, దృశ్యమాన ప్రయాణాన్ని ప్రారంభించింది.. ఈకార్యక్రమం ప్రత్యేకంగా జనవరి 12 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం కానుంది.

# ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'



మోహన్ భగత్, సుప్రిత సత్య నారాయణ, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం.. ఈసినిమాను ఎవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటి నిర్మిస్తున్నారు.. అజయ్ నాగ్.వి. దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు... జైలు నిర్బంధం నుంచి తప్పించుకున్న సాహసం గల ఒక యువకుడి కథే ఆరంభం.. అన్యాయంగా అతన్ని ఎందుకు జైల్లో బంధించారు.. ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు. ఈనిర్బంధం నుంచి ఆ యువకుడు ఎలా తప్పించుకున్నాడు అనే అంశాలతో ఆసక్తికరంగా ఆరంభం సినిమా రూపొందుతోంది... త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.




## 'హను-మాన్' గర్వంగా చెప్పుకునే సినిమా: ప్రశాంత్ వర్మ

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ 'హను-మాన్'... తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న (శుక్రవారం)ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు ప్రశాంత్‌వర్మ మీడియాతో మాట్లాడారు..

**'హను-మాన్' పాత్ర కోసం తేజని ఎలా మౌల్డ్ చేశారు?**



తేజ నాకంటే సీనియర్... తనకి యాక్టింగ్ నేర్పించాల్సిన అవసరం లేదు.. (నవ్వుతూ), అయితే హనుమాన్ కోసం తేజని మేకోవర్ చేయించాను.. జాంబీరెడ్డిలోసిటీ బాయ్‌గా కన్పిస్తాడు.. ఇందులో పల్లెటూరి కుర్రాడిలా కన్పిస్తాడు. మేకోవర్ సెట్ అయిన తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూడలేదు.. ఈ సినిమా కోసం తేజ చాలా కష్టపడ్డాడు. ఇది పూర్తయ్యే వరకు మరోసినిమా ఒప్పుకోలేదు.. 'హను-మాన్'పై నాకంటే ఎక్కువ హోప్స్ పెట్టుకున్నాడు తేజ.

**ఈసినిమా తొమ్మిది నెలల్లో పూర్తిచేయాలని అనుకున్నారు కదా.. కానీ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవటానికి కారణం?**
విఎఫ్ఎక్స్ గురించిపూర్తిగా తెలుసుకున్నాను. కానీ సినిమా స్టార్ట్ చేసిన తర్వాత అందులోసాధకబాధకాలు ఇంకా బాగా అర్థమయ్యాయి... జాంబీరెడ్డి 50 షాట్స్ ఉంటాయి.. ఇందులో 1600 షాట్స్ ఉన్నాయి... పైగా విఎఫ్ఎక్స్ కంపెనీ వాళ్లు అనుకున్న సమయానికి వర్క్‌ని ఇవ్వలేకపోయారు.. ఇంకా సమయం కావాలని అడిగారు.. ఈ జర్నీలో చాలా నాలెడ్జ్ వచ్చింది... ఇకపై విఎఫ్ఎక్స్ ఉన్న సినిమా ఫాస్ట్‌గా తీయగలను.

**'హను-మాన్' మూవీలో ఉండే కొత్తదనం ఏంటి?**
'హను-మాన్' సూపర్ హీరో ఫిల్మ్.. టెంప్లెట్‌లోనే ఉంటుంది... కొత దనం ఏమిటంటే.. ఇది మన తెలుగు సినిమా స్టయిల్ ఆఫ్ మేకింగ్‌లో ఉంటుంది. బ్యాట్ మ్యాన్ లాంటి సినిమాను రాజమౌళి గారు చేస్తే ఎలా ఉంటుందోఅలా ఉంటుంది... మరోలా చెప్పాలంటే కేజీఎఫ్‌లో యష్‌ని ఎలాచూపించారో నేను హనుమంతుడిని అలా చూపించబోతున్నాను.

**నిర్మాత నిరంజన్‌రెడ్డి గారు గురించి?**
నిరంజన్‌రెడ్డిగారు చాలా పాజిటివ్ పర్సన్.. సినిమాను చాలా గ్రాండ్ గా తీయాలనే అభిరుచి ఉన్న నిర్మాత..అవసరమైతే స్పానిష్‌లో కూడ పాటలు చేయిద్దామని అన్నారు. ఆయనకి పెద్దసినిమాలు చేయాలనే తపన ఉంది.

**బాలకృష్ణగారికి కథ చెప్పారని విన్నాం..అది మీ సినిమాటిక్ యూనివర్స్‌లో ఉంటుందా?**
బాలకృష్ణగారికి కథచెప్పాను.. అది యూనివర్స్‌లో పెట్టొచ్చు.. స్టాండ్‌ఎలోన్‌గా చేయొచ్చు... అది బాలకృష్ణగారి నిర్ణయం బట్టి ఉంటుంది.






# అరుదైన ఖనిజాల పరిశోధనలు చేస్తూ..

**కరకు రాళ్లను చూసి కఠినమైనవి అనుకుంటాం కానీ.. కాలాన్ని తట్టుకొని.. భూమిగుట్టు విప్పేవి అవే కదా! అవని లోతుల్లో దాగిన అరుదైన ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ.. ఎన్జీఆర్ఐ (నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)లో భూవిజ్ఞాన శాస్త్రవేత్తగా రాణిస్తున్నారు డాక్టర్ మాణిక్యంబ. ప్రతిష్ఠాత్మక ఎస్‌జిఎటి అవార్డు అందుకున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం...**

నా చుట్టూ పరిశోధనల ప్రపంచం దాన్ని చూశాక. నాకూ ఆ దిశగా అడుగులు వేయాలనిపించింది. అలా పెళ్లయ్యాకనే శాస్త్రవేత్తనవ్వాలనే ఆలోచన మొలకెత్తింది. మాది పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం. నాన్న సూర్యనారాయణ జెడ్‌పి స్కూల్‌లో ఉపాధ్యాయుడు. అమ్మ యశోద. మేము నలుగురం. అన్నయ్య, నేను, ఇద్దరు చెల్లెళ్లు. పదో తరగతి వరకు మా ఊరి పక్కనున్న చాగల్లులో చదివా. నర్సాపురంలో బిఎస్సీ ఆఖరి ఏడాదిలో ఉండగా పెళ్లయ్యింది. మావారు లక్ష్మీనరసింహారావు ఉమ్మడ సైన్స్ అకాడమీలో అసిస్టెంట్ సెక్రటరీ. ఆయన ప్రోత్సాహంతోనే ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివి ఎన్జీఆర్ఐలో తాత్కాలిక ఉద్యోగినిగా చేరా. అక్కడి జియోకెమిస్ట్రీ ల్యాబోరేటరీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేశా. ఆ సమయంలో చుట్టూ ఉన్న వాతావరణం నన్ను బాగా ప్రభావితం చేసింది. అక్కడ పరిశోధనలు చేస్తున్న వారిని చూశాక నాకూ రిసెర్చ్ చేయాలన్న కోరిక కలిగింది. మనసులో మాట చెబితే.. ఎన్జీఆర్ఐలోనూ, ఇంట్లోనూ ప్రోత్సాహం లభించింది. దాంతో ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డిలో చేరా. ఓ పక్క బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో పనిచేస్తూనే.. మరోపక్క పరిశోధనలకు అవసరం అయిన ఫీల్డ్ విజిట్స్ కూడా చేసేదాన్ని. అలా బ్యాండెడ్ ఐరన్ ఫార్మేషన్ అంశంపై పిహెచ్‌డి చేసి ఎన్జీఆర్ఐలో శాస్త్రవేత్తగా మారా. ఆ సమయంలో ఈ రంగంలో మహిళల సంఖ్య చాలా తక్కువ

**భూమిపొరల్లో..** శిలలపై పరిశోధనలు అంత తేలికైన విషయం కాదు. ముఖ్యంగా ఖనిజాలుండే చోట్లకి స్వయంగా వెళ్లి పరిశోధనలు చేయాలి. ఎత్తైన పర్వతాలు, కొండలు ఎక్కి దిగాలి. అక్కడుండే శిలల్ని లోతుగా అధ్యయనం చేయాలి. అనుకున్న శిలలు లభిస్తే.. అక్కడి నుంచి మా పరిశోధన మొదలవుతుంది. వాటిని ల్యాబ్‌కి చేర్చి.. వాటిలోని రసాయన సమ్మేళనాల వివరాలు తెలుసుకుంటాం. ముఖ్యంగా ఏ కాలం నాటివో తెలుసుకోవాలంటే అపారమైన అనుభవం కావాలి. గోధుమరంగులో సన్నని గీతలున్న (బ్యాండెడ్ ఐరన్ ఫార్మేషన్స్) శిలలపై చేసిన పరిశోధనలు నాకు గుర్తింపుని తెచ్చిపెట్టాయి. అవి వట్టి శిలలు కావు. ఇనుముతో నిండినవి. కర్ణాటకలోని సందూర్ ప్రాంతంలో ఏర్పడ్డ ఈ రాళ్లు ప్రీకాంబ్రియన్ యుగానికి చెందినవి. క్లుప్తంగా చెప్పాలంటే భూమి ఏర్పడ్డ తొలినాళ్లలోనివి అనుకోవచ్చు. ఆ కాలంలో అంత ఆక్సిజన్ ఎలా లభ్యమైంది? ఈ అన్వేషణలో బంగారం కూడా దొరుకుతుందా. ఇలా సాయి పరిశోధనలు. నా కష్టం వృథా పోలేదు. ఎన్నో అరుదైన విషయాలు నా పరిశోధనల్లో తెలిశాయి. 1995లో ఎర్త్ సైన్సెస్ విభాగం నుంచి సిఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్) యంగ్ సైంటిస్టు అవార్డుతో సత్కరించింది. ఆ తర్వాతా పరిశోధనలు ఈ ప్రీకాంబ్రియన్ శిలలపైనే సాగించా. ధార్వాడ్, సింగ్‌భూమ్. బుందేల్‌ఖండ్, గద్వాల్, భువనగిరి, కదిరి, చిత్రదుర్గ, షిమోగా, బస్తర్, కృష్ణా-గోదావరీ పరివాహక ప్రాంతాల్లోని అరుదైన శిలల్ని గుర్తించి, పరిశోధనలు సాగించా. 'శ్రమ ఎక్కువ కదా.. ఇబ్బంది అనిపించడం లేదా అంటారు చాలామంది. ఇష్టపడి చేసే పనికదా కష్టంగా అనిపించదు' అంటాను. ఫలితాలు అనుకున్నట్టుగా రానప్పుడు నిరాశపడిన సందర్భాలూ ఉన్నాయి. అయినా మళ్లీ ముందడుగు వేసేదాన్ని. నా పరిశోధనా ఫలితాలు 130కిపైగా అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురితమయ్యాయి. 12 మందికి పిహెచ్‌డి చేసేందుకు మార్గనిర్దేశం చేశాను. అమ్మాయిలు ధైర్యంగా ఈ రంగంలోకి రావాలన్నదే నా కోరిక. ❑

# 27వ పాశురం

కూడారై వెల్లుమ్‌శీర్ గోవిన్దా! ఉందన్నై
ప్పాడి పఱైకొణ్డు యామ్ పెఱు శమ్మానమ్
నాడుపుకళుమ్ పరిశినాల్ నన్దాక,
శూడగమే యెన్దనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్‌తు ముళంగై వళివార
కూడియిరున్దు కుళిర్‌న్దేలో రెమ్బావాయ్॥

ఇరవై ఏడవ పాట
క్రూరుడైనను నినుకూడి సేవింపకోరు

## తిరుప్పావై



గోపాల నీ గొప్ప మహిమ చేత
గోవింద నిను కొలచి గొప్ప వరములపొంది
లోకమంతటా ఖ్యాతిగాంచినాము
చేతగాజులు తొడిగి, చెవులకమ్మలు తొడిగి
అరవంకీలు తొడిగి, హారముల తొడిగి
కాలగజ్జెలు తొడిగి కడియముల తొడిగి
పట్టు వస్త్రము కట్టి ఆపైన పాల అన్నము వండి
నెయ్యి మోచేయి కారునట్లు ఆరగించి ఆడిపాడి
కలసి ఉండాలి ఇకపైన కృష్ణ మనము
లోకులందరు మా గొప్పతనము మెచ్చుచుండ
మేము నోచిన మా నోము పండుచుండ !

**భావం:** శత్రువులను జయించు వాడా, కళ్యాణ గుణ సంపదలు కలవాడా, గోవిందాయను నామము గలవాడా, 'పర'యను సాధనము పొందుతాము. లోకమంతయు ప్రశంసించు మాదిరిగా మాకు ఈ వస్తువులిమ్ము. చెవులకు దిద్దులు, చేతికి కంకణములు, దండకడియములు అనేక రకములైన ఆభరణములు మాకుండాలి. అందమైన వస్త్రములుండాలి. రుచికరమైన పరమా న్నము, పాలతో నెయ్యి బాగా వేసి మోచేతిదాకా కారునట్లుండవలెను. నీతో కలిసి ఆరగించాలి. అదే మాకు సుఖము. సంతోషము అంటూ గోపికలు తమ ప్రతిఫలమును తెలుపుతున్నారు.

**ఫలం:** జనన, మరణ ఝంఝాటం తప్పటం కొరకు ❑



# దేశ, విదేశాలకు పండుగ పార్సిల్..

**'నాకు అమ్మమ్మ చేసే గట్టి అరిసెలే కావాలి. అవి ఎక్కడైనా దొరుకుతాయేమో చూడమ్మా.. అమ్మాయి డిమాండ్ 'అత్తమ్మా.. నాకయితే ఆత్రేయపురం పూతరేకులు.. అల్లుడుగారి రిక్వెస్ట్. నాన్నమ్మా.. అప్పుడొచ్చినప్పుడు వెన్న ఉండలు పెట్టావు చూడు. అవి పంపవూ.. ముద్దుల మనవరాలి కోరిక. ఇవన్నీ పంపే అమ్మమ్మలూ నానమ్మలూ ఉంటే సరేసరి. ఏ కారణంవల్లో వాళ్లు లేకున్నా, ఒకవేళ ఉన్నా వాళ్లకంత ఓపికా తీరికా లేకపోతేనో.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే విదేశాల్లో ఉన్నవాళ్లకీ తమవైన సంప్రదాయ పిండివంటల్నీ పొరుగు రాష్ట్రాల రుచుల్నీ ఆస్వాదించే వెసులుబాటును కల్పిస్తున్నాయి కొన్ని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు..**

సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు.. తెలుగు లోగిళ్లలో సందడే సందడి. నేతి అరిసెలూ చేతిచెక్కలూ నువ్వుల లడ్డూలూ కారబ్బూందీలూ కజ్జికాయలూ సకినాలూ.. ఇలా రకరకాల



పిండివంటలు నోరువులూరిస్తుంటాయి. ఇంట్లో చేసుకోలేనివాళ్లు దుకాణాల్లో కొనుక్కునైనా ఆ రుచుల్ని ఆస్వాదిస్తారు. అయితే ఇంటికి దూరంగా విదేశాల్లో నివసిస్తున్నవాళ్లకు సైతం ఈ సంప్రదాయ రుచుల్ని అందిస్తున్నాయి ఆహార్, ఊర్ల, నేటివ్‌స్పెషల్, పికియువర్‌కార్ట్.. వంటి ఆన్‌లైన్ దుకాణాలు. సంప్రదాయ పిండివంటల్ని అందించే స్వగృహాఫుడ్స్, మిఠాయిషాపులు, ఆన్‌లైన్ వెబ్‌సైట్లు దేశవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అయితే కొన్ని రకాల స్వీట్లూ స్నాక్సూ లేదా పచ్చళ్లూ కారాలూ పొడులూ కొన్ని ప్రాంతాల్లో చేస్తేనే బాగుంటాయి. అలాగే మాడుగుల హల్వా, బందరు లడ్డూ, తాపేశ్వరం కాజా, అమలాపురం బెల్లం జీడీ, సర్పవరం మామిడితాండ్ర.. వంట ఇసిగ్నేచర్ వెరైటీలూ ఉంటాయి. వీటిని ఆయా షాపుల నుంచే తెప్పించి మరీ ఎన్నారైలకు పార్సిల్ చేస్తున్నాయి కొన్ని వెబ్ దుకాణాలు.

**వండిస్తూ.. ప్యాక్ చేస్తూ...** దూరాన ఉండటంవల్ల కావచ్చు. పుట్టినూరినీ సొంతవాళ్లనీ మిస్సవుతున్నామన్న ఫీల్‌తోపాటు చిన్ననాటి రుచులూ సంప్రదాయ వంటకాల క్రేవింగ్స్ ఎన్నారైలకు కాస్త ఎక్కువనే చెప్పాలి. అదీ వాళ్లకి ఏదో ఒక షాపులోది అని కాకుండా ప్రత్యేకంగా ఆ ఊళ్లో చేసేదే కావాలని అడుగుతుంటారు. బిజీ జీవితంలో అవన్నీ తెప్పించి పంపే తీరిక అందరికీ ఉండటంలేదు. ఆ విషయాన్ని గ్రహించే ఇప్పుడు వాళ్లు కోరుకున్నవి నేరుగా పంపించే ఆన్‌లైన్ దుకాణాలు వెలుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆహార్ వెబ్‌సైట్‌నే తీసుకుంటే వీళ్లేమీ స్వీట్లు తయారుచేయరు.. మసాలాలూ దంచరు. ఆయా వంటకాలూ దినుసులకు ప్రాచుర్యం పొందిన ఊళ్లనుంచి వాటిని కొనుగోలు చేసి, జాగ్రత్తగా ప్యాక్‌చేసి మరీ పంపిస్తారు. ఉదాహరణకు బందరు, ఆత్రేయపురం, తాపేశ్వరం, మాడుగుల, వక్కలగడ్డ.. ప్రాంతాల నుంచి ఆయా మిఠాయిలూ స్నాక్స్‌తోపాటు పొడులూ కారాలూ వడియాలూ.. వంటివన్నీ తెపి ఊపంచి పంపిస్తారు. కోయంబత్తూరుకి చెందిన ఊర్ల సంస్థ సైతం జిఐ ట్యాగుని సొంతం చేసుకున్న శ్రీవిల్లిపుత్తూరు పాలకోవా, తిరునెల్వేలి హల్వా.. ఇలా తమిళనాట ప్రాచుర్యం పొందిన వాటితోపాటు తెలుగిళ్లలో వండుకునే రిసెలు, గవ్వలు.. వంటి అన్ని రకాల వంటకాల్నీ అందిస్తుంది. దాంతో సముద్రాలు దాటెళ్లినా తమకెంతో ఇష్టమైన చిన్ననాటి సంప్రదాయ మిఠాయిల్నీ స్నాక్స్‌నీ ఇష్టంగా తింటున్నారు వెన్నారైలు. నేటివ్‌స్పెషల్ కూడా తమిళ, తెలుగు ప్రాంతాలకు చంఎదిన వంటకాల్ని ప్రత్యేకంగా పండించి మరీ పంపిస్తుంది. హైదరాబాద్‌లోన ఇపిక్‌యువర్‌కార్ట్, చెన్నైకి చెందిన 24 చక్ర.. వంటి వెబ్‌సైట్‌లు అయితే ఆయా నగరాల్లోని ప్రముఖ స్వీటుషాపుల నుంచి ఎన్నారైలకు కావాల్సినవి కొని పార్సిల్ చేస్తాయి. పోతే, మిరియాలగూడ కేంద్రంగా పనిచేస్తున్న మామ్స్‌స్నాక్స్‌బాక్స్ కూడా అన్ని రకాల పిండివంటల్నీ పచ్చళ్లనీ వడియాల్నీ ఎంచక్కా ప్యాక్ చేసేస్తుంది. కాబట్టి ఒకప్పటిలా తమకు కావాల్సిన రుచులకోసం ఎన్నారైలు వృద్ధులైన అమ్మానాన్నల మీదో ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఉండే బంధువులమీదో ఆధారపడకుండా రాజాలా కోరినవి ఆన్‌లైన్లో ఆర్డరు పెట్టుకుంటే ఒక్క పండుగనేముందీ.. ఏ సందర్భాన్నయినా సంప్రదాయ వంటకాలతో ఎంజాయ్ చేయొచ్చన్న మాట. ❑

# తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా..



ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు. క్రమంగా ఈ అలవాటే వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

1. అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి. రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు. దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి.
2. పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందోకూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పుంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు. ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.

# పిల్లలను నేర్చుకోనివ్వండి..

అన్ని నిర్ణయాల్లో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషిస్తే పిల్లలు సొంతంగా నిర్ణయం తీసుకోగలిగే నైపుణ్యాలను పొందలేరు. పైగా జీవితంలో ఎప్పుడైనా సమస్యలెదురైతే ఎలా సాగాలో తెలియక సతమతమవుతారు. .. వంత పాడకండి... నేనుంటే వాడినో కంట కనిపెట్టుకుంటా .. చాలామంది సైకిల్ పట్టుకుంటే.. పడి పోతారని భయం.. తెలిసినవాళ్లతో వెళతామంటే ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనన్న కంగారు. ఇలా ప్రతిదానికీ భయపడు తోంటే పిల్లలు నేర్చుకునేదెలా? దీన్ని 'ఓవర్ కేరింగ్' అంటున్నారు నిపుణులు. ఇది మేలు చేయకపోగా.. వాళ్లకి చేటు చేస్తుంది కాబట్టి.. 'వాళ్ల భవిష్యత్తు కోసమే.. అని మనమెంత వాదించినా.. ఈ తీరు అంతర్లీనంగా పిల్లలు స్వతంత్రంగా ఆలోచించే శక్తిని తగ్గిస్తుంది. ప్రతిదానికీ దెబ్బలు తగులుతాయి. నీకు రాదు. అమ్మో ప్రమాదం అని వాళ్లనలా ఆపేస్తోంటే.. భవిష్యత్తులో కొత్తది నేర్చుకోవాలన్న తెగువ, ధైర్యం వారిలో ఏర్పడదు. వీటికి బదులుగా జాగ్రత్తలు చెబుతూ ప్రోత్సహించండి. కొన్ని రోజులు వెంట ఉంటే సరి. మీరున్నారన్న ధైర్యంతో ముందడుగేస్తారు. మీ జాగ్రత్తలతో నేర్చుకునే ప్రక్రియ కూడా సులువవుతుంది.

**మీరే అన్నీ చెప్పొద్దు...** వీళ్లతో సావాసం వద్దు అని పిల్లలకు చెబుతున్నారా? అలా చేయొద్దు. బదులుగా ఆ వ్యక్తిలో ఉన్న చెడు లక్షణం ఏంటో చెప్పండి. అలా ప్రవర్తిస్తే వాళ్ల గురించి ఏమనుకుంటారో చెబితే ఆ ప్రవర్తనకు దూరంగా ఉంటారు. ఇక స్నేహం సంగతంటారా? అది వారికే వదిలేయండి.



తల్లిదండ్రులు అనే మాటే ఇది. మనముంటే భద్రంగా చూసుకుంటామన్న మాట వాస్తవమే కానీ.. ఏదైనా సందర్భంలో తోడు ఉండలేకపోతే? బంధువులు, స్నేహితుల వద్ద అప్పుడప్పుడూ వదలండి. ఎవరితో ఎలా ప్రర్తించాలన్నది తెలుస్తుంది. అలాగే..ఒక్కగానొక్క బిడ్డ అంటూ అతి గారాబం కూడా వారికి చేటే చేస్తుంది. తప్పుగా మాట్లాడినా.. పెద్దలను అగౌరవ పరచినా నీ ఇష్టం.. అంటూ వంతపాడొద్దు. సున్నితంగా అయినా కచ్చితంగా చెప్పాల్సిందే. లేదంటే పిల్లలతోపాటు ఈ అలవాటు కూడ పెరుగుతుంది. అప్పుడు ఒక్కసారిగా ఎవరైనా తన తీరు మార్చాలని ప్రయత్నిస్తే తట్టుకోలేరు. ఆత్మన్యూనతకీ లోనవుతారు. అందుకే మంచి చేస్తే పొగడటమే కాదు. తప్పు చేసినప్పుడు సరిచేయడమూ మన బాధ్యతే. ❑

# ఎలక్ట్రిక్ జాకెట్, బ్లాంకెట్

**చలిగాలులకు చిక్కకుండా నులివెచ్చదనాన్ని ఆస్వాదించ డానికి ఎన్నెన్నో ఆవిష్కరణ లొచ్చేశాయి. వాటిల్లో ఈ స్మార్ట్ కోటు, బ్లాంకెట్ కూడా ఉన్నాయి. అవెలా పనిచేస్తాయో చూద్దామా !**

**జాకెట్..** ఒక్కోసారి స్వెటర్ వేసుకున్నా చలి ఆగదు. ఇలాంటప్పుడు ఈ హీటెడ్ జాకెట్‌ని ఎంచుకోండి. దీని లోపల ఐదారు. చిన్న చిన్న బ్యాటరీలను అమరుస్తారు. ఒంటికి ఏ మాత్రం హాని కలగకుండా మూడు పొరల మందంతో దీన్ని తయారు చేస్తారు. మనం ఎంచుకునే ఉష్ణోగ్రత స్థాయిని బట్టి మూడు నుంచి ఆరుగంటల పాటు ఈ వెచ్చదనం ఉంటుంది. కేవలం బటన్ సాయంతో హెచ్చుతగ్గులను నియంత్రించొచ్చు.





**బ్లాంకెట్..** చల్లదనానికి సరిగా నిద్రకూడా పట్టదు. ఇలాంటప్పుడు ఈ ఎలక్ట్రిక్ బ్లాంకెట్‌ను మంచం మీద పరచి ప్లగ్ పెట్టి వేడి చేయండి. మీకు కావాల్సిన వెచ్చదనాన్ని రిమోట్‌తో నియంత్రించుకోవచ్చు కూడా. ❑

# ముత్యాల ముగ్గు



17 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు
సరి చుక్కలు



వై. కల్యాణి
సూళ్ళూరు పేట
నెల్లూరు జిల్లా



23 చుక్కలు
3 వరుసలు
సరి చుక్కలు
3 వచ్చే వరకు



వి. స్నేహాలత
రామగుండం

# ఐల్యాండ్ రంగోలీ పళ్లాలు



సంక్రాంతిని వాకిళ్లని ముగ్గులతో నింపేస్తాం. వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి.. ముంగిళ్లు కళకళ్లాడేలా చేస్తాం. మరి పట్టణాలూ, నగరాల్లో ఆ పరిస్థితి ఉండదు కదా! పైగా ఇవన్నీ చేసేంత సమయమూ ఉండదు. కానీ 'ఐల్యాండ్ రంగోలీ'లు మనకి సమయం, స్థలం ఆదా చేస్తూ.. కావల్సిన సైజుల్లో, నచ్చిన డిజైన్లలో దొరుకుతున్నాయి. వీటిని ఉపయోగించడం చాలా తేలిక. రెడీమేడ్‌గా దొరికే ఈ రంగోలీ పళ్లాల్లో కావాల్సిన రంగులని నింపుకోవచ్చు. నీళ్లు కలిపి లిక్విడ్ రంగోలీలనూ వేసుకోవచ్చు. పండగ అయ్యాక శుభ్రం చేసి భద్రపరుచరుకోవడమూ సులభమై. భలే సౌకర్యంగా ఉన్నాయి కదా! ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.



# నాకురాని ఛాన్స్ కోహ్లీ, రోహిత్‌లకు వచ్చింది

## దక్షిణాఫ్రికా దిగ్గజం ఎబిడివిలియర్స్




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇవ్వడం తనకేమీ ఆశ్చర్యం లేదని దక్షిణాఫ్రికా క్రికెట్ వీరుడు ఎబిడివిలియర్స్ అన్నాడు. ఈపరిస్థితుల్లోనే తనకు దక్కని అవకాశం కోహ్లీ రోహిత్‌లకు దక్కిందని తెలిపాడు. అనుభవం కలిగిన కోహ్లీ, రోహిత్‌లను టి20జట్టులోకి తీసుకుని టీమిండియా మేనేజ్‌మెంట్‌మంచి పనిచేసిందని అన్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న ఎబి డివిలియర్స్ మాట్లాడుతూ కోహ్లీ, రోహిత్‌శర్మ టి20ల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదని ఈ ఇద్దరూ మరో ప్రపంచకప్ ఆడుతున్నందుకు సంతోషంగా ఉందన్నాడు. టి20 ప్రపంచకప్ గెలవాలంటే అత్యుతనతమ జట్టుతోనే బరిలోకి దిగాలని, కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ నేపథ్యంలో వస్తున్న విమర్శలను అర్థంచేసుకోవాలని ఈ ఇద్దరి రాకతో కొంతమంది యువకులకు అన్యాయం జరుగుతుందని అన్నాడు.

గత కొంతకాలంగా జట్టులోకొనసాగిన కుర్రాల్లు ఛాన్స్ కోల్పోతారని, కానీ అనుభవం కలిగిన ఆటగాళ్లతో టీమ్‌కు బలం పెరుగుతుందని అన్నాడు. ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్ అవసరాన్ని 20 ఏళ్లకుర్రాళ్లకు అర్థం అవుతుందని, తన కెరీర్‌లో ఇలాంటిపరిస్థితుల్లోనే అవకాశం రాలేదని, జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కానీ కోహ్లీ, రోహిత్‌లకు ఛాన్స్‌వచినచందని, ఇది సరైన చర్యేకాకుండా తెలివైన నిర్ణయం కూడా అన్నాడు. సీనియర్ ఆటగాళ్ల జట్టులో ఉంటే గతంలో మాదిరే ప్రపంచకప్ విజయం కోసం శ్రమిస్తారని డివిలియర్స్ అన్నాడు.

## వేలం తర్వాత పవర్‌ఫుల్‌గా

# లక్నో సూపర్‌జెయింట్స్

**లక్నో:** ఐపిఎల్‌లోకి ప్రవేశిస్తూనే సంచలనం రేపిన కొత్తఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ రెండేళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌పై కన్నేసింది. వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ చేరిన ఆ జట్టు అదృష్టం కలిసిరాక ఫైనల్‌చేరలేకపోయింది. గత సీజన్‌లో కెప్టెన్ కెఎల్‌రాహుల్ గాయంతో జట్టుకు దూరం కావడం విజయావకాశాలను దెబ్బతీసింది. ఈక్రమంలోనే అప్‌కమింగ్‌సీజన్‌కోసం ఎల్‌ఎస్జీ శక్తివంతమైన జట్టుగా తయారవుతోంది. కోచ్ మెంటార్‌ను మార్చిన లక్నో దుబాయ్ వేదికగా జరిగినమినీ వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనేసింది. యువపేసర్ శివమ్‌మావికి 6.40 కోట్లు యువ ప్లేయర్ ఎం సిద్ధార్థ్‌ను 2.40 కోట్లకు తీసుకుంది. ఇంగ్లండ్ వెటరన్‌పేసర్ డేవిడ్ విల్లేను రెండుకోట్లతో రాబట్టింది.



కోర్‌టీమ్ మొత్తాన్ని రిటైన్‌చేసుకున్న లక్నో బ్యాకప్ ప్లేయర్లను మాత్రమే వేలంలో కొనుగోలుచేసింది. ఆసీస్ మాజీ హెడ్‌కోచ్ జస్టిన్ లాంగర్‌పర్యవేక్షణలో ఐపిఎల్ 2024 ఆడనుంది. ఇకటీమ్ కాంబినేషన్ అంతా బాగున్నా అసలు సమరంలో ఎలా ఉంటుందన్నది చూడాలి. తుదిజట్టుపరంగా కెప్టెన్ కెఎల్‌రాహుల్, క్వింటన్ డీకాక్, దేవదత్‌పడిక్కల్, నికొలస్ పూరన్, కృనాల్‌పాండ్యా, మార్కస్ స్టొయినీస్, దీపక్‌హుడా, శివమ్‌మావి, మార్క్‌వుడ్, రవిబిష్ణోయ్, మోహిసిన్‌ఖాన్, యశ్‌ఠాకూర్‌లు ఉంటారు. ఇక వేలంలో అర్షిణికులకర్ణిని 20 లక్షలకు, ఆస్టన్‌టర్నర్‌ను కోటి, డేవిడ్ విల్లేను రెండుకోట్లు,మ హ్మద్ అర్షద్‌ఖాన్‌ను 20 లక్షలకు కొనుగోలుచేసింది.



# కోహ్లీతో పెట్టుకుంటే వార్ వన్‌సైడే!

## ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్

**లండన్:** ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో భారత్ టెస్టుసిరీస్ ఆడుతుంది. ఈనెల 25నుంచి మార్చి 11 వరకూ ఇంగ్లీష్‌జట్టుతో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ తలపడుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టేబుల్‌లో టాప్2లో స్థానాన్ని సుస్థిరంచేసుకోవాలంటే ఇరుజట్లకనఉ ఈసిరీస్ ఎంతో కీలకం అవుతుంది. మరోవైపు సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం ఏజట్టుకైనా కష్టతరమే. ఈక్రమంలోనే ఇంగ్లండ్ జట్టుకు మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్ పొరపాటున కూడా కోహ్లీని కవ్వించవద్దని, తమ యజట్టుకే నష్టం వస్తుందని హెచ్చరించాడు.

కోహ్లీతో ఏమీ మాట్లాడొద్దని, గతంలో మాకు స్పష్టంగా చెప్పారు. ఎందుకంటే ఆ తర్వాత మైదానంలో వార్‌వన్‌సైడ్ అన్నట్లుగా కోహ్లీరెచ్చిపోతాడని చెప్పాడు.గతంలో స్టీఫెన్‌ఫిన్ బౌలింగ్‌లో కోహ్లీ అద్భుతషాట్లతో బౌండరీలు సాధించాడు. తర్వాత కోహ్లీని స్టీఫెన్ కవ్వించాడు. దీనితో కోహ్లీ గర్జించాడు. మైదానం నలుమూలలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. స్టీవెన్ రెట్టింపుగా నష్టపోయాడు. ఇప్పటివరకూ విరాట్ వైట్‌బాల్‌క్రికెట్‌లోనే తన పోరుచూపించాడు. టెస్టుల్లో ఆతడి సత్తాను ఎవ్వరూ ఊహించలేరని గ్రేమ్‌స్వాన్ అన్నాడు.

# ఇంగ్లండ్‌కౌంటీలపై ఢిల్లీకేపిటల్స్ నజర్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌ఫ్రాంఛైజీ ఢిల్లీ కేపిటల్స్ ప్రపంచ వ్యాప్తంగా తమ బ్రాండ్‌ను విస్తరిస్తోంది. ఇప్పటికే దుబాయ్, దక్షిణాఫ్రికా టి20లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్న డిసి సహ యజమాన్యం జిఎంఆర్‌గ్రూప్ ఇపుడు ఇంగ్లండ్‌లోని కౌంటీలపూ ఆసక్తిచూపుతోంది. అందుకోసం ముందస్తుచర్చలు కొనసాగిస్తోంది. హాంప్‌షైర్ జట్టులో షేర్లను కొనుగోలుచేసే ప్రయత్నాలను ముమ్మరంచేసినట్లు తెలుస్తోంది. కౌంటీ క్రికెట్ క్లబ్‌లో మెజార్టీ వాటాదారు రాడ్‌బ్రాన్స్‌గ్రోవ్ ఈజట్టుకు మాజీ ఛైర్మన్ అయిన రాడ్‌నుంచి స్టాక్‌ను కొనుగోలుచేసేందుకు ఇప్పటికే ముందస్తు చర్చలుజరిగాయి. హాంప్‌షైర్‌లో భాగస్వామి అయ్యేందుకు జిఎంఆర్‌గ్రూప్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకవేళ ఈ డీల్‌కుదిరితే విదేశీ ఫ్రాంఛైజీ యాజమాన్యం కిందకువెళ్లిన తొలి ఇంగ్లండ్ కౌంటీ జట్టుగా హాంప్‌షైర్‌నిలుస్తోంది. ఇంగ్లండ్ హండ్రెడ్ టోర్నమెంట్‌కు విపరీతమైన ఆదరణ ఉంటుంది.

ఇపుడు కౌంటీల్లోకి అడుగు పెట్టడం వల్ల ఐపిఎల్‌లో సొంతంగాప్లేయర్లను ఏర్పాటుచేసుకునే ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు కౌంటీ జట్టుకు స్టాక్‌ను 50శాతంవరకూ విక్రయించుకునేం దుకు అవకాశం కల్పించింది.



# స్టీవ్‌స్మిత్ ఆటకు జకోవిచ్ ఫిదా!

**బ్రిస్బేన్:** ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌కు టెన్నిస్ దిగ్గజం సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ సలాం కొట్టాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ టెన్నిస్ స్కిల్స్ చూసి జకోవిచ్ షాక్ అయ్యాడు. ఆతనితో సరదాగా టెన్నిస్ ఆడిన జకోవిచ్ స్మిత్ టెన్నిస్ నైపుణ్యానికి ఫిదా అయ్యాడు. సూపర్ ఫుట్‌వర్క్‌తో స్టీవ్ స్మిత్ పాయింట్ సాధించడంతో విస్తుపోయిన జకోవిచ్ కోర్టులోనే ఆతడికి స్టాండింగ్‌ఒవేషన్ ఇచ్చాడు. జనవరి 14నుంచి ఆసీస్ ఓపెన్‌ప్రారంభం అవుతోంది. ఈ ఇద్దరు సూపర్‌స్టార్లు ఒక ఛారిటీ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పవర్‌ఫుల్ సర్వీస్‌ను ఎదుర్కొన్న స్మిత్ సూపర్ ఫుట్‌వర్క్‌తో బంతిని నెట్‌పైనుంచి దాటించాడు. స్మత్ కొట్టిన సాట్‌కు జకోవిచ్‌వద్ద జవాబులేదు. వెంటనే స్మిత్‌కు జకోవిచ్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు. ఆ తర్వాత టెన్నిస్‌కోర్టులోనే జకోవిచ్ బ్యాటింగ్‌చేసాడు. కానీ స్మిత్‌లా ఆకట్టుకోలేకపోయాడు. కనీసం బంతిని బ్యాట్‌తో టచ్‌కూడా చేయలేకపోయాడు. బ్యాట్‌తో తనకు ఆడటం రాలేదనిటెన్నిస్ రాకెట్‌తో క్రికెట్ ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా జకోవిచ్‌ఆసీస్ ఓపెన్ ఆడనున్నాడు. ప్రీక్వార్టర్‌లో తొలి మ్యాచ్ ఆడతాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జకోవిచ్ క్వార్టర్‌లో స్టెఫనోస్ సిట్సిపాస్‌తో తలపడే అవకాశం ఉంది. ఈ ఏడాది అన్నిటోర్నీల్లో గెలిచిన జకోవిచ్ పారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్‌మెడల్‌సాధించే పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు స్టీవ్‌స్మిత్ వెస్టిండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆసీస్‌జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ప్యాట్‌కమిన్స్‌కు రెస్ట్ ఇవ్వడంతో ఆతడికి కెప్టెన్సీ దక్కింది.

# టీమ్ కాంబినేషన్‌కోసమే ఆముగ్గురిని పక్కనపెట్టాం

## సంజూ,ఆవేశ్, యశస్విలపై కెప్టెన్ రోహిత్‌శర్మ



**మొహాలి:** 3టి20ల సిరీస్‌లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న తొలి టి20లో టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈనిర్ణయం వెనుక ప్రత్యేకకారణం ఏమీ లేదని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. పిచ్‌చూసేందుకు బాగుందనిఅన్న రోహిత్ పెద్దగా మారే ఛాన్స్‌లేదన్నాడు. టీమ్‌కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్‌యాదవ్‌లను పక్కనపెట్టామన్నాడు. మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నామని, ఇందుకు కచినచతమైన కారణం ఏమీ లేదని, పిచ్‌బాగుందని, పెద్దగా మారే అవకాశం లేదన్నాడు. మెగా టోర్నీ ముందు ఐపిఎల్‌మాత్రమే ఆడనున్నాం. ఈ మూడుమ్యాచ్‌లను మా టీమ్ కాంబినేషన్‌కు వాడుకుంటాం అన్నాడు. ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తో చర్చించానని, జట్టుకు కావాల్సిన కాంబినేషన్ ఎంపికచేసేందుకు ఈసిరీస్‌ను ఉపయోగించుకుంటామన్నాడు. ఈ సిరీస్ గెలవడంకూడా మాకు ముఖ్యమేనని టీమ్ కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్ యాదవ్‌లకు అవకాశం ఇవ్వలేదని రోహిత్ అన్నాడు.

# టాప్ 10లో ఏకైక ఇండియన్ కంపెనీ టిసిఎస్

**ముంబై, జనవరి 11:** దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్న వ్యాపార సమూహాల్లో టాటాగ్రూప్ ముందు వరుసలో ఉంటుంది. ఇక దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టాప్ అంతర్జాతీయ సంస్థలకు పోటీ ఇస్తూ సాగిపోతోంది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలలో టిసిఎస్ రికార్డు సృష్టించింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, టెస్లా వంటి గ్లోబల్ కంపెనీలకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ధీటుగా నిలిచింది. భారీగా ఉపాధి కల్పించడంలో వాటితో పోటీపడుతోంది. ఉద్యోగులపరంగా ప్రపంచంలోని టాప్ 10 కంపెనీలలో ఒకటిగా పేరుగాంచింది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, టిసిఎస్‌లో 6,14,795 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సిబ్బందిపరంగా టిసిఎస్ కంటే ముందు వరుసలో కేవలం 5 కంపెనీలే ఉన్నాయి. అమెరికాకు చెందిన వాల్‌మార్ట్, అమెజాన్‌లో వరుసగా 21 లక్షలు, 15.14 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్‌లో 8.26 లక్షలు, యాక్సెంచర్ మరియు వోక్స్ వ్యాగన్‌లో 7.33 లక్షలు విధులు నిర్వహిస్తున్నారు. వీటి తర్వాత అత్యధికంగా 6.14లక్షల మందితో టిసిఎస్ 6వ స్థానంలో ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఐటి కంపెనీలలో టిసిఎస్ ఒకటి. మార్కెట్ విలువ చూస్తే టిసిఎస్ భారతదేశంలో రెండవ అతిపెద్ద కంపెనీ. జనవరి 5 నాటికి కంపెనీ మార్కెట్ విలువ 13లక్షల 52వేల కోట్లు. ఇక టాప్ 100లో టిసిఎస్‌తో పాటు ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ కూడా జాబితాలో ఉన్నాయి. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, ఇన్ఫోసిస్ 3.28 లక్షలు, మహీంద్రా అండ్ మహీంద్రా 2.60లక్షలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.36లక్షల మంది ఉద్యోగులు ఆయా కంపెనీల్లో పనిచేస్తున్నారు.




# బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లకు అమెరికా ఓకే..

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రధాన మంత్రి పెట్టుబడి ఫండ్లలోకి బిట్‌కాయిన్‌ను అనుమతిస్తూ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. స్పాట్ బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్లను అనుమతించింది. దీంతో క్రిప్టోకరెన్సీల్లో ఇకపై పెన్షన్ ఫండ్స్ నుంచి సాధారణ పెట్టుబడి దారుల వరకు ఎవరైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. కీలక మైలు రాయిగా చెబుతున్న ఈ నిర్ణయంతో పెట్టుబడులు వెల్లువలా వస్తాయని క్రిప్టో పరిశ్రమ ఆశిస్తోంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లను ఆఫర్ చేసేందుకు పలు ప్రముఖ సంస్థలు చేసుకున్న 11 దరఖాస్తులకు అమెరికా 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్' (ఎస్ఇసి) ఆమోదం తెలిపింది. అదే సమయంలో క్రిప్టోలతో ఉన్న ముప్పును గుర్తుచేస్తూ ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. క్రిప్టోకరెన్సీ పై ఆసక్తి ఉన్నవారు మాత్రం తాజా పరిణామంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుసార్లు ఈ తరహా దరఖాస్తులను ఎస్ఇసి తిరస్కరించింది. ఇన్వెస్టర్లకు నష్టం కలిగే అవకాశం ఉన్న పెట్టుబడి సాధారణాలను ప్రోత్సహించలేమని తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. కానీ ఎస్ఇసి చెబుతున్న కారణాలు తిరస్కరణకు సరిపోవని ఓ న్యాయస్థానం అభిప్రాయపడింది. దీంతో ఈ తరహా ఇటిఎఫ్‌లకు అనుమతివ్వడం అనివార్యమైంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్ అనుమతిని, తాము క్రిప్టోకరెన్సీలకు ఇస్తున్న మద్దతుగా పొరబడొద్దని ఎస్ఇసి ఛైర్మన్ గ్యారీ జెన్స్‌లర్ సోమవారమే ఇన్వెస్టర్ల తెలిపారు. బిట్‌కాయిన్ ఊహాజనితమైందని, విలువలో భారీ ఊగిసలాటలుంటాయని హెచ్చరించారు. దీన్ని అక్రమ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. అందుకే ఇన్వెస్టర్లు క్రిప్టోలతో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఇటిఎఫ్‌లు కూడా స్టాక్స్ తరహాలోనే పనిచేస్తాయి. మ్యూచువల్ ఫండ్ లక్షణాలతో స్టాక్ మార్కెట్లో అవసరమైనప్పుడు ట్రేడ్ చేయగల సెక్యూరిటీల మిశ్రమమే ఇటిఎఫ్. ఇన్వెస్టర్ల దగ్గరి నుంచి సమీకరించిన నిధులతో వీటిని కొనుగోలు చేస్తారు. సెక్యూరిటీల మిశ్రమాన్ని ఇటిఎఫ్ యూనిట్‌గా పేర్కొంటారు. అవి స్టాక్ మార్కెట్లో ట్రేడ్ అవుతుంటాయి. స్టాక్ తరహాలోనే వాటి విలువ వేగంగా మారుతూ ఉంటుంది. తాజాగా ఎస్ఇసి అనుమతితో సెక్యూరిటీ మిశ్రమాల్లో బిట్‌కాయిన్‌నూ భాగం చేస్తారు. ఇటిఎఫ్‌లు ఇటు షేర్లతోపాటు అటు మ్యూచువల్ ఫండ్‌ల వలె కూడా పనిచేస్తాయి. స్టాక్ మార్కెట్లో కొన్ని ఇటిఎఫ్ బ్లాక్‌లు కలిసి షేర్లలాగా వ్యవహరిస్తాయి.



# వాణిజ్యం

## 'మెడి అసిస్ట్ హెల్త్‌కేర్' ఐపిఒ


**ముంబై, జనవరి 11:** బీమా కంపెనీలకు థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్ సేవలను అందించే మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ వచ్చేవారం ఐపిఒకు రానుంది. ఇది 2024 సంవత్సరంలో రెండో అతిపెద్ద ఐపిఒ వస్తోంది. జ్యోతి సిఎన్‌జి ఐపిఒ 2024 మొదటి పెద్ద ఐపిఒగా ఉంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ జనవరి 15న ఓపెన్ కానుంది. పెట్టుబడిదారులు జనవరి 17, 2024 వరకు ఐపిఒ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.1,172 కోట్లను సమీకరించనుంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.397-418గా నిర్ణయించారు. యాంకర్




ఇన్వెస్టర్లు జనవరి 12న షేర్ల కోసం వేలంలో పాల్గొనవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒలో అన్ని షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. కంపెనీ ప్రమోటర్లు, పెట్టుబడిదారులు ఐపిఒలో 2.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ ప్రమోటర్లు విక్రమ్ జీత్ సింగ్ చత్వాల్, మెడిమీటర్ హెల్త్ మేనేజ్‌మెంట్, బెస్సెమర్ హెల్త్ కేపిటల్ ఎల్‌ఎల్‌సి షేర్లను విక్రయిస్తున్నాయి. ఇది కాకుండా ఇన్వెస్టర్ ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ కూడా ఆఫర్ ఫర్ సేల్‌లో వాటాలను విక్రయించబోతోంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా డబ్బు సమీకరించనుంది. ఐపిఒలో, సంస్థాగత పెట్టుబడిదారులకు 50శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం వాటాను కేటాయించారు. బెంగళూరుకు చెందిన మెడి అసిస్ట్ హెల్త్ కేర్ ఒక ఆరోగ్య-టెక్, ఇన్సర్‌టెక్ కంపెనీగా ఉంది. ఇది యజమానులు, రిటైల్ సభ్యులు, ప్రజారోగ్య పథకాలపై దృష్టిసారిస్తుంది. యాక్సిస్ కేపిటల్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల అంశాలతో ఉదయమే లాభాలతో మొదలైన సూచీలు, ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 71,991.97 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 63.47 పాయింట్లు పెరిగి 71,721 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 28.50 పాయింట్లు పెరిగి 21,647.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03గా ఉంది. హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పాలీక్యాబ్ ఇండియా, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫొయెనిక్స్ మిక్స్, కెఇఐ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మరోవైపు ఐరోపా మార్కెట్లలో డిఎఎక్స్, సిఎసి సహా ప్రధాన సూచీలన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌కు అమెరికా అనుమతిచ్చిన నేపథ్యంలో కాయిన్ విలువ 1.32శాతం పెరిగి 46,346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




# టెక్ కంపెనీలలో మళ్లీ లేఆఫ్స్ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 11:** టెక్ కంపెనీలు ఇప్పటికీ ఆర్థిక మందగమనం నుంచి బయటపడినట్లు కనిపించడంలేదు. గతేడాది తొలగింపుల ధోరణిని 2024లోనూ కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ లేఆఫ్స్‌ను ప్రకటించగా, తాజాగా టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీగా తొలగింపులను ప్రకటించింది. కంపెనీ పునర్ వ్యవస్థీకరణ, వ్యయ నియంత్రణలో భాగంగా ఏఐ విభాగంలో వందలాది మందిని ఇంటికి సాగనంపే ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యంగా హార్డ్‌వేర్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది. వాయిస్ ఆధారిత గూగుల్ అసిస్టెంట్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హార్డ్‌వేర్ విభాగాల్లో పనిచేసే సిబ్బందితో సహా ఇతరులపై ప్రభావం ఉంటుందని ఓ ప్రకటనలో పేర్కొంది. ఇవికాకుండా కంపెనీ సెంట్రల్ ఇంజినీరింగ్ విభాగంలోనూ తొలగింపులు ఉండొచ్చని సంకేతాలిచ్చింది. మరోవైపు గూగుల్‌కు చెందిన ఫిట్‌బిట్ సహ-వ్యవస్థాపకులు జేమ్స్ పార్క్, ఎరిక్ ఫ్రైడ్‌మన్, ఇతర కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తమ పదవులకు రాజీనామా చేయడం పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీసింది. వీరి రాజీనామాల తర్వాతే గూగుల్ పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ నిర్ణయం తీసుకుంది.




# క్షీణించిన పాలీక్యాబ్ షేర్లు

**ముంబై, జనవరి 11:** ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ డిసెంబరులో పాలీక్యాబ్ కంపెనీకి చెందిన పలు ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో జనవరి 11, గురువారం పాలీక్యాబ్ ఇండియా షేరు ధర ఓ దశలో 22శాతానికిపైగా పడిపోయింది. పాలీక్యాబ్ ఇండియా షేరు ధర క్రితం ముగింపు రూ.4,913.15కి వ్యతిరేకంగా గురువారం 10శాతం తగ్గి రూ.4,421.85 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత స్టాక్ 22.4శాతం క్షీణతను నమోదు చేసి రూ.3.812.35 స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం బహుళ బ్లాక్ డీల్స్‌లో రూ.1,293 కోట్ల విలువైన దాదాపు 33 లక్షల షేర్లు చేతులు మారాయి. కంపెనీపై పన్ను ఎగవేత ఆరోపణలకు సంబంధించిన నివేదికల మధ్య పాలీక్యాబ్ ఇండియా షేరు ధర అస్థిరంగా ఉంది. జనవరి 9న మంగళవారం పాలీక్యాబ్‌పై పన్ను ఎగవేత ఆరోపణలు వచ్చాయి. ఈ కంపెనీలో ఆదాయపు పన్ను శాఖ రూ.200 కోట్ల అప్రకటిత ఆదాయాన్ని గుర్తించింది. ఆ తర్వాత స్టాక్ 9శాతం పడిపోయింది. డిసెంబరు 2023లో సెర్చ్ ప్రొసీడింగ్స్ సమయంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులకు పూర్తిగా సహకరించాం. సెర్చ్ ఫలితానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ నుంచి కంపెనీకి ఎలాంటి సమాచారం అందలేదు అని కంపెనీ తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ ఇటీవల పాలీక్యాబ్ ప్రాంగణంలో సోదాలు నిర్వహించింది. ఆర్థిక రికార్డులలో వ్యత్యాసాలను వెలికితీసింది. ప్రమోటర్ ఖాతాల్లో నమోదైన రూ.250-300 కోట్ల విలువైన లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖ గుర్తించిందని నివేదికలు పేర్కొన్నాయి. శోధన ఆపరేషన్ సమయంలో పత్రాలు, డిజిటల్ డేటా రూపంలో పెద్ద సంఖ్యలో నేరారోపణ సాక్ష్యాలు కనుగొన్నాం. ఈ సాక్ష్యాలు కొంతమంది అధీకృత పంపిణీదారులతో సహకరిస్తూ సమూహం




అనుసరించిన పన్ను ఎగవేత విధానాన్ని వెల్లడిస్తున్నాయి. ప్రాథమిక విశ్లేషణ ఫ్లాగ్‌షిప్ కంపెనీ తన పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని అణచివేసేందుకు లెక్కలేనటువంటి నగదు అమ్మకాలు, లెక్కించబడని కొనుగోళ్లకు నగదు చెల్లింపులు, నిజమైన రవాణా, సబ్-కాంట్రాక్ట్ ఖర్చులు మొదలైనవాటిలో మునిగిపోయింది అని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.